


## ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి.. సంరక్షించాలి

### జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త

వాతావరణ సమతుల్యత.. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటాలని వాటిని సంరక్షించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపునిచ్చారు. పర్యావరణ ఉత్సవాలలో భాగంగా జిల్లా సమీకృత


# కరీంనగర్ వార్త



కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

మంగళవారం 02, జూన్ 2026 16 పేజీలు





## ఇవి ఇళ్ళే నట..!

### ప్రికాస్ట్ గోడల నిర్మాణానికి ఇంటి నంబర్‌లు కేటాయింపు

### పంచాయతీ కార్యదర్శిపై కలెక్టర్‌కు పిర్యాదు



2 లో..

మెట్‌పల్లి, ప్రభాతవార్త

ఇళ్ల నిర్మాణం లేకున్నా.. ప్రికాస్ట్ గోడలకు ఇంటి నంబర్ లు కేటాయించన ఘనత మండలంలోని వెల్లుల్ల మేజర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి కి దక్కిన విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి

## ఐఐటి అడ్వాన్స్డ్ ఫలితాల్లో అల్ఫోర్స్ అఖండ విజయం

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త

ఐఐటి అడ్వాన్స్డ్ 2026 ఫలితాలలో అల్ఫోర్స్ విద్యార్థులు వివిధ క్యాటగిరీలలో జాతీయస్థాయిలో అద్భుత ర్యాంకులు సాదించారనీఅల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ వి. నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం కరీంనగర్ అల్ఫోర్స్ టైని టాట్స్ ప్రెస్ మీట్ నిర్వహించి ఆయన పలితాల వివరాలు వెల్లడించారు..కె. ప్రజ్ఞాన్ దీపక్ 75 వ ర్యాంకు సాధించగా,




2వ పేజీలో...







# కాళేశ్వరం త్రివేణి సంగమంలో మంత్రి గడ్డం వివేక్, ఎంపీ వంశీకృష్ణ పుష్కర స్నానాలు

**గోదావరి పుష్కరాల కోసం రూ. 1000 కోట్లు**

**మంత్రి గడ్డం వివేక్ వెల్లడి**

**ఆలయాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట**

**మహదేవపూర్, జూన్ 1, ప్రభాతవార్త**

రాష్ట్ర మైనింగ్, కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ సోమవారం కాళేశ్వరంలోని గోదావరి, ప్రాణహిత, అంతర్వాహిని సరస్వతి నదుల పవిత్ర త్రివేణి సంగమంలో పుష్కర స్నానాలు ఆచరించారు. అనంతరం వారు శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వచ్చే ఏడాది ఘనంగా గోదావరి పుష్కరాలు.....ఈ సందర్భంగా మంత్రి గడ్డం వివేక్ మాట్లాడుతూ.. త్రివేణి సంగమ పవిత్ర స్థలంలో ప్రజలందరూ పుష్కర స్నానాలు ఆచరించడం సంతోషకరమన్నారు. రాష్ట్ర ప్రజల శ్రేయస్సు, ఆయురారోగ్యాల కోసం భగవంతుని ఆశీస్సులు అందరికీ లభించాలని ప్రార్థించినట్లు తెలిపారు. వచ్చే ఏడాది గోదావరి పుష్కరాలను రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా, ఘనంగా నిర్వహించ తలపెట్టిందని, ఇందుకోసం సుమారు రూ. 1000 కోట్ల నిధులను మంజూరు చేసినట్లు వెల్లడించారు. గోదావరి పరివాహక ప్రాంతాలతో పాటు నది ప్రవహించే



అన్ని జిల్లాల్లోనూ పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని పేర్కొన్నారు. 200 కోట్లతో కాళేశ్వరం అభివృద్ధి....రాష్ట్రంలోని ప్రముఖ ఆధ్యాత్మిక క్షేత్రాలను పర్యాటక కేంద్రాలుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి స్పష్టం చేశారు. ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు చొరవతో కాళేశ్వరం దేవాలయ అభివృద్ధి పనులకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఇప్పటికే శంకుస్థాపన చేశారని గుర్తుచేశారు. భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడమే లక్ష్యంగా రహదారుల విస్తరణ, మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించామని, గోదావరి పుష్కరాలు ప్రారంభం కావడానికి ముందే అన్ని పనులను పూర్తి చేస్తామని మంత్రి ధీమా వ్యక్తం చేశారు. ఇందుకు సంబంధించిన మొదటి విడత నిధులను ప్రభుత్వం ఇప్పటికే విడుదల చేసిందని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణ అభివృద్ధి పథంలో సాగాలి... పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ...ఎంపీ గడ్డం వంశీకృష్ణ మాట్లాడుతూ.. త్రివేణి సంగమంలో పుష్కర స్నానాలు ఆచరించడం అత్యంత పవిత్రమైన అనుభూతినిస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని, సరస్వతి అమ్మవారి, కాళేశ్వర ముక్తీశ్వర స్వామి వారి కృపతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ప్రజలందరూ ఐక్యతతో ముందుకు సాగాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. పుష్కరాల ఏర్పాట్లు విజయవంతంగా సాగుతుండటంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఆలయ దర్శనానంతరం దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు, దేవాలయ చైర్మన్ మోహన్ శర్మ, అర్చకులు మంత్రి గడ్డం వివేక్, ఎంపీ వంశీకృష్ణలకు అమ్మవారి జ్ఞాపికను బహూకరించి, స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# నిరుపేదల సొంతింటి కలను సాకారం చేయడమే ప్రభుత్వ లక్ష్యం

**రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు**

**కాటారం, జూన్ 1, ప్రభాతవార్త**

రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి మంత్రి శ్రీధర్ బాబు మంజూరు పత్రాలను అందజేశారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలోని బిఎల్ఎన్ గార్డెన్లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా కాటారం, మల్హర్, మహదేవపూర్, మహా ముత్తారం మండలాలకు చెందిన రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి మంజూరు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. నిరుపేదల సొంతింటి కలను సాకారం చేయడమే ప్రభుత్వ లక్ష్యంగా పెట్టుకుని సోమవారం పెద్ద ఎత్తున నాలుగు మండలాలకు చెందిన లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందించడం జరుగుతుందని అన్నారు. లబ్ధిదారుల ఎంపిక పూర్తి పారదర్శకంగా జరుగుతుందని ప్రజలు



దళారులను నమ్మి మోసపోవద్దని సూచించారు. మంజూరైన లబ్ధిదారులు 45 రోజులలోగా ఇంటి నిర్మాణం పూర్తి చేయాలన్నారు. గత ప్రభుత్వ పాలనలో అర్హులకు లబ్ధి జరగలేదని ఈ ప్రభుత్వంలో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రేషన్ కార్డులు, సన్న బియ్యం, అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్లు అందిస్తూ ఎన్నికల హామీలో భాగంగా ఆరు గ్యారెంటీలను ఒక్కొక్కటిగా నెరవేర్చుతున్నా మన్నారు. రైతులకు వ్యవసాయ అవసరాలకు సరిపడ ఉచిత విద్యుత్ అందిస్తున్నామని తెలిపారు. ఒక సంవత్సరంలో 20 వేల కోట్ల రూపాయలు వడ్డీలేని రుణాలను మహిళలకు అందించామని తెలిపారు. మహిళలను బస్సులకు అధిపతులను చేయాలని ముఖ్యమంత్రి యోచిస్తున్నారని మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇళ్ల మంజూరు మంజూరు పత్రాలు పొందిన లబ్ధిదారులు 45 రోజులలోగా ఇంటి నిర్మాణం పూర్తి చేయాలని సూచించారు. మూడు విడుతల లబ్ధిదారుల అకౌంట్లో డబ్బు జమవుతుందని పూర్తి పారదర్శకంగా 360డిగ్రీలలో ఏఐ టెక్నాలజీ ద్వారా లబ్ధిదారుల విచారణ ఎంపిక ప్రక్రియ జరుగుతుందని తెలిపారు. ఇందిర మహిళల లబ్ధిదారులకు మహిళా సంఘాల ద్వారా రుణాల అందజేసి నిర్మాణం పూర్తి చేసేలా ప్రభుత్వం ఏర్పాటు చేసిందని లబ్ధిదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు జసోమవారం మొదటి విడతలో నిర్మాణాలు జరిపిన ఇందిరమ్మ ఇళ్లను మంత్రి శ్రీధర్ బాబు చేతుల మీదుగా ప్రారంభోత్సవాలు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, గృహ నిర్మాణ శాఖ పిడి లోకిలాల్, ఆర్డిఓ రవీందర్, ట్రేడ్ ప్రమోషన్ చైర్మన్ ఐతా ప్రకాశ్ రెడ్డి, ఉపాధి హామీ పథకం రాష్ట్ర సభ్యులు దండు రమేష్, గ్రంథాలయ చైర్మన్ రాజబాబు, మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుమల సమ్మయ్య, పిఏసిఎస్ చైర్మన్ తిరుపతి రెడ్డి పాల్గొన్నారు.

# ప్రజల నుండి వచ్చిన పిర్యాదులను పరిష్కరించాలి

**-జిల్లా కలెక్టర్ స్నేహశబరీష్**

**మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:**

ప్రజావాణిలో ప్రజలు సమర్పించిన దరఖాస్తులను తక్షణమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ స్నేహశబరీష్ అన్నారు. సోమవారం కలెక్టరేట్లో నిర్వహించిన ప్రజావాణిలో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యలను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుంటుందని, పెండింగ్లో ఉన్న దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలన్నారు. జూన్ 2న తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని, ఎండ తీవ్రత ఉన్న నేపథ్యంలో



మంచినీటి సమస్య తలెత్తకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. పారదర్శకమైన పాలన అందించడమే ప్రభుత్వ లక్ష్యం అన్నారు. ప్రజావాణిలో 142దరఖాస్తులు రాగా పరిష్కారం నిమిత్తం ఆయా శాఖల అధికారులకు అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అనిల్కుమార్, జెడ్పిసీఈవో పురుషోత్తం, మధుసూదన రాజు, వెంకటేశ్వర్లు, పవన్కుమార్, ఆయా విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# ఐఐటి అడ్వాన్స్ ఫలితాల్లో అల్ఫోర్స్ అఖండ విజయం

మొదటి పేజీ తరువాయి..

సి. హెచ్. లక్ష్మీహాసిని 400, ఎన్. రత్నప్రకాశ్ 497, బి. లిఖిత్ సాయి 785, ఎమ్. వశిష్ఠ 800, బి. స్పందన 954, కె. ధనుష్ 1294, ఎమ్. జోహాన్ 1400, పటేల్ అక్షయ 1488, సి.హెచ్. అభిరామ్ రావు 1618, ఎ. సత్యవర్ధన్ 1678 ర్యాంకులు సాధించి "అల్ఫోర్స్" ఖ్యాతిని మరింత పెంచారని తెలిపారు. 1,000 లోపు 6 మంది విద్యార్థులు, 2,000 లోపు 11 మంది విద్యార్థులు, 3,000 లోపు 19 మంది విద్యార్థులు ర్యాంకులు సాధించడము విశేషమని అన్నారు. పటిష్ట ప్రణాళికతో విద్యాబోధన, నిరంతర పర్యవేక్షణ, విద్యార్థుల అహర్నిశలు కృషి ఇంతటి ఘనవిజయానికి తోడ్పడ్డాయన్నారు. ఎప్సెట్2026లో అల్ఫోర్స్ విద్యార్థులు అద్భుత ర్యాంకులు సాధించారనీ తెలిపారు. కరీంనగర్ జిల్లాలో ప్రప్రథమంగా ఐఐటి కోచింగ్ అందించి అనేక మంది విద్యార్థులు ప్రతిష్టాత్మక ఐ.ఐ.టి.లలో సీట్లు సాధించే విధంగా తీర్చిదిద్దిన మొదటి, ఏకైక విద్యాసంస్థ అల్ఫోర్స్ అని పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం అల్ఫోర్స్ అందించిన అద్భుతమైన ఐ.ఐ.టి కోచింగ్ తో ఐ.ఐ.టిలలో సీట్లు సాధించిన విద్యార్థుల సంఖ్య అనూహ్యంగా పెరగడం విశేషమని అన్నారు. రాబోయే నీట్2026 ఫలితాలలో కూడా అల్ఫోర్స్ చిన్నారులు అద్భుత ర్యాంకులు సాధిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఐఐటి2026 ఫలితాల్లో అద్భుత ర్యాంకులు సాధించిన అల్ఫోర్స్ ఆణిముత్యాలను, వారి తల్లిదండ్రులను మన: స్ఫూర్తిగా అభినందిస్తున్నానీ చెప్పారు. ఇంతటి ఘనవిజయానికి తోడ్పడిన అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి.. సంరక్షించాలి

మొదటి పేజీ తరువాయి..

కార్యాలయాల సముదాయం సమీపంలో జిల్లా అటవీ శాఖ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు . ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితే, జిల్లా అటవీ శాఖ అధికారి ఎస్ సత్యనారాయణ, జిల్లా అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, ఎస్పీ, డీఎఫ్ఓ, జిల్లా అధికారులు, యువత, విద్యార్థులు మామిడి మొక్కలు నాటి.. నీటిని పోశారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా తమ ప్రాంతాల్లోని ఖాళీ స్థలాల్లో మొక్కలు నాటి సంరక్షించాలని సూచించారు. మొక్కలు నాటడంతో ప్రస్తుతంతో పాటు భవిష్యత్ తరాలకు ఎంతో మేలు చేకూరుతుందని పేర్కొన్నారు. పర్యావరణ ఉత్సవాల కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. కార్యక్రమాల్లో అందరినీ భాగస్వామ్యం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ లక్ష్మీనారాయణ, సీపీఓ శ్రీనివాసాచారి, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, జిల్లా పంచాయతీ అధికారి షరీఫుద్దీన్, ఉద్యానవన శాఖ అధికారి శరత్, మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా, అటవీ శాఖ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఇవి ఇళ్ళే నట..!

మొదటి పేజీ తరువాయి..



వెళితే.. మండలంలోని వెల్లుల్ల మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలో సర్వే నంబర్ 534/ఉ లో అదే గ్రామానికి చెందిన నలుగురు వ్యక్తులకు ఏకగా 1271/బి,1271/డి,1271/డి /ఏ, 1271/సి /ఏ గల ఇంటి నంబర్ లు ఆన్లైన్ లో అసెస్ మెంట్ చేయడం జరిగింది. కానీ ఇట్టి సర్వే నంబర్ తనకు చెందిన భూమి అని బాధితుడు ఎద్దుల రాజేందర్ రెడ్డి అనే వ్యక్తి ఎంపిడివో కార్యాలయంలో పిర్యాదు చేసినా పట్టించుకోకపోవడంతో.. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణి లో పిర్యాదు చేయడం జరిగింది. ఇంటి నిర్మాణం లేకున్నా ఇంటి నంబర్ల కేటాయింపు చేయడం పంచాయతీ కార్యదర్శి చేతి వాటం పని తీరుకు అద్దం పడుతున్నా, ఈవిషయంలో మండల ప్రజా పరిషత్ అధికారులు ముక్కున వేలేసుకోవడం కూడా వారి పనితీరు అర్ధం అవుతుంది. ఈవిషయమై పంచాయతీ కార్యదర్శి నారాయణ ను ప్రభాతవార్త వివరణ కోరగా.. రేకుల ఇళ్ళు ఉన్నాయని.. వాటికే ఇంటి నంబర్ లు ఆన్లైన్ లో కేటాయించడం జరిగిందన్నారు.

## డీఈఓగా ప్రశాంత్ రెడ్డి బాధ్యతల స్వీకరణ

**కరీంనగర్ ఎడ్యుకేషన్, ప్రభాతవార్త:**

కరీంనగర్ జిల్లా విద్యాశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ప్రశాంత్ రెడ్డి సోమవారం జిల్లా విద్యాశాఖ అధికారి (డీఈఓ)గా ఫుల్ అడిషనల్ చార్జ్ (ఎఫ్ఏసీ) బాధ్యతలను స్వీకరించారు. భువనగిరి జిల్లా నుంచి బదిలీపై కరీంనగర్‌కు



వచ్చిన ప్రశాంత్ రెడ్డి విద్యాశాఖ అసిస్టెంట్ డైరెక్టర్‌గా వ్యవహరిస్తూ, అదనపు బాధ్యతలను డీఈఓ హోదాలో నిర్వర్తించనున్నారు. ఈ మేరకు అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే నుంచి డీఈఓ ఫుల్ అడిషనల్ చార్జ్‌ను స్వీకరించారు. బాధ్యతల స్వీకరణ అనంతరం ప్రశాంత్ రెడ్డి కలెక్టర్ చిత్రా మిశ్రాను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్‌కు పూల మొక్కను అందజేశారు. అనంతరం జిల్లాలో విద్యాశాఖకు సంబంధించిన పలు అంశాలు, విద్యా ప్రమాణాల మెరుగుదల, ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి, విద్యార్థుల సంక్షేమ కార్యక్రమాల అమలుపై కలెక్టర్‌తో చర్చించారు. జిల్లాలో విద్యారంగ అభివృద్ధికి ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను సాధించేందుకు కృషి చేస్తానని ప్రశాంత్ రెడ్డి ఈ సందర్భంగా తెలిపారు.

## సాయిబాబా ఆలయ కమిటీ కార్యవర్గం ఎన్నిక

**చందుర్తి / ప్రభాతవార్త**

చందుర్తి మండల కేంద్రం లోని సాయిబాబా ఆలయ నూతన కార్యవర్గాన్ని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా మర్రి (షిరిడి)మల్లేశం,



ఉపాధ్యక్షులుగా పిట్టల బాబు ఎన్నికయ్యారు, అలాగే కోశాధికారిగా గిరి ప్రసాద్, ప్రధాన కార్యదర్శి గా అవిర్నేని సతీష్, సలహా దారులుగా పులి సత్తయ్య, మర్రి కృష్ణ,పొంచెట్టి తిరుమల్, రాజూరి బ్రహ్మచారి, దారం రాంచంద్రం, పత్తిపాక వెంకటేశంలు ఎన్నికయ్యారు,ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు మల్లేశం ఉపాధ్యక్షులు పిట్టల బాబు లు మాట్లాడుతూ ఆలయ అభివృద్ధి కి కృషి చేస్తామన్నారు. రెండు సంవత్సరాలకు ఒకసారి ఆలయ కమిటీని ఎన్నుకోవడం ఆనవాయితీగా వస్తుంది, నూతనంగా ఎన్నికైన ఆలయ కమిటీని గ్రామస్తులు సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచి సత్తయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గొట్టె ప్రభాకర్ ఆలయ కమిటీ మాజీ అధ్యక్షులుపొంచెట్టి తిరుపతి నాయకులు పోతరాజు నగేష్, మర్త గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో జోరుగా ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాలు

**చిగురుమామిడి, ప్రభాత వార్త :**

చిగురుమామిడి మండలం లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు శరవేగంగా కొనసాగుతున్నాయి. సోమవారం రోజున బొమ్మనపల్లి, నవాబుపేట



ముదిమాణిక్యం తదితర గ్రామాల్లో నిర్మాణాలు పూర్తి చేసుకున్న ఇందిరమ్మ ఇండ్లను ఆయా గ్రామాల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు కలిసి కట్టుగా ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు పూర్తి చేసుకున్న లబ్దిదారులు మాట్లాడుతూ తమ జీవితంలో మర్చిపోలేని విధంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు జరిగాయని హర్షం వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఎన్నో ఏండ్ల తమ తీరని సొంతింటి కల నేడు నెరవేరుతున్న వేళ ఆనందంగా ఉన్నదని ఇంటిల్లి పాది సభ్యులు గృహప్రవేశంతో సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమం లో సర్పంచ్ లు గూళ్ల రజిత రాజు, ఉపసర్పంచ్ ఇనుగాల శ్రీనివాస్ రెడ్డి, కొంకట మోనిక, ఉపసర్పంచ్ కాసర్ల హరీష్, డిసిసి జిల్లా కార్యదర్శి బదుకోలు సురేందర్ రెడ్డి, బోయిని రమేష్, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, పాలక వర్గం సభ్యులు, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు పకడ్బందీ ఏర్పాట్లు

### కలెక్టర్ చిత్రా మిశ్రా

**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:**

కరీంనగర్ పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో మంగళవారం నిర్వహించనున్న తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు జిల్లా యంత్రాంగం తరపున పకడ్బంది ఏర్పాట్లు చేపట్టామని కలెక్టర్ చిత్రా మిశ్రా, పోలీస్



కమిషనర్ గౌష్ ఆలం తెలిపారు.సోమవారం పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో జరుగుతున్న ఏర్పాట్లను కలెక్టర్, పోలీస్ కమిషనర్ స్వయంగా పరిశీలించారు. వేదిక, సీటింగ్ ఏర్పాట్లు, పార్కింగ్, తాగునీరు, విద్యుత్ సదుపాయాలు, భద్రతా ఏర్పాట్లు తదితర అంశాలపై అధికారులకు పలు సూచనలు చేశారు.వేడుకలకు హాజరయ్యే ప్రజాప్రతినిధులు, అధికారులు, అతిథులు, ప్రజలు ఎలాంటి అసౌకర్యానికి గురికాకుండా అన్ని ఏర్పాట్లు సమర్థవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. భద్రత, ట్రాఫిక్ నియంత్రణ, పారిశుద్ధం, అత్యవసర సేవల విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను జిల్లాలో అత్యంత వైభవంగా, ఘనంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తున్నారని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి ప్రతి శాఖ తన బాధ్యతలను సమర్థంగా నిర్వర్తించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ, పోలీస్, అధికారులు పాల్గొన్నారు.




## వడదెబ్బతో ఒకరు మృతి

**హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:**

హుజురాబాద్ మండలం మాందాడిపల్లి గ్రామానికి చెందిన ఎనగందుల శ్రీకాంత్ (32) అనే వ్యవసాయ కూలీ వడదెబ్బతో సోమవారం మృతి చెందాడని కుటుంబ సభ్యులు తెలిపారు. ఆదివారం గ్రామంలో వారి గడ్డి కట్టలు కట్టేందుకు పనికి వెళ్లాడని, సాయంత్రం ఇంటికి వచ్చిన తర్వాత తీవ్ర అస్వస్థతకు గురి కావడంతో 108 లో హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. కాగా చికిత్స పొందుతూ శ్రీకాంత్ సోమవారం మృతి చెందాడని వారు తెలిపారు. కాగా శ్రీకాంత్ భార్య శారద పోలీసులకు ఫిర్యాదు చేసింది.

## ప్రమాదవశత్తు ట్రాక్టర్ పై నుండి పడి వ్యక్తి మృతి

**సారంగాపూర్ ప్రభాత వార్త :**



మండలం లో రేచపల్లి గ్రామ శివారు లో ఒడిస్సా రాష్ట్రానికి చెందిన ఫకీర నాగ్ అనే వ్యక్తి ఆదివారం సాయంత్రం సమయంలో పోతారం గ్రామానికి చెందిన ఒక ఇటుక బట్టికి చెందిన ట్రాక్టర్ పైన రేచపల్లి గ్రామం లో ఎక్కి పోతారం వైపు వెళుచుండగా అట్టి ట్రాక్టర్ నడుపుతున్న గండికోట నరేష్, తారకరామ నగర్ కు చెందిన వ్యక్తి అతివేగంగా జాగ్రత్తగా నడపడం వలన అట్టి ట్రాక్టర్ మధ్యలో నిలుచున్న వ్యక్తి ఫకీర నాగే(26) అనే వ్యక్తి కిందపడి తలకు బలమైన గాయం అవడం వలన చికిత్స గురించి హాస్పిటల్ కు తరలించగా అప్పటికే మరణించినాడని డాక్టర్లు తెలుపగా అతని తండ్రి రమే నాగ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సారంగాపూర్ ఎస్సై పి.గీత పేర్కొన్నారు

## పురుగుల మందు తాగి మహిళా ఆత్మ హత్య

**చందుర్తి / ప్రభాతవార్త**



ద్విచక్ర వాహనం కొనుగోలు విషయంలో భర్తతో గొడవపడి ఓ మహిళ పురుగుల మందు తాగి ఆత్మహత్యకు యత్నించగా చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన సోమవారం చందుర్తి మండలం సనుగుల గ్రామంలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం సనుగుల గ్రామంలో గంగిరెద్దుల కాలనీకి చెందిన టేకుమట్ల అంజవ్వ(25) అనే మహిళ మే 31న భర్తతో ద్విచక్ర వాహనం విషయంలో గొడవ పడి పురుగు మందు తాగి ఆత్మ హత్యకు యత్నించగా చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందింది. కుటుంబ సభ్యుల ఫిర్యాదు వేములవాడ డిఎస్పీ శ్రీనివాసులు ఈ సంఘటనపై దర్యాప్తు చేస్తున్నట్లు చందుర్తి ఎస్ఐ జిల్లెల రమేష్ తెలిపారు. మృతురాలికి ముగ్గురు పిల్లలు ఉన్నారు.

## గ్రామీణ నేపథ్యం నుంచి జాతీయ స్థాయికి...

### హనుమాజీపేట యువకుడి అరుదైన ఘనత....

**వేములవాడ రూరల్ ప్రభాత వార్త..**

వేములవాడ రూరల్ మండలంలోని హనుమాజీపేట గ్రామానికి చెందిన గాజుల వివేక్ ప్రతిష్ఠాత్మక జేఈఈ అడ్వాన్స్‌డ్-2026 పరీక్షలో ఆల్ ఇండియా 850వ ర్యాంక్, ఓబీసీ కేటగిరీలో 136వ ర్యాంక్ సాధించి జిల్లా ఖ్యాతిని జాతీయ స్థాయిలో చాటాడు.ఇప్పటికే జేఈఈ మెయిన్-2026లో 99.84 పర్సంటైల్ సాధించిన వివేక్, తాజాగా అడ్వాన్స్‌డ్‌లోనూ



అత్యుత్తమ ప్రతిభ కనబరిచి మరోసారి తన సత్తా నిరూపించాడు. అలాగే ఈఏపీ సెట్ లో 138వ ర్యాంక్ సాధించాడు. వివేక్ తల్లిదండ్రులు గాజుల శ్రీనివాస్, లావణ్య. తండ్రి భారతీయ రైల్వే శాఖలో ఉద్యోగిగా విధులు నిర్వహిస్తుండగా, తల్లి గృహిణి. తల్లిదండ్రుల ప్రోత్సాహం, ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం, నిరంతర శ్రమ తన విజయానికి కారణమని వివేక్ తెలిపాడు.పదో తరగతిలో 97.5 శాతం, ఇంటర్మీడియట్‌లో 99 శాతం మార్కులు సాధించిన వివేక్, ప్రణాళికాబద్ధమైన చదువుతో ఈ విజయాన్ని అందుకున్నాడు. భవిష్యత్తులో అత్యుత్తమ సాంకేతిక నిపుణుడిగా దేశానికి సేవ చేయాలనేదే తన లక్ష్యమని పేర్కొన్నాడు.వివేక్ సాధించిన ఘన విజయంపై ప్రజాప్రతినిధులు, విద్యావేత్తలు, విద్యార్థి సంఘాల నాయకులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. హనుమాజీపేట గ్రామానికి చెందిన విద్యార్థి జాతీయ స్థాయిలో ప్రతిభ చాటడం గర్వకారణమని కొనియాడారు.

# నివేదిక ఇవ్వని డిపివో" చీకోటి మదన్ మోహన్ రాష్ట్ర కమీషనర్ ఆదేశాలు

**కూడా బే ఖాతర్ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కు పిర్యాదు**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా పంచాయతీ అధికారి చీకోటి మదన్ మోహన్ గత 16 నెలలుగా నివేదిక సమర్పించకుండా జాప్యం చేస్తున్నారని పలు అనుమానాలతో ఆరోపిస్తూ సోమవారం జిల్లా కలెక్టర్ ప్రజా వాణిలో కోరుట్లకు చెందిన చుక్క గంగారాజం పిర్యాదు చేశారు. 2025 సెప్టెంబర్ మాసంలో తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్ కమీషనర్ జారీ చేసిన ఆదేశాలను సైతం జిల్లా పంచాయతీ అధికారి బే ఖాతర్ చేశారని పిర్యాదు దారుడు ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన విలేఖరులతో మాట్లాడారు . కోరుట్ల మండలం అయిలాపూర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి పై 2025 మార్చ్ 3న జిల్లా పంచాయతీ అధికారికి పిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు. కోరుట్ల ఎంపివో విచారణ అనంతరం పంచాయతీ కార్యదర్శి కి షోకాజ్ నోటీసులు కూడా జారీ చేశారు. సంజాయిషీ స్వీకరించిన డిపివో చట్టపరమైన చర్యల కొరకు జిల్లా కలెక్టర్ కు నివేదిక సమర్పించాల్సి ఉంది. కానీ జగిత్యాల జిల్లా పంచాయతీ అధికారి చీకోటి మదన్ మోహన్ నేటి వరకూ జిల్లా కలెక్టర్ కు ఎలాంటి నివేదిక సమర్పించకుండా కాల యాపన చేస్తున్నారని పిర్యాదు దారుడు చుక్క గంగారాజం ఆరోపించారు. అనేక మార్లు పిర్యాదులు చేస్తూ ప్రత్యక్షంగా డిపివో ను కలిసినా ఫలితం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. డిపివో చేస్తున్న కాలయాపన పై తనకు పలు అనుమానాలు కూడా కలుగుతున్నాయని జిల్లా కలెక్టర్ కు సోమవారం ఇచ్చిన పిర్యాదులో చుక్క గంగారాజం పేర్కొన్నారు.

# క్రీడలతో మానసిక ఉల్లాసం ఏకాగ్రత క్రీడల్లో గెలుపు ఓటములు సహజం

**క్రీడలతో స్నేహభావం పెంపొందుతుంది.**

**ఎమ్మెల్యే సంజయ్ కుమార్**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ వారి ఆధ్వర్యం లో జగిత్యాల జిల్లా కేంద్రంలో క్రీడా మైదానం ఏర్పాటు కు కృషి.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రీడల అభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తుంద నీ ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ పేర్కొన్నారు హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కరీంనగర్ జిల్లా క్రికెట్ అసోసియేషన్ నిర్వహిస్తున్న వేసవి ఉచిత శిక్షణ శిబిరాన్నిజగిత్యాల వివేకానంద మినీ స్టేడియంలో సోమవారంప్రారంభించిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా అసోసియేషన్ సెక్రటరీ దాడి జలపతి, కోశాధికారి రౌతు గంగారెడ్డి,నాయకులు బండ శంకర్ చెట్టే గంగాధర్ దయల శంకర్ కుసరి అనిల్ నక్కల రవీందర్ రెడ్డి బాల ముకుందం రౌతు గంగాధర్ ముస్కు నారాయణ రెడ్డి సుధాకర్ రావు యం ఏ ఆరిఫ్ శశి చిట్ల మనోహర్ ప్రభాకర్ రావు బాపిరాజు అంజయ్య గౌడ్ రాజు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.



# జగిత్యాల జిల్లాలో ప్రైవేట్ ఉద్యోగ అవకాశాలు జూన్ 3న ఇంటర్వ్యూలు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులకు ప్రైవేట్ రంగంలో ఉపాధి కల్పించేందుకు జిల్లా ఉపాధి కల్పన కార్యాలయం చర్యలు చేపట్టింది.ఈ మేరకు వచ్చే జూన్ 3వ తేదీన కార్యాలయంలో ప్రత్యేక ఇంటర్వ్యూలను నిర్వహించనున్నారు.వివిధ ప్రముఖ సంస్థల్లోని ఖాళీల భర్తీకి ఈ ఇంటర్వ్యూలు జరుగుతాయి. ఇందులో వరుణ్ మోటార్స్,ఎస్బిఐ,టాటా ఏఐఏ లైఫ్ కంపెనీలు పాల్గొంటున్నాయి. పదవ తరగతి,ఇంటర్మీడియట్, డిగ్రీ పూర్తి చేసిన అభ్యర్థులు ఈ ఉద్యోగాలకు అర్హులు.ఎంపికైన వారు జగిత్యాల, కరీంనగర్ జిల్లాల్లో విధులు నిర్వహించాల్సి ఉంటుంది.ఎంపికైన అభ్యర్థులకు నెలకు 10,000 రూపాయల నుంచి 20,000 వరకు వేతనం అందుతుంది.ఆసక్తి గల అభ్యర్థులు జూన్ 3న ఉదయం 10:30 గంటలకు జిల్లా కలెక్టర్ భవన సముదాయంలోని రెండవ అంతస్తు, రూమ్ నెంబర్ 217లో గల జిల్లా ఉపాధి కల్పన కార్యాలయానికి హాజరు కావాలి. వచ్చేటప్పుడు అభ్యర్థులు తమ విద్యార్హత ధృవపత్రాలు,కుల ధృవీకరణ పత్రం,బోనఫైడ్ ఆధార్ కార్డులను తప్పనిసరిగా వెంట తెచ్చుకోవాలని జిల్లా ఉపాధి కల్పన అధికారి బి. సత్యమ్మ తెలిపారు.నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు.

# ప్రభుత్వ కళాశాలలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాల పంపిణీ

కొడిమ్యాల, ప్రభాతవార్త:



కొడిమ్యాల మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రథమ సంవత్సరం అడ్మిషన్ పొందిన విద్యార్థులకు సోమవారం ఉచిత పాఠ్యపుస్తకాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ పూజం గోపాల్ మాట్లాడుతూ, తెలంగాణ ప్రభుత్వం కళాశాల ప్రారంభమైన తొలి రోజునే విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు అందేలా చర్యలు చేపట్టడం ఆనందదాయకమని తెలిపారు. ఈ విద్యా సంవత్సరం నుంచి ఇంటర్మీడియట్ విద్యార్థులకు ప్రభుత్వం అల్పాహారం, మధ్యాహ్న భోజనం వంటి పలు సౌకర్యాలను కల్పిస్తున్నందున విద్యార్థులు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అడ్మిషన్ తీసుకుని ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు వేణు, నాంపల్లి, జైపాల్ రెడ్డి, ప్రమోద్ కుమార్, బాలకృష్ణ రెడ్డి, జయశీల, అనిల్ కుమార్, తిరుపతి, నర్సయ్య, సుమన్, భాస్కర్, శ్యామ్ కుమార్, కార్యాలయ సిబ్బంది మోహన్, బాబుమియా, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# సైనింగ్ బోర్డును ఢీకొట్టిన డ్యూక్ బైక్ ప్రమాదంలో ఒకరి దుర్మరణం

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ తిప్పన్నపేట గ్రామ శివారులో చోటుచేసుకున్న రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందగా,మరొకరు తీవ్రంగా గాయపడ్డారు.ఈ ఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.నేరెళ్ల గ్రామానికి చెందిన మదిరె రాజనర్సయ్య తన కుమారుడు మదిరె గణేష్ అతని స్నేహితుడు బొడిగె అజయ్‌లు డ్యూక్ బైక్‌పై జగిత్యాలలోని ఆసుపత్రికి వెళ్లారని తెలిపారు.తిరిగి జగిత్యాల నుండి నేరెళ్ల వైపు వస్తున్న క్రమంలో తిప్పన్నపేట గ్రామ శివారులోని మూలమలుపు వద్దకు రాగానే,బైక్ అదుపుతప్పి రోడ్డు పక్కన గల సైనింగ్ బోర్డుకి బలంగా ఢీకొట్టి పడిపోయింది.ఈ ప్రమాదంలో మదిరె గణేష్ తలకు తీవ్ర గాయాలై, చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలోనే మరణించాడు.అదే బైక్‌పై ఉన్న అతని స్నేహితుడు బొడిగె అజయ్‌కి కూడా తీవ్ర గాయాలు కావడంతో,ప్రస్తుతం జగిత్యాల ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు.ఈ మేరకు మదిరె రాజనర్సయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు జగిత్యాల రూరల్ ఎస్ఐ ఆర్.ఉమాసాగర్ సంఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## కోరుట్ల వార్త

# కోరుట్ల డివిజన్ లో ప్రజావాణి

కోరుట్ల, ప్రభాతవార్త :

సోమవారం రోజున రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయంలో కోరుట్లలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను డివిజన్ స్థాయి అధికారులతో కలిసి స్వీకరించారు. ప్రజావాణి ద్వారా 5 ఫిర్యాదులు అందినట్లు తెలిపారు. ఈ సందర్భంగా రెవెన్యూ డివిజనల్ అధికారి జి. నరసింహ రావు మాట్లాడుతూ పలు సమస్యల పరిష్కారం కోరుతూ డివిజన్ కేంద్రంతో పాటు డివిజన్ లోని పలు మండలాల నుండి ప్రజల సమస్యలు విన్నవించుకోడానికి ప్రజావాణికి వచ్చారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పై సమగ్ర విచారణ చేపట్టి పరిష్కారానికి చొరవ చూపాలన్నారు. అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్ లో ఉంచకుండా త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 5 ఫిర్యాదులు వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ స్థాయి అధికారులు డి ఎల్పిఓ డిప్యూటీ డిఎం హెచ్ ఓ, ఎడిఎ, తహసిల్దార్ లతో పాటు పలు శాఖల అధికారులు పాల్గొన్నారు

# ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉచిత పుస్తకాల పంపిణీ

మేడిపల్లి, ప్రభాతవార్త :

మండల కేంద్రం లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నూతన విద్యా సంవత్సరం ప్రారంభం సందర్భంగా ఉచిత పుస్తకాలను సోమవారం పంపిణీ చేశారు. కళాశాల పునఃప్రారంభం పురస్కరించుకుని మొదటి సంవత్సరం అడ్మిషన్ పొందిన విద్యార్థులకు కళాశాల ప్రిన్సిపల్ రమేష్ బాబు తన చేతుల మీదుగా ఉచిత పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ కళాశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు విద్యార్థులకు సకల సదుపాయాలు ఉచితంగా అందుతున్నాయని, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షి ంచారు. కళాశాల అధ్యాపకులు అనీష్, విశ్వ ప్రసాద్, రాజు, రాంబాబు, సాయి కృష్ణ, జ్ఞానేశ్వర్, లక్ష్మణ్, అరుణ్, రాజశేఖర్, నాగేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి టీచర్లు, ఆయాల సమస్యలు పరిష్కరించాలని వినతి

కోరుట్ల, ప్రభాతవార్త :

అంగన్వాడి టీచర్లు ఆయాలు ఎదుర్కొనే సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మహిళా శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్ కు సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అంగన్వాడి అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షురాలు సాయి ఈశ్వరి మాట్లాడుతూ అంగన్వాడి టీచర్లకు, ఆయాలకు ఏప్రిల్, మే జీతాలను చెల్లించాలని, రిటర్మెంట్ అయిన టీచర్లకు ఆయాలకు బెనిఫిట్స్ చెల్లించాలన్నారు. వీటితోపాటు సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని వినతి పత్రం సమర్పించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బాధ్యులు ప్రసాద్, సీతామహాలక్ష్మి ్మ, కరుణ కుమారి తదితరులు పాల్గొన్నారు



## ప్రజావాణి దరఖాస్తుల తక్షణ పరిష్కారానికి,

# వరి కొనుగోళ్ల వేగవంతానికి కలెక్టర్ భవేశ్ మిశ్రా ఆదేశం

నిర్మల్ జిల్లా ప్రతినిధి: జూన్ 01, ప్రభాతవార్త:



ప్రజల సమస్యలను నిర్లక్ష్యం చేయొద్దని, వచ్చిన ప్రతి దరఖాస్తుకు తక్షణమే స్పందించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికార యంత్రాంగాన్ని ఆదేశించారు. అదేవిధంగా జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను ఎలాంటి జాప్యం లేకుండా వెంటనే పూర్తిచేయాలని స్పష్టం చేశారు. ప్రజావాణి కార్యక్రమం:సోమవారం నిర్మల్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ భవేశ్ మిశ్రా పాల్గొన్నారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుంచి ఆయన స్వయంగా అర్జీలు స్వీకరించారు. విద్య, వైద్యం, ఇందిరమ్మ ఇండ్లు, పింఛన్లు, భూ వివాదాలకు సంబంధించి పెద్ద సంఖ్యలో దరఖాస్తులు అందాయి. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణి అనేది ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధి లాంటిదని పేర్కొన్నారు. ఆయా శాఖల అధికారులు ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించాలని, సకాలంలో న్యాయం చేయాలని సూచించారు. మండలాల వారీగా పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల జాబితా తెప్పించుకొని, ఎక్కడా జాప్యం లేకుండా పరిష్కరించాలన్నారు. ఒక శాఖకు సంబంధించిన సమస్య మరో శాఖతో ముడిపడి ఉంటే, అధికారులు సమన్వయంతో పనిచేసి పరిష్కారం చూపాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు బి. వెంకటేశ్వర్లు, కిషోర్ కుమార్, డీఆర్‌ఓ రాథోడ్ రమేష్, ఎస్డీసీ జల కుమారి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. వరి కొనుగోలు కేంద్రం ఆకస్మిక తనిఖీ:ప్రజావాణి అనంతరం కలెక్టర్ భవేశ్ మిశ్రా నేరుగా భైంసా మండలం వానల్‌పాడ్ గ్రామానికి వెళ్లి అక్కడి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. కేంద్రంలో తేమ శాతం యంత్రాలు, తూకం వేసే కాంటాలు, రిజిస్టర్లను స్వయంగా పరిశీలించారు. ఇప్పటివరకు కేంద్రానికి వచ్చిన ధాన్యం ఎంత, కొనుగోలు చేసింది ఎంత, ఇంకా రైతుల వద్ద ఎంత ధాన్యం ఉందనే వివరాలను నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. కొనుగోలుకు సంబంధించిన రిజిస్టర్లను పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. అక్కడే ఉన్న రైతులతో కలెక్టర్ మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. "రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగొద్దు. నిబంధనల మేరకు ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది" అని రైతులకు భరోసా ఇచ్చారు. రైస్ మిల్లు తనిఖీ, సమీక్షా సమావేశం:వానల్‌పాడ్ గ్రామంలోని రైస్ మిల్లును కూడా కలెక్టర్ తనిఖీ చేశారు. ధాన్యం అన్‌లోడింగ్ ప్రక్రియ జరుగుతున్న తీరును పరిశీలించారు. మిల్లు రోజువారీ సామర్థ్యం, గోదాముల్లో నిల్వ సామర్థ్యం, ఖాళీ స్థలం, హమాలీల లభ్యత వంటి అంశాలపై మిల్లర్లతో చర్చించారు. ట్రక్కుల నుంచి ధాన్యం దిగుమతిని వేగవంతం చేయాలని, తద్వారా కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం నిల్వలు పేరుకుపోకుండా చూడాలని ఆదేశించారు. అనంతరం భైంసా సబ్ కలెక్టర్ కార్యాలయంలో వ్యవసాయ, పౌరసరఫరాలు, రెవెన్యూ శాఖల అధికారులతో ధాన్యం కొనుగోళ్లపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. భైంసా డివిజన్‌లో మొత్తం వరి సాగు విస్తీర్ణం, అంచనా దిగుబడి, ఇప్పటివరకు కొనుగోలు చేసిన ధాన్యం వివరాలపై అధికారులతో చర్చించారు. మిగిలిన ధాన్యాన్ని వారం రోజుల్లోగా కొనుగోలు పూర్తయ్యేలా ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. ఈ పర్యటనలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, జిల్లా పౌర సరఫరాల అధికారి రాజేందర్, తదితర అధికారులు కలెక్టర్ వెంట ఉన్నారు.

## కన్నతల్లిని ఇంట్లోంచి గెంటేసిన కర్కష కొడుకు

**సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ సాయంతో ఆర్డీవో కు ఫిర్యాదు కేసు నమోదు.**

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



జగిత్యాల పట్టణము తులసి నగర్ కు చెందిన ఎడ్ల నర్సమ్మ (80)అనే వృద్ధ తల్లిని కొడుకు హనుమాన్లు చిత్ర హింస లకు గురి చేసి ఇంట్లోంచి వెళ్ళ గొట్టాడని సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ ను ఆశ్రయించింది. హరి అశోక్ కుమార్ సాయం తో ఈ మేరకు జగిత్యాల ఆర్డీ ఓకు ఫిర్యాదు చేయగా వృద్ధుల సంరక్షణ కింద కేసు నమోదు చేశారు. అనంతరం అ వృద్ధ తల్లి విలేకరులకు రోదిస్తూ గోడు వినిపించింది. నా కొడుకు హనుమండ్లు, కోడలు మంజుల, మనుమడు సంజీవ్ గత 4 ఏళ్ల నుండి నన్ను కొడుతూ ఇంటి లోనుంచి వెళ్లి పోవాలని,నాకు తినడానికి తిండి పెట్టక హింసలకు గురి చేస్తూ సోమవారం ఇంటిలో నుంచి గెంటి వేషాడని, నన్ను నా ఇంటిలో ఉండేటట్లు, నా కొడుకు నుంచి పోషణ వైద్య ఖర్చులు ఇప్పించాలని ఏడుస్తు తెలిపింది. వృద్ధురాలి వెంట సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షులు, న్యాయవాది హరి అశోక్ కుమార్, వృద్ధుల సంరక్షణ కాన్సిలియేషన్ అధికారి పి. హన్మంత్ రెడ్డి,ప్రతినిధులు గౌరి శెట్టి విశ్వ నాతం సత్యనారాయణ,తదితరులు పాల్గొన్నారు.

## రామాజీపేట్ శ్రీకృష్ణ యాదవ సంఘాల అధ్యక్షులుగా వాసరి రవియాదవ్, నేతుల తిరుపతి యాదవ్

రాయికల్ ప్రభాతవార్త:



రాయికల్ మండలం రామాజీపేట్ గ్రామానికి చెందిన శ్రీకృష్ణ యాదవ సంఘాలకు ఇద్దరు చొప్పున నలుగురు పెద్దమనుషులను ఎన్నుకున్నారు. పెద్ద సంఘం అధ్యక్షప్రధాన కార్యదర్శులు గా నేతుల తిరుపతి యాదవ్, సంఘ సాయిలు యాదవ్, మరొక సంఘం అధ్యక్షప్రధాన కార్యదర్శులు గా వాసరి రవి యాదవ్, మ్యాకల రాజారెడ్డి యాదవ్ లను ఎన్నుకున్నారు. సంవత్సరానికి ఒక్కసారి జరిగే సర్వసభ్య సమావేశంలో ఆదాయవ్యయాలను సరిచూసుకుని, చేపట్టిన కార్యక్రమాలపై చర్చించారు. అనంతరం రెండు సంఘాలకు నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్షప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ సంఘ అభివృద్ధి, పటిష్ఠతకు, యాదవుల ఐక్యత కు కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘాల సభ్యులు వేల్పుల స్వామి యాదవ్, గుర్రు మల్లారెడ్డి యాదవ్, గొనె విష్ణు యాదవ్, మర్రి తిరుపతి యాదవ్, గడ్డం మల్లారెడ్డి యాదవ్, బోయిని నరేందర్ యాదవ్, ఎట్టెం గంగారెడ్డి యాదవ్, సంఘ రాజన్న యాదవ్, వీరవేని మహేష్ యాదవ్, సుధాకర్ యాదవ్, మ్యాకల రాజేష్ యాదవ్ ఇరు సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## అన్నదాతకు అండగా.. సర్పంచ్ అద్భుత చొరవ!

**- హమాలీల కొరత తీర్చేందుకు రెండో బ్యాచ్ ఏర్పాటు**

**- తాళ్ల ధర్మారంలో ధాన్యం తరలింపు వేగవంతం**

బీర్ పూర్ ప్రభాత వార్త.



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం తాళ్ల ధర్మారం గ్రామ వడ్ల కొనుగోలు కేంద్రంలో రైతుల ఇబ్బందులను గమనించి, ధాన్యం తరలింపును వేగవంతం చేసేందుకు గ్రామ సర్పంచ్ చల్ల వినోదలక్ష్మణ్ ప్రత్యేక చొరవ చూపారు. అకాల వర్షాల నేపథ్యంలో కేంద్రంలో ఉన్న వడ్లను త్వరగా కొనుగోలు చేసి తరలించేందుకు.. వారు పీఏసీఎస్ చైర్మన్, సీఈఓ, సెంటర్ ఇంచార్జి మల్లేశం, మహేందర్‌లతో కలిసి కీలక నిర్ణయం తీసుకున్నారు. ప్రస్తుతం కేంద్రంలో మొదటి బ్యాచ్ కింద బీహార్ హమాలీలు పని చేస్తుండగా, లోడింగ్ ప్రక్రియను మరింత త్వరితగతిన పూర్తి చేసేందుకు సర్పంచ్ చొరవతో లోకల్ చిత్రవేణిగూడెం గ్రామానికి చెందిన హమాలీలతో రెండో బ్యాచ్‌ను రంగంలోకి దించారు. రెండు బ్యాచ్‌లతో వడ్ల కొనుగోళ్లు, తరలింపును ముమ్మరం చేయడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఏ క్షణంలో వర్షం పడి పంట నష్టపోతామోనని రైతులు భయాందోళన చెందుతున్న తరుణంలో.. ఖినేనున్నానంటూఖి సర్పంచ్ అండగా నిలవడం అభినందనీయమని స్థానికులు కొనియాడుతున్నారు. అన్నదాతలకు నష్టం జరగకుండా ముందస్తుగా స్పందించి, అద్భుతమైన సమయస్ఫూర్తిని ప్రదర్శించిన సర్పంచ్ వినోదలక్ష్మణ్ పనితీరు ఇతర గ్రామాలకు ఆదర్శంగా నిలుస్తోందని మండల ప్రజలు ప్రశంసిస్తున్నారు.

## కాళేశ్వరంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రత్యేక పూజలు

**త్రివేణి సంగమంలో పుష్కర స్నానం ఆచరించిన ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి**

మహాదేవపూర్, జూన్ 1, ప్రభాతవార్త



సరస్వతి అంత్య పుష్కరాల ముగింపు సందర్భంగా రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సోమవారం కాళేశ్వరంలో పర్యటించారు. జగిత్యాల జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సంఘంబట్ల దినేష్‌తో కలిసి ఆయన త్రివేణి సంగమ తీరానికి చేరుకుని, సరస్వతి నదిలో సాంప్రదాయబద్ధంగా పుష్కర స్నానం ఆచరించారు. పూర్ణకుంభంతో ఘన స్వాగతం...పుణ్యస్నానాల అనంతరం మంత్రి లక్ష్మణ్ కుమార్ ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి వారి ఆలయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ ఈఓ మహేష్, అర్చకులు, అధికారులు మంత్రికి పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. స్వామివారి సన్నిధిలో మంత్రి ప్రత్యేక అభిషేక పూజలు నిర్వహించి, మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం శ్రీ శుభానంద దేవి అమ్మవారి ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక అర్చనలు చేశారు. దర్శనానంతరం ఆశీర్వచన మండపంలో వేద పండితులు మంత్రికి వేదాశీర్వచనం అందించగా.. ఆలయ ఈఓ మహేష్ స్వామివారి శేషవస్త్రంతో సన్మానించి, తీర్థప్రసాదాలు, జ్ఞాపికను అందజేశారు. రాష్ట్ర ప్రజలందరూ సుఖశాంతులు, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని కాళేశ్వర ముక్తేశ్వర స్వామిని, సరస్వతి అమ్మవారిని వేడుకున్నాను. అని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. గోదావరి పుష్కరాలకు ఘనంగా ఏర్పాట్లు....పూజల అనంతరం మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మీడియాతో మాట్లాడారు. రాబోయే గోదావరి పుష్కరాలను బాసర నుండి భద్రాచలం వరకు అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ప్రభుత్వం ఇప్పటి నుంచే అన్ని రకాల ఏర్పాట్లు చేస్తోందని ప్రకటించారు. ప్రస్తుత సరస్వతి పుష్కరాలను భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా విజయవంతంగా నిర్వహించినందుకు గానూ ముఖ్యమంత్రికి, ఐటీ అండ్ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వడదెబ్బతో పారిశుద్ధ్య కార్మికుడు మృతి

మల్హార్ రావు, జూన్ 1, ప్రభాతవార్త



మండల కేంద్రమైన తాడిచర్ల గ్రామపంచాయతీలో పారిశుద్ధ్య కార్మికుడు గా విధులు నిర్వహిస్తున్న గ్రామానికి చెందిన ఇందారపు చిన్న రాజయ్య అనే వ్యక్తి వడదెబ్బతో సోమవారం మృతి చెందాడు. గత కొన్ని సంవత్సరాలుగా తాడిచర్ల గ్రామపంచాయతీలో పారిశుద్ధ కార్మికునిగా విధులు నిర్వహిస్తున్న రాజయ్య రోజు మాదిరి గానే సోమవారం విధులు నిర్వహిస్తుండగా ఎండ తీవ్రత ఎక్కువగా ఉండడం వలన వడదెబ్బ తాకి మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలియజేశారు. దీంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

# మహిళల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

### ఇందిరమ్మ చీరల పంపిణీలో మున్సిపల్ చైర్మన్ లింబాద్రి

**మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త:** మహిళల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని మెట్ పల్లి మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని వాసవి గార్డెన్‌లో 18వ వార్డుకు సంబంధించిన ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ లింబాద్రి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం మహిళల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, అర్హులైన ప్రతి మహిళకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు తెలిపారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా మున్సిపాలిటీ పరిధిలో అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల అమలు నిరంతరం కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. చైర్మన్ చేతుల మీదుగా మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేయగా, మహిళలు ఆనందం వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి, మున్సిపల్ చైర్మన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో 18వ వార్డు కౌన్సిలర్ చెట్లపెల్లి మీనా-సుఖేందర్ గౌడ్, ఆర్‌పీ మహిళా సంఘాల అధ్యక్షులు, మహిళా సంఘాల సభ్యులు, స్థానిక మహిళలు పాల్గొన్నారు.



# టౌన్ ప్లానింగ్ అధికారుల అక్రమాలపై విచారణ పూర్తయ్యే వరకు బదిలీలు నిలిపివేయాలి

### : కలెక్టర్‌కు బీజేపీ నేతల ఫిర్యాదు



**మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త :** మెట్‌పల్లి మున్సిపాలిటీలో టౌన్ ప్లానింగ్ అధికారుల అవినీతి, అక్రమాలపై పూర్తి స్థాయి విచారణ నిర్వహించే వరకు వారి బదిలీలను నిలిపివేయాలని కోరుతూ బీజేపీ నాయకులు సోమవారం జగిత్యాల జిల్లా కలెక్టర్‌కు ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ, మెట్‌పల్లి మున్సిపాలిటీలో టౌన్ ప్లానింగ్ విభాగంలో జరుగుతున్న అవినీతి, అక్రమాలపై తమ వద్ద ఉన్న ఆధారాలతో జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఆరోపణలపై సమగ్ర విచారణ చేపట్టి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. విచారణ పూర్తికాకముందే సంబంధిత అధికారులను బదిలీ చేస్తే నిజాలు వెలుగులోకి వచ్చే అవకాశాలు దెబ్బతింటాయని, అందువల్ల విచారణ పూర్తయ్యే వరకు వారి బదిలీలను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ఈ ఫిర్యాదు కార్యక్రమంలో బీజేపీ మెట్‌పల్లి పట్టణ శాఖ అధ్యక్షుడు దొనికెల నవీన్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ధర్మపురి స్వరూప-వేణుగోపాల్, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ బొడ్ల ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# బర్దిపూర్ బాబా మాయాజాలం..?

### సంతానం కలిగిస్తానంటూ వసూళ్లు..! తావీజులు, పూజల పేరుతో అమాయకుల వలయం..? భక్తి ముసుగులో నమ్మకాల వ్యాపారం..?

**ఇబ్రహీంపట్నం,ప్రభాతవార్త :** ఇబ్రహీంపట్నం మండలం బర్దిపూర్ గ్రామంలో ఓ స్వయం ప్రకటిత భూతవైద్యుడి వ్యవహారం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. "నాకు దేవుడు వస్తాడు.. మీకు పట్టిన దయ్యం పోతుంది.. కుటుంబ సమస్యలు తీరుతాయి. అప్పులు బాధలు పోతాయి ముఖ్యంగా సంతానం కలుగుతుంది" అంటూ ప్రచారం చేస్తూ అమాయక ప్రజలను మోసం చేస్తున్నాడనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా సంతానం కోసం ఎదురుచూస్తున్న దంపతులు, అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నవారు, కుటుంబ ఇబ్బందుల్లో ఉన్నవారే ప్రధాన లక్ష్యంగా మారుతున్నారని స్థానికులు చెబుతున్నారు. వైద్యపరమైన సమస్యలకు శాస్త్రీయ పరిష్కారాల కంటే పూజలు, తాయెత్తులు, ప్రత్యేక కార్యక్రమాల వైపు ప్రజలను మళ్లిస్తున్నాడనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. సంతానం పేరుతో పూజలు. లక్షల్లో వసూళ్లు ? సంతానం కలుగుతుందని నమ్మించి పూజలు నిర్వహించడం, ప్రత్యేక తావీజులు ఇవ్వడం, వివిధ రకాల ఆధ్యాత్మిక కార్యక్రమాల పేరుతో భారీగా డబ్బులు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. "ఏడాది తిరగక ముందే సంతానం కలుగుతుంది" "కుటుంబ సమస్యలు తొలగిపోతాయి" "అదృష్టం మారి పోతుంది" వంటి మాటలతో భక్తుల్లో ఆశలు కల్పిస్తున్నారని స్థానికులు పేర్కొంటున్నారు. పేదలు, నిరుపేద కుటుంబాలు అప్పులు చేసి మరీ ఈ కార్యక్రమాలకు డబ్బులు ఖర్చు చేస్తున్న పరిస్థితులు కనిపిస్తున్నాయని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సమస్యలు పరిష్కారం కాకపోయినా, మరిన్ని పూజలు చేయాలని చెప్పి మళ్లీ మళ్లీ డబ్బులు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. పూనకాలు, తావీజులు, జంతుబలుల ప్రచారం ప్రతి శుక్రవారం ప్రత్యేక కార్యక్రమాల పేరుతో పెద్ద సంఖ్యలో ప్రజలు అక్కడికి చేరుకుంటున్నారని సమాచారం. కొందరికి పూనకాలు వస్తున్నట్లుగా చూపించడం, తావీజులు కట్టించడం, విభూతి ఇవ్వడం, ప్రత్యేక పూజలు నిర్వహించడం వంటి కార్యక్రమాలు జరుగుతున్నాయని స్థానికులు చెబుతున్నారు. కొన్నిచోట్ల జంతుబలులు కూడా జరుగుతున్నాయనే ప్రచారం సాగుతోంది. ఈ కార్యక్రమాలను చూసి ప్రభావితమవుతున్న అమాయక ప్రజలు తమ సమస్యలకు ఇవే పరిష్కారమని నమ్ముతున్నారని గ్రామ పెద్దలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. భక్తి పేరుతో మూఢనమ్మకాలు పెంపొందించే పరిస్థితులు నెలకొంటున్నాయనే అభిప్రాయాలు వ్యక్త మవుతున్నాయి. అనుచరుల నెట్‌వర్క్.. వీడీసీ మద్దతుపై చ ర్చఈ వ్యవహారంలో కొందరు అనుచరుల పాత్ర కూడా కీలకంగా ఉందని స్థానికులు ఆరోపిస్తున్నారు. కొత్తగా వచ్చే భక్తులను ప్రోత్సహించడం, బాబా వద్దకు తీసుకు రావడం, ఆయన మహిమలను ప్రచారం చేయడం వంటి బాధ్యతలను కొందరు అనుచరులు నిర్వహిస్తున్నారనే ప్రచారం ఉంది. ఇదిలా ఉండగా గ్రామాభివృద్ధి కమిటీ (వీడీసీ) సభ్యుల్లో కొందరు కూడా ఈ కార్యక్రమాలకు మద్దతు ఇస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. గ్రామంలో జరుగుతున్న ఈ వ్యవహారాలపై పూర్తి స్థాయి విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని స్థానికులు, సామాజిక కార్యకర్తలు డిమాండ్ చేస్తున్నారు. భక్తి వేరు, మూఢనమ్మకాలు వేరు అనే విషయాన్ని ప్రజలు గుర్తించాలని, సమస్యలకు శాస్త్రీయ, చట్టబద్ధ మార్గాలనే ఆశ్రయించాలని పలువురు సూచిస్తున్నారు.

# రిజిస్ట్రేషన్ లేకున్నా ఇంటి పేరు మార్పిడి





**మెట్‌పల్లి, ప్రభాతవార్త :** మండలంలోని వెల్లుల్ల గ్రామంలో జోగ కృష్ణ అనే వ్యక్తికి చెందిన ఇంటి నెం 7135/1గల ఇళ్ళు యజమాని నుండి మరో వ్యక్తికి రిజిస్ట్రేషన్ చేయకున్నా.. తనకు తెలియ కుండా మాన్యూవల్ గా రికార్డుల్లో పేరు మార్చిన సంఘటన పై బాధితుడు జిల్లా కేంద్రంలో ప్రజావాణి లో సోమవారం పిర్యాదు చేశారు.అలాగే మరో వ్యక్తికి ఇచ్చిన గ్రామ పంచాయతీ రసీదులో మాత్రం ఇంటి పన్ను,తదితర పన్నులు వసూలు చేసినట్లు పేర్కొని..ఇట్టి రసీదు కరెంటు మీటర్ కొరకు మాత్రమే అని రసీదు లో పేర్కొనడం గమనార్హం.

# మెటుపల్లి ఎంపిడివోగా రామకృష్ణ

**మెట్‌పల్లి,ప్రభాతవార్త:** మెటుపల్లి మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా కోరుట్ల ఎంపిడివో వోదెల రామకృష్ణ సో వ ౦ ఎా ౦ ం ౦ పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. సాధారణ బదిలీలలో భాగంగా మెట్ పల్లి మండల పరిషత్ అభివృద్ధి అధికారి సురేష్ సిద్దిపేట జిల్లా వర్గల్ మండలం కు బదిలీ పై వెళ్లగా.. రామకృష్ణ కు ఎంపిడివో గా ఉన్నతాధికారులు అదనపు భాద్యతలు అప్పగించారు.



# మెట్‌పల్లి వార్త



# 26వ వార్డులో ఇందిరమ్మ చీరల పంపిణీ

**మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త :**



మెట్‌పల్లి పట్టణంలోని 26వ వార్డులో కౌన్సిలర్ బొడ్ల రమేష్ ఆధ్వర్యంలో సోమవారం మహిళా సంఘాల సభ్యులకు, వార్డు ప్రజలకు ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ వైస్ చైర్మన్ ఓంకారి నవీన్, కాంగ్రెస్ నాయకుడు, ఆర్యవైశ్య పట్టణ అధ్యక్షుడు మైలారపు రాంబాబు లు హాజరై అర్హులైన మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం మహిళల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ పలు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సుంకేటి విజయ్, బొడ్ల గౌతం, బొడ్ల రాహుల్, మహిళా సంఘం అధ్యక్షురాలు కలాలి లత, ఆర్‌పీ ప్రశాంతి, కొట్టాల రవి, దొంతుల చిన్నరాజు, మహిళా సంఘాల సభ్యులు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# గోవును జాతీయ జంతువుగా ప్రకటించాలని ప్రజావాణిలో వినతి

**మెట్పల్లి అర్బన్,ప్రభాతవార్త:**



పట్టణనికి చెందిన ముస్లిం మైనారిటీలు సోమవారం మెట్పల్లి పట్టణంలోని ఆర్డీవో కార్యాలయంలో ఆర్డిఓ ను కలిసి ఆవును జాతీయ జంతువుగా ప్రకటించాలని మైనార్టీ సభ్యులు వినతి పత్రం అందజేశారు హిందూ, ముస్లిం లు సోదర భావంతో కలిసి ఉంటాము కనుక గోవ్యధ చేయడం వలన హిందువుల మనోభావాలు దెబ్బతింటున్నాయి కావున గోవు ను జాతీయ జంతువుగా తక్షణమే ప్రకటించి గౌవ్యధ చేయకుండా జీవో తీసుకురావాలని ఆర్డీవోను వినతి పత్రంలో కోరారు. ఇట్టి కార్యక్రమంలో జాకీర్ తో పాటు ముస్లిం నాయకులు మత పెద్దలు పాల్గొన్నారు.

# అదనపు స్థలం కొరకు ప్రజావాణిలో దరఖాస్తు

**.మెట్ పల్లి కల్చరల్,ప్రభాత వార్త:** మెట్ పల్లి కోర్టు ఆవరణలో ఉన్న ఎస్సారెస్పి భూమిని, కోర్టుకి అప్పగించాలని కోరుతూ బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఏలేటి రామ్ రెడ్డి సోమవారం ప్రజావాణి లో దరఖాస్తు చేసారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, కోర్టు లో అదనపు భవనాల నిర్మాణం కోసం అందుబాటులో ఉన్న 38 గుంటల ఎస్సైరెస్పి భూమిని కోర్టు కి అప్పగించాలని కోరుతూ, ఆర్డీవో కి విన్నవించినట్టు తెలిపారు. ఆయన వెంట ప్రధాన కార్యదర్శి నల్ల రాజేందర్, కోశాధికారి బిగుల్లా శంకర్, సాంస్కృతిక కార్యదర్శి కాజీపేట స్రవంతి, ఈసి మెంబర్ మాలేపు సంధ్యారాణి ఉన్నారు.



# మాదిగల ఆత్మగౌరవానికి ప్రతీకగా బాబు జగ్జీవన్ రామ్ భవనం కేటాయించాలి

## ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్‌కు ఎమ్మార్పీఎస్ వినతి



జగిత్యాల టౌన్,ప్రభాత వార్త..

జగిత్యాల జిల్లాలో అతిపెద్ద దళిత సామాజిక వర్గమైన మాదిగలకు ఇప్పటి వరకు ఆత్మగౌరవ సంఘ భవనం లేకపోవడం బాధాకరమని, మహనీయుడు బాబు జగ్జీవన్ రామ్ పేరుతో ఆత్మగౌరవ సంఘ భవనాన్ని కేటాయించాలని ఎమ్మార్పీఎస్ పట్టణ అధ్యక్షులు బొల్లారం దివాకర్ మాదిగ.ఆధ్వర్యంలో జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ కి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడుతూ, దేశానికి విశిష్ట సేవలు అందించిన తొలి దళిత ఉప ప్రధాని, కేంద్ర మంత్రి, హరిత విప్లవానికి మార్గదర్శకుడు, రక్షణ మంత్రిగా సేవలందించిన మహనీయుడు బాబు జగ్జీవన్ రామ్ పేరును జగిత్యాల జిల్లాలో చిరస్థాయిగా నిలిపేందుకు ఆత్మగౌరవ సంఘ భవనాన్ని ఏర్పాటు చేయాలని కోరారు.ఎస్సీ వర్గీకరణ సాధనలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో జరిగిన 30 సంవత్సరాల పోరాటం చారిత్రాత్మకమని, తెలంగాణ అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ బిల్లుకు అనుకూలంగా ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ ఓటు వేయడం పట్ల మాదిగ సమాజం తరఫున కృతజ్ఞతలు తెలిపారు.జగిత్యాల నియోజకవర్గంలో మాదిగ సమాజానికి అండగా నిలుస్తున్న ప్రజాప్రతినిధిగా పేరుగాంచిన డా. సంజయ్ కుమార్ బాబు జగ్జీవన్ రామ్ ఆత్మగౌరవ సంఘ భవనాన్ని కేటాయించి మాదిగ సమాజం గుండెల్లో చిరస్థాయిగా నిలవాలని నాయకులు విజ్ఞప్తి చేశారు. ఎమ్మార్పీఎస్ నాయకులకు సానుకూలంగా ఎమ్మెల్యే స్పందిస్తూ మంత్రి దృష్టికి తీసుకెళ్తానని న్యాయం జరిగేలాగా మహనీయులు .. బాబు జగ్జీవన్ రామ్ భవనాన్ని ఏర్పాటు చేసేలాగా చూస్తానని ఎమ్మార్పీఎస్ నాయకులు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు దుమాల గంగారాం మాదిగ, జిల్లా అధికార ప్రతినిధి బెజ్జంకి సతీష్ మాదిగ,జిల్లా ఉపాధ్యక్షులు బోనగిరి కిషన్ మాదిగ బొల్లె అనిల్ మాదిగ జిల్లా కార్యదర్శి సంగేపు ముత్తు మాదిఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు పడిగెల చంద్రయ్య మాదిగ దు మల గంగాధర్ మాదిమండల అధ్యక్షులు చెవుల మద్ది రమేష్ మాదిగ టౌన్ ఎం ఎస్ పి ఇన్చార్జ్ మారంపల్లి శంకర్ మాదిగ అంతర్గాం మాజీ సర్పంచ్ బోనగిరి నారాయణ రాజేష్ మాదిగ మల్లేశం మాది అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త

# రైతులకు జీలుగా విత్తనాలు పంపిణీ

## జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్

రాయికల్ ప్రభాతవార్త:



ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం ప్రోత్సాహనికి ప్రభుత్వం కృషి చేస్తుందని,చల్గల్ వాలంతరి వ్యవసాయ క్షేత్రానికి 2కోట్లు నిధులు ముఖ్యమంత్రి మంజూరు చేశారని అన్నారు.గతం లో హైదరాబాద్ నుండి ఉన్నత అధికారులు చల్గల్ వాలంతరి లో శిక్షణ పొందారు అని గుర్తుచేశారు ప్రధాన మంత్రి సైతం ప్రకృతి వ్యవసాయం ప్రోత్సాహనికి కృషి చేస్తున్నారు అని అన్నారు.రాష్ట్రంలో అత్యధిక వడ్ల సాగులో రెండవ స్థానంలో జగిత్యాల జిల్లా ఉంది.జగిత్యాల నియోజకవర్గం లో వందకోట్ల మొక్కజొన్న కొనుగోలు చేశాం.కేంద్రం మద్దతు ధర ప్రకటించి చేతులు దులుపుకుంటుంది వడ్లు మక్కలు కేంద్రం కొనుగోలు చేయాలని, కొనుగోలు చేయక రైస్ మిల్లులో ధాన్యం నిల్వలు ఉన్నాయని,రైతులకు ఇబ్బందిగా మారిందని అన్నారు. తెలంగాణ రాష్ట్రం 4వేల కోట్ల మక్కలు కొనుగోలు చేసిందని అన్నారు.రైతులు పచ్చిరొట్ట విత్తనాలు ఉపయోగించుకోవాలని ,పంట దిగుబడి పెంచుకోవాలని అన్నారు.పంట పొలాల్లో పంట వ్యర్థాలు కాల్చవద్దని భూ సారం దెబ్బతింటుంది అని అన్నారు.ఈ కార్యక్రమంలోనాయకులు తదితరులు పాల్గొన్నారు

# వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో "ఖేత్ బచావో అభియాన్" కార్యక్రమం

బీర్ పూర్ ప్రభాత వార్త.



జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండల పరిధిలోని ఇంద్రానగర్ గ్రామ పంచాయతీలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో "ఖేత్ బచావో అభియాన్" (సేవ్ ఫార్మ్) రైతు అవగాహన సదస్సు ఘనంగా ప్రారంభమైంది. జూన్ 1 నుండి జూన్ 30 వరకు మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో నిర్వహించ తలపెట్టిన ఈ అభియాన్ లో భాగంగా.. సోమవారం ఇంద్రానగర్ లో గ్రామ సర్పంచ్ అధ్యక్షతన, మండల వ్యవసాయ అధికారి ఎన్. తిరుపతి ఆధ్వర్యంలో రైతులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఏఓ. తిరుపతి గారు మాట్లాడుతూ.. రైతులు సాంప్రదాయ పద్ధతులను వీడి, ఆధునిక, సేంద్రీయ వ్యవసాయం వైపు అడుగులు వేయాలని కోరారు. ముఖ్యంగా భూసార పరీక్షల ఆధారంగానే ఎరువులను వాడాలని, యూరియా మరియు రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించి, సేంద్రీయ, బయో ఎరువుల వాడకాన్ని పెంచాలని రైతులకు సూచించారు.భూసారాన్ని పెంచే పద్ధతులు, రసాయనాల నియంత్రణ.ఒకే పంట వేయకుండా పంట మార్పిడి మరియు అంతర పంటల సాగు చేయడం.లాభదాయకమైన ఆయిల్ పామ్ సాగుపై మొగ్గు చూపడం: వరి కొయ్యలను తగులబెట్టకుండా, వాటిని భూమిలోనే కుళ్ళింపజేసి సేంద్రీయ ఎరువుగా మార్చే పద్ధతుల గురించి అవగాహన కల్పించారు. వ్యవసాయ శాఖ అధికారులు ఏఈఓ లు వడ్లూరి శిరీష, అయ్యోరి వినోద్ ఇంద్రానగర్ గ్రామ సర్పంచ్, పూదూరి శ్రీలత రాజకుమార్, వార్డు సభ్యులు, స్థానిక రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మోరపెల్లి వద్ద అదుపుతప్పిన తార్ వాహనం కారులో చిక్కుకుని యువకుడు మృతి

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల జిల్లాలో విషాదం చోటుచేసుకుంది. జగిత్యాల పట్టణం మహాలక్ష్మి ్మ నగర్ నివాసి దాసరి అరుణ్ ప్రకాష్ తన మహేంద్ర తార్ వాహనంలో స్నేహితులు అశ్విన్,నివేష్‌లతో కలిసి 2026 మే 31న రాత్రి ప్రయాణిస్తుండగా మోరపెల్లి గ్రామ శివారులో ఈ ఘోర ప్రమాదం సంభవించింది.అరుణ్ ప్రకాష్ వాహనాన్ని నడుపుతుండగా,నివేష్ ముందు సీటులో, అశ్విన్ వెనుక సీటులో కూర్చున్నారు.ఈ క్రమంలో వాహనం అదుపుతప్పి డ్రైవర్ నియంత్రణ కోల్పోవడంతో రోడ్డు పక్కన ఉన్న వ్యవసాయ బావిలోకి దూసుకెళ్లింది.ప్రమాదాన్ని గమనించిన స్థానిక గ్రామస్తులు వెంటనే స్పందించి,బావిలో పడ్డ అశ్విన్,నివేష్‌లను చాకచక్యంగా కాపాడారు.అయితే అరుణ్ ప్రకాష్‌ను కాపాడేందుకు చేసిన ప్రయత్నాలు ఫలించలేదు,అతను వాహనంతో సహా బావిలో లోతుగా మునిగిపోయాడు.సమాచారం అందుకున్న సహాయక సిబ్బంది ఘటనాస్థలికి చేరుకుని,క్రేన్ సహాయంతో సుదీర్ఘంగా శ్రమించి జూన్ 1వ తేదీ తెల్లవారుజామున అరుణ్ ప్రకాష్ మృతదేహాన్ని,వాహనాన్ని బావి నుండి బయటకు తీశారు.స్వల్ప గాయాలైన అశ్విన్, నివేష్‌లను చికిత్స నిమిత్తం జగిత్యాలలోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు.మృతుడి తండ్రి దాసరి మీనయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు జగిత్యాల రూరల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

## ఎంపీడీవోకు బీర్పూర్ మండల పంచాయతీ కార్మికుల వినతి పత్రం అందజేత

బీర్ పూర్ ప్రభాత వార్త.



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలంలో పంచాయతీ కార్మికుల హామీలను నెరవచ్చాలని మండల పంచాయతీ అధికారి భీమేష్ కు పంచాయతీ కార్మికుల ఆధ్వర్యంలో వేధిత్వం అన్న చేశారు.రాష్ట్రంలోని గ్రామ పంచాయతీ సిబ్బంది, మల్టీపర్పస్ వర్కర్ల దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలని పంచాయతీ కార్మిక సంఘాల నాయకులు ఎంపీడీవో ద్వారా ప్రభుత్వాన్ని కోరారు.గత ప్రభుత్వాలు తెచ్చిన జీవోల వల్ల సిబ్బందికి తీవ్ర అన్యాయం జరిగిందని, భద్రత లేకపోవడంతో ప్రమాదాల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.పర్మినెంట్ !! కనీస వేతనం ఎన్నికల మేనిఫెస్టో ప్రకారం సిబ్బందిని పర్మినెంట్ చేసి, 2వ పీఆర్సీలో గుర్తిస్తూ కనీస వేతనం రూ. 26, వేల ఇవ్వాలి.వేతనాలను నేరుగా గ్రీన్ ఛానల్ ద్వారా అకౌంట్లలో జమ చేయాలి.జీవో నెం.51 ని సవరించి, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలి. కారోబార్, బిల్ కలెక్టర్లకు స్పెషల్ స్టేటస్ ఇవ్వాలి. రిటైర్డ్ లేదా మరణించిన కార్మికుల స్థానంలో వారి కుటుంబ సభ్యులకు ఉద్యోగ అవకాశం కల్పించాలి.ప్రమాదవశాత్తు మరణించిన సిబ్బందికి రూ. 20 లక్షల నష్టపరిహారం, అందరికీ రూ. 10 లక్షల ఇన్సూరెన్స్, రిటైర్మెంట్ బెనిఫిట్స్ అమలు చేయాలి అది వారి డిమాండ్లను వినతి పతన రూపంలో మండల పంచాయతీ అధికారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ కార్మికులు బేతి లక్ష ్మణ్, ఉయ్యాల సంతోష్, పద్మ, లక్షి ్మ, అనురాధ, మరియు వివిధ గ్రామాలకు చెందిన మల్టీ పర్పస్ కార్మికులు పాల్గొన్నారు.

# గిన్నిస్ వరల్డ్ రికార్డు సాధించిన శ్రీ చైతన్య విద్యార్థి

జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త



జగిత్యాల పట్టణంలోని కృష్ణ నగర్ లో ఉన్న శ్రీ చైతన్య టెక్నో కర్కీయూలంలో పదవ తరగతి చదువుతున్న మెక్క ప్రతీక్ కాసియో వాయించడంలో గిన్నిస్ రికార్డు సాధించాడు.. ఆయన సాధించిన ఈ ఘనత పట్ల శ్రీ చైతన్య ఏజీఎం రాజు ప్రిన్సిపల్స్ కిరణ్ కుమార్, సారిక ఐపీఎల్ ఇంచార్జ్ కిరణ్ కుమార్, డీన్ నిరోషా తదితరులు ప్రతీక్ ను అభినందించారు.

# గ్రామస్తుల సౌకర్యార్థం బాడీ ఫ్రీజర్ అందజేత

రాయికల్ ప్రభాతవార్త:

మండలం లోని రామాజీపేట గ్రామానికి చెందిన విశ్రాంత గ్రామ కార్యదర్శి ఎనుగంటి రాములు యొక్క కుమారుడు ఎనుగంటి జగన్, వారి తాత నానమ్మల జ్ఞాపకార్థంగా "బాడీ ఫ్రీజర్" కొనుగోలు చేసి గ్రామస్తుల,ఇతర ప్రజల సౌకర్యార్థం సోమవారం మాజీ మంత్రి టీ.జీవన్ రెడ్డి,జిల్లా పరిషత్ మాజీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ చేతుల మీదుగా రామాజీపేట గ్రామ పంచాయతీ కార్యదర్శి కి,ఉప సర్పంచ్,వార్డు సభ్యులకు అందజేసారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి జీవన్ రెడ్డి,జిల్లా పరిషత్ మాజీ చైర్ పర్సన్ వసంత మాట్లాడుతూ ప్రజల సౌకర్యార్థం సేవ భావం తో ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని వారు అన్నారు.గ్రామాల్లో యువత సేవ కార్యక్రమాల్లో పాల్గొనాలని,మానవ సేవయే మాధవ సేవ అని వారు అన్నారు.ఈ కార్యక్రమం లో గ్రామ పంచాయతీ కార్యదర్శి బంధారపు మహేష్,ఉప సర్పంచ్ ఇద్దాం సుధీర్ రెడ్డి,దాత ఎనుగంటి రాములు, మాజీ సర్పంచ్ లు వాసరి రవి,దశమందం వెంకటేశ్వర్లు, మాజీ ఉపసర్పంచ్ జకిలేటి హరీష్ రావు,వార్డ్ సభ్యులు చిలివేరి జల,ఏనుగంటి లావణ్య,మర్రి కళ్యాణి,కంటే భూమేష్, తోట్లే విష్ణు గ్రామ నాయకులు కోలరాజు, అనుపురం సత్యం గౌడ్,దుగ్యాల రమాపతిరావు,యాచమననేని సంతోష్ రావు,లక్షి ్మపతి రావు,రాజేశ్వర్ రావు,ఏనుగంటి రవి,మండల నాయకులు బర్కాం మల్లేశం,ఎలిగేటి అనిల్ కుమార్, గోపి రాజారెడ్డి,మహిపాల్ రెడ్డి, నాగరాజు,రాకేష్ నాయక్, మహిళ సంఘాల సభ్యులు,గ్రామ యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# పత్తెం వసంతకు ఘన సన్మానం

**తిమ్మాపూర్, ప్రభాత వార్త :**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల్లో 99 రోజుల తెలంగాణ ప్రజాకళ లో భాగంగా ఆదివారం సాయంత్రం రవీంద్ర భారతిలో నిర్వహించిన మహిళా వారోత్సవ కవి సమ్మేళనంలో కరీంనగర్ కు చెందిన ప్రముఖ కవయిత్రి పత్నె వసంత ఆదివారం సాయంత్రం పాల్గొన్నారు. ఆకాశమే అవధిగా అన్న కవితను ఆమె రాష్ట్ర స్థాయి కవి సమ్మేళనంలో చదివి వినిపించి ప్రశంసలందుకున్నారు. తెలంగాణ ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కాల్వ సుజాత గుప్త, సాంస్కృతిక శాఖ సంచాలకులు డాక్టర్ ఏనుగు నరసింహారెడ్డి చేతుల మీదుగా ఆమె ప్రభుత్వ సత్కారాన్ని అందుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వ కవి సమ్మేళనంలో పాల్గొని సత్కారం పొందినందుకు పలువురు ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు.



# గ్రామ పంచాయతీ కార్మికుల కనీస వేతనం రూ. 26,000 చేయాలి

## -- సిఐటియూ ఆధ్వర్యంలో కార్మికుల ధర్నా

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:**

తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియూ) ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ కార్మికులు సోమవారం హుజురాబాద్ ఎంపీడీవో కార్యాలయం ఎదుట భారీ ధర్నా చేపట్టారు. ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న తమ సమస్యలను పరిష్కరించాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచి ఉద్యోగ భద్రత కల్పించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సిఐటియూ జిల్లా సహాయ కార్యదర్శి కొప్పుల శంకర్ మాట్లాడుతూ... గత ఎనిమిది ఏళ్లుగా ప్రభుత్వాలు కార్మికుల వేతనాలు పెంచకుండా తీవ్ర శ్రమ దోపిడికి గురిచేస్తున్నాయని మండిపడ్డారు. నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతున్న ప్రస్తుత తరుణంలో కేవలం రూ. 9,500 వేతనంతో కుటుంబాలను పోషించుకోవడం కార్మికులకు గగనంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. చాలీచాలని జీతాలతో కార్మికులు తీవ్ర అవస్థలు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.



కార్మికులందరికీ ఉద్యోగ భద్రత కల్పించి, కనీస వేతనం రూ. 26,000 అమలు చేయాలని, పంచాయతీ కార్మికులందరిని రెండో పీఆర్సీ పరిధిలోకి తీసుకురావాలని, మల్టీ పర్పస్ విధానాన్ని తక్షణమే రద్దు చేసి, కేటగిరీల వారీగానే పనులు కేటాయించాలని అన్నారు. విధి నిర్వహణలో ప్రమాదవశాత్తు కార్మికుడు మరణిస్తే రూ. 20 లక్షల బీమాను ప్రభుత్వమే అందించాలని, మరణించిన కార్మికుడి దహన సంస్కారాల నిమిత్తం కుటుంబానికి రూ. 30 వేల ఆర్థిక సాయం అందించాలని, ఆన్‌లైన్‌లో నమోదు కాని కార్మికుల పేర్లను వెంటనే నమోదు చేయాలని అన్నారు. కార్మికులందరికీ పీఎఫ్, ఈఎస్ఐ సదుపాయాలు కల్పించాలని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని, లేనిపక్షంలో దశలవారీగా ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు ఆకునూరి సుధాకర్, చొప్పదండి బిక్షపతి, శనిగరపు కొమురయ్య, ఇమ్మడి శ్రీకాంత్, మనక్క, మాదుగుల ఉమ, మిడిదొడ్డి శ్రీనివాస్, ఎల్లయ్య తదితర కార్మికులు పాల్గొన్నారు.

# అగ్ని వీర్ పరీక్షా ఫలితాల్లో శ్రీ చైతన్య విద్యార్థుల ప్రతిభ

**తిమ్మాపూర్, ప్రభాత వార్త :**

ఆదివారం విడుదలైన అగ్నివీర్ పరీక్షా ఫలితాల్లో శ్రీ చైతన్య డిఫెన్స్




అకాడమీలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు ఆర్మీ అగ్ని వీర్ కు ఎంపికయ్యారని శ్రీ చైతన్య విద్యా సంస్థల చైర్మన్ ముద్దసాని రమేష్ రెడ్డి తెలిపారు. ఎంపికైన విద్యార్థులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ కళాశాల నుండి ఇంతమంది విద్యార్థులు ఇండియన్ ఆర్మీ లోకి ఎంపిక కావటం సంతోషంగా ఉందన్నారు. ఈ విజయంలో డిఫెన్స్, స్పోర్ట్స్ ప్రిన్సిపాల్ పల్లె శ్యామ్ సుందర్ రెడ్డి,పీ. డి.మహిపాల్ రెడ్డి కోచ్ ల యొక్క పాత్ర అభినందనీయం అన్నారు. విద్యార్థులు కళాశాలకు, తల్లిదండ్రులకు, పుట్టిన గ్రామానికి మంచి పేరు తీసుకరావాలని అకాంక్షి ంచారు. క. ఇంత చిన్న వయస్సులో దేశానికి సేవా చేయటం రావటం విద్యార్థుల అదృష్టం అన్నారు.విద్యార్థులు ఉన్నత స్థానంలో ఉండాలని కోరారు. కార్యక్రమంలో జూనియర్ కళాశాల డీన్ జగన్మోహనరెడ్డి, ప్రిన్సపాల్ పల్లె శ్యామ్ సుందర్ రెడ్డి,వైస్ ప్రిన్సిపాల్ పీ. శ్రీనివాస్ ఏ జీ ఎం.శ్రీనివాస్, పీడీ. లెక్కల మహిపాల్ రెడ్డి, కోచ్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మాల కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి.

**మాల మహానాడు ( చెన్నయ్య ) సంఘం జిల్లా అధ్యక్షులు.**

**రుద్రబిట్ల తిలక్**

**తిమ్మాపూర్, ప్రభాత వార్త :**



రాష్ట్ర ప్రభుత్వం మాల కార్పొరేషన్ ను వెంటనే ఏర్పాటు చేయాలని మాల మహానాడు(చెన్నయ్య) సంఘం జిల్లా అధ్యక్షులు రుద్రబిట్ల తిలక్ రాజ్, ఎర్రల కవిత డిమాండ్ చేశారు. తిమ్మాపూర్ మండల కేంద్రంలో సోమవారం మీడియా సమావేశం ఏర్పాటు చేసి, మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి అన్ని కులాలకు కార్పొరేషన్ ఏర్పాటు చేస్తున్న తరుణంలో మాల కులానికి ప్రత్యేకంగా కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని కోరారు. అంతేకాకుండా ఎస్సీ రిజర్వేషన్ 15 నుంచి 20శాతానికి పెంచాలన్నారు. ఎస్సీ వర్గీకరణలో మాల, మాల ఉప కులాలకు తీరని నష్టం జరిగిందన్నారు. వర్గీకరణలో రోస్టర్ పద్ధతిని అనుసరించి మాలలకు సముచిత స్థానం కల్పించాలని కోరారు. కార్యక్రమం లో జిల్లా ప్రధాన కార్యదర్శి గొర్రె శ్రీనివాస్, మహిళా ప్రధాన కార్యదర్శి బూర రేణుక, పట్టణ ప్రధాన కార్యదర్శి గీస శ్రీనివాస్, జంగ అపర్ణ, నాయిని ప్రసాద్ పాల్గొన్నారు.

# కరీంనగర్ వార్త

# సదాశివ శర్మకు ఆచార్య రత్న పురస్కారం

**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:**

ప్రతి ఏటా విద్యారంగానికి ఉత్తమ సేవలందించి,విశేష కృషి చేసే వారికి




అందించే ఆచార్య రత్న పురస్కారంఈ విద్యా సంవత్సరానికి విశ్రాంత ప్రిన్సిపల్ సదాశివ శర్మకు లభించిందనీ,ఒక ప్రకటనలో సోమవారం పేర్కొన్నారు..ఆదివారం నెల్లూరులో జరిగిన అఖిల భారత బ్రాహ్మణ ఘోష సభలో అఖిల భారత బ్రాహ్మణ ఐక్య వేదిక జాతీయ అధ్యక్షుడు అవధానం సాయి కుమార్ చేతుల మీదుగా పురస్కారాన్ని అందుకున్నట్లు తెలిపారు. విద్యా రంగానికి అందించిన విశేష సేవలకు,విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చి దిద్దినందుకు పురస్కారాన్ని ప్రదానం చేసినట్లు వివరించారు. ఈ సందర్భంగా శర్మకు పలువురు విద్యావేత్తలు,మేధావులు అభినందనలు తెలియజేశారు.

# 3న సైకిల్ ర్యాలీ

**కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త:**

ప్రపంచ సైక్లింగ్ దినోత్సవం సందర్భంగా కరీంనగర్ జిల్లా సైక్లింగ్ అసోసియేషన్, ఏజె. పెడల్స్ సంయుక్తంగా నిర్వహించే సైక్లింగ్ ర్యాలీలో ఔత్సాహిక సైక్లిస్టులు, సైక్లింగ్ క్రీడాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ చైర్మన్ డా.వి. నరేందర్ రెడ్డి, అధ్యక్షుడు కెప్టెన్ డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డిలు, ఇతర బాధ్యులు ఒక ప్రకటనలో సోమవారం పేర్కొన్నారు. నగరంలోని వావిలాలపల్లి అల్ఫోర్స్ విద్యాసంస్థల కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన సైకిల్ ర్యాలీ పోస్టర్‌ను విడుదల చేశారు. జూన్ 03న ఉదయం 5:30 గంటలకు తెలంగాణ చౌక్ నుంచి ఎలగందల వరకు సైకిల్ ర్యాలీ నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ ర్యాలీలో పాల్గొని పూర్తి చేసిన సైక్లిస్టులకు ప్రశంసా పత్రాలు అందజేస్తామని పేర్కొన్నారు. ఆసక్తి కలిగిన అన్ని వయస్సుల వారు ఈ ర్యాలీలో వారు సైకిల్‌లతో పాల్గొన వచ్చని తెలిపారు. ప్రతి పౌరుడు నిత్యం విధిగా సైక్లింగ్ చేయడంతో వ్యక్తిగత ఆరోగ్యం కలుగుతుందని, పర్యావరణ పరిరక్షణ కూడా జరుగుతుందని తెలిపారు.సైక్లింగ్‌ను ప్రతి ఒక్కరు తమ దినచర్యలో భాగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఆసక్తి ఉన్నవారు ఈనెల 3న ఉదయం 5:30 గంటలకు తెలంగాణ చౌరస్తా వద్ద సైకిళ్ళతో హాజరు కావాలని కోరారు.



# కమలాపూర్‌లో గ్రామ పంచాయతీ కార్మికుల ధర్నా

**కమలాపూర్: ప్రభాతవార్త.**

కమలాపూర్ మండల కేంద్రంలో సోమవారం సీఐటీయూ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ కార్మికులంతా ఏకమై ఎంపీడీవో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఇటీవల ప్రభుత్వం కార్మికుల వేతనాల పెంపుపై విడుదల చేసిన జీవోను ప్రస్తావిస్తూ, అందులో గ్రామ పంచాయతీ కార్మికులకు తీవ్ర అన్యాయం జరిగిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి గతంలో ఇచ్చిన హామీలకు భిన్నంగా, పెరిగిన వేతనాల అమలుపై ఎలాంటి స్పష్టత లేకుండా జీవో విడుదల చేశారని, ఏ కేటగిరీ కార్మికులకు ఎంత పెంచారనే విషయాన్ని కూడా అందులో పేర్కొనలేదని నాయకులు మండిపడ్డారు.గ్రామాల పారిశుధ్యం కోసం రేయింబవళ్లు కష్టపడుతున్న తమను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని కార్మికులు వాపోయారు. కార్మికులపై అదనపు పనిభారం మోపే మల్టీపర్పస్ విధానాన్ని తక్షణమే రద్దు చేయాలని, కార్మికుల హక్కులకు భంగం కలిగించే జీవో 51ను వెంటనే ఉపసంహరించుకోవాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం కనీస వేతనాలను అమలు చేసి, గ్రీన్ ఛానల్ ద్వారా ప్రతి నెలా ఒకటో తేదీన తమ ఖాతాల్లో జీతాలు జమ చేయాలని కోరారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు చెత్త సేకరణ, మురుగు కాల్వల శుభ్రత, దోమల నివారణ మందు పిచికారీ వంటి అనేక పనులు చేస్తున్న తమకు ఉద్యోగ భద్రత లేదని, పీఎఫ్, ఈఎస్ఐ వంటి కనీస సౌకర్యాలు కూడా అమలు కావడం లేదని కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. తమ న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించకపోతే భవిష్యత్తులో జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని సీఐటీయూ నాయకులు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అనంతరం తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఎంపీడీవోకు అందజేశారు. ఈ ధర్నాలో మండలంలోని వివిధ గ్రామాల పంచాయతీ కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన సుడా చైర్మన్

**కరీంనగర్ కార్పొరేషన్, ప్రభాతవార్త**

:కిసాన్ నగర్ 29 వ డివిజన్ లో సిసి రోడ్డు పనులకు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. సుడా రెండేళ్ల ప్రగతి పక్షోత్సవాలలో భాగంగా స్థానిక ప్రజల కోరిక మేరకు 15 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణం చేపట్టామని నరేందర్ రెడ్డి అన్నారు .అంతర్గత రోడ్లు గుంతలమయమై, ప్రజలు ఇబ్బంది పడుతున్న రోడ్లను మొదటి ప్రాధాన్యతగా తీసుకుని అభివృద్ధి చేస్తున్నామని , రెండేళ్లలో అనేక రోడ్లను అభివృద్ధి చేశామని, రాబోయే రోజుల్లో ఇంకా అవసరమైన చోట తప్పకుండా అభివృద్ధి పనులు చేపడుతామని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ ఏఈ సతీష్,సోమిడి వేణు ప్రసాద్, కాంపెల్లి కీర్తి కుమార్,కుర్ర పోచయ్య, తోట అంజయ్య,మంద మహేష్, మేరాజ్,అశోక్,సురేష్ తదితరులు పాల్గొన్నారు.



## మృతురాలి కుటుంబానికి బియ్యం అందజేసిన సర్పంచ్.

**వీణవంక, ప్రభాత వార్త:**

వీణవంక మండలము లస్మక్కపల్లి గ్రామానికి చెందిన లోకిని బొందవ్వ



గత 10 రోజుల క్రితం అనారోగ్యం తో మృతిచెందగా ,సోమవారం సమాచారమందుకొన్న గ్రామ సర్పంచ్,సర్పంచుల ఫోరం అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి మృతి గల కారణాలను తెలుసుకొని ప్రగాఢ సానుభూతి నీ తెలిపారు.అనంతరం ఆయన మృతురాలి కుటుంబ సభ్యులకు 2500 విలువ గల బియ్యం అందజేశా రు.

## నూతన గృహ ప్రవేశాన్ని ప్రారంభించిన సర్పంచ్.

**వీణవంక, ప్రభాత వార్త:**

వీణవంక మండలము ఇప్పలపల్లి గ్రామానికి చెందిన ఎలవేని నిర్మల



కుమార్ దంపతులు ఇందిరమ్మ ఇంటి నిర్మాణం పూర్తి కావడం తో సోమవారం ముహూర్తముతో గ్రామ సర్పంచ్ మెతుకు కో మాల్ రెడ్డి,ఫిషరీస్ మండల కాంగ్రెస్ చైర్మన్ ఎలవేని సదయ్యా లు ముఖ్య అతిథిగా హాజరై గృహ లబ్ది దారులతో కలిసి ప్రారంభించారు.అనంతరం లబ్ది దారులను శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ ఎలవేని సంధ్య రమేష్ తో పాటు ఇందిరమ్మ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.......మల్లన్నపల్లి లో గృహ ప్రవేశం...మల్లన్న పల్లి గ్రామ సర్పంచ్ కలకొండ సరోజన మధుకర్ రెడ్డి లు ఇందిర మ్మ గృహ ప్రవేశాన్ని ప్రారంభించారు.

## హుజురాబాద్‌లో ఘనంగా ఇందిరమ్మ ఇల్లు ప్రారంభోత్సవం

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇల్లు పథకంలో భాగంగా, హుజురాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 13వ వార్డులో లబ్ధిదారుల గృహప్రవేశ కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. మున్సిపల్ చైర్ పర్సన్ రొంటాల సుహాసిని, స్థానిక 13వ వార్డు కౌన్సిలర్ సందమల్ల పుణ్యబాబు ముఖ్య అతిథులుగా హాజరై, లబ్ధిదారురాలు కొలుగూరి సునీత రవి కుమార్ నూతన ఇందిరమ్మ ఇల్లును రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు సోమవారం రాష్ట్రవ్యాప్తంగా ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవాలు జరుగుతున్న నేపథ్యంలో హుజురాబాద్‌లో లబ్ధిదారుల చేత సాంప్రదాయబద్ధంగా గృహప్రవేశం చేయించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కిషన్, మున్సిపల్ మేనేజర్ భూపాల్ రెడ్డి, హౌసింగ్ ఏఈ రోజా, కాంగ్రెస్ పార్టీ నాయకులు జంగా అనిల్, కొలుగూరి సమ్మయ్య, కొయ్యడ రాజేష్, మహేందర్, కుక్కమూడి మొగిలి తదితరులు పాల్గొన్నారు.



## నీటి సమస్య ఉన్న వార్డులలో ట్యాంకర్ల ద్వారా నీరు సరఫరా చేస్తాం.....

**జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్...**

**జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;**

జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని ఏ వార్డులలో నీటి సమస్య ఉన్న



ట్యాంకర్ల ద్వారా నీరు స్వరపరా చేస్తామని జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) అన్నారు.జమ్మికుంట పట్నణలో నీటి ఎద్దడికి ఇంటి ఇంటికి ట్యాంకర్ తో నీటి సరఫరా చేస్తున్న వార్డులో మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ తిరిగి నీరు సరఫరా చేస్తున్న తీరును పరిశీలించారు.జమ్మికుంట పట్టణ పరిధిలోని పలు వార్డులలో నల్ల నీళ్ల కొరతతో ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని తెలుసుకున్న మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ 30వ వార్డులో ట్యాంకర్ తో నీటి సరఫరా చేస్తున్న సమయంలో దగ్గరుండి వార్డు ప్రజలకు నీరు సరఫరా చేశారు.

## ఓటర్ వెరిఫికేషన్ ఎస్.ఐ.ఆర్ పై కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు ద్వంద్వ వైఖరి..

**జమ్మికుంట/ హుజూరాబాద్, ప్రభాతవార్త:**

గత 20 సంవత్సరాలుగా చనిపోయిన, డబుల్ ఓట్లు, వివిధ జిల్లాలో ఉన్న ఓట్లు మార్పు కోసమే ఎస్.ఐ.ఆర్ ఉందని, క్షేత్రస్థాయిలో బిజెపి కార్యకర్తలు దగ్గర ఉండి ఓటర్ నమోదు కార్యక్రమం చేపట్టాలని జిల్లా బీజేపీ నాయకులు ఆకుల రాజేందర్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. భారతదేశంలో రాజ్యాంగ బద్ధంగా ఇప్పటివరకు 11 సార్ల ఎస్.ఐ.ఆర్ ని నిర్వహించిందని, ఇది 12వ సారీ అని ఇప్పుడేం కొత్తగా బిజెపి ప్రభుత్వం నిర్వహిస్తలేదని ఆకుల రాజేందర్ అన్నారు. ఈ ఎస్.ఐ.ఆర్ బిజెపికి సంబంధం లేదని, కేంద్ర ఎన్నికల కమిషనర్ నిర్వహిస్తుందని అలాంటి కార్యక్రమాన్ని వ్యతిరేకించడం వారి కాంగ్రెస్, బిఆర్ఎస్ అవినీతి ఎక్కడ బయటపడుతుందని ఆ పార్టీలు అనవసరంగా రాద్దాంతం చేస్తున్నాయన్నారు. డబుల్ ఓట్లు, చనిపోయిన వారి ఓట్లు ప్రతి పోలింగ్ బూతులో 50 నుండి 100 ఓట్ల వరకు ఉన్నాయని, వాటిని మారిస్తే తప్పేమిటని, 2012 ఓటు వేసిన వారి ప్రతిపాదికంగా నమోదు ప్రక్రియని (మ్యాపింగ్ ద్వారా) ఇంటింటికి నిర్వహిస్తారన్నారు. బిజెపి, కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు చెందిన అందరూ నాయకులు వారి, వారి వార్డులలో ఉన్నారని వారికి కూడా ఓట్ల సవరణ చేయాలని ఉన్నప్పటికీ నాయకత్వం మాత్రమే దీనిని వ్యతిరేకిస్తుందని ఆయన అన్నారు. ఓటర్ వెరిఫికేషన్ పై కాంగ్రెస్, బిఆర్ఎస్ ద్వంద వైఖరి అవలంభిస్తున్నారు.

## గూడూరులో ఓం సాయి తాపీ సంఘం నూతన కమిటీ అధ్యక్షుడిగా గుడెల్లి రాజు ఏకగ్రీవం..

**కమలాపూర్: ప్రభాతవార్త.**

కమలాపూర్: మండలంలోని గూడూరు గ్రామంలో ఓం సాయి తాపీ సంఘం నూతన కమిటీ సోమవారం ఏకగ్రీవంగా ఎన్నికైంది. గ్రామ పెద్దలు, సంఘ సభ్యుల సమక్షంలో జరిగిన సమావేశంలో అందరి ఆమోదంతో కొత్త కార్యవర్గాన్ని ఎంపిక చేశారు.సంఘ అధ్యక్షుడిగా గుడెల్లి రాజు, ఉపాధ్యక్షుడిగా పాక భరత్, ప్రధాన కార్యదర్శిగా శిర సాంబయ్య, సహాయ కార్యదర్శిగా బండి వెంకటేష్, కోశాధికారిగా మామిడిశెట్టి వేణుగోపాల్ బాధ్యతలు స్వీకరించారు. ఉప్పుల రవి, కుమ్మరి సాంబయ్య, ఉప్పుల తిరుపతి, గాలిబ్ రాజు, గాజుల భద్రయ్యలను సలహాదారులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు గుడెల్లి రాజు మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి అధ్యక్షుడిగా ఎన్నుకున్న ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. కుల వృత్తిని కాపాడుకోవడంతో పాటు సంఘ సభ్యులందరి సంక్షేమమే తమ ప్రధాన ధ్యేయమని ఆయన స్పష్టం చేశారు.



అందరినీ కలుపుకొని, సంఘాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని, ప్రభుత్వ పథకాలు ప్రతి కార్మికుడికి అందేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. “ఐకమత్యమే మన బలం“ అని పేర్కొన్న ఆయన, సంఘం బలోపేతానికి సభ్యుల సహకారం ఎంతో అవసరమని కోరారు. నూతన కార్యవర్గానికి గ్రామస్తులు, సంఘ పెద్దలు శుభాకాంక్షలు తెలిపారు.

# హుజూరాబాద్ వార్త

## డాగ్ స్క్వాడ్ తో పోలీసుల విస్తృత తనిఖీలు.....

**మారకద్రవ్యాలు వినియోగం, రవాణా చేస్తే కఠిన చర్యలు...**

**జమ్మికుంట సీఐ సుధగాని రామకృష్ణ గౌడ్...**

**జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;**

మారకద్రవ్యాలు వినియోగించిన రవాణా చేసిన చట్ట ప్రకారం కఠిన చర్యలు తప్పవని జమ్మికుంట సీఐ సుధగాని రామకృష్ణ గౌడ్ హెచ్చరించారు.కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం ఆదేశాల మేరకు



జమ్మికుంట రైల్వే స్టేషన్‌లో పోలీసు అధికారులు ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు.పట్టణ సీఐ రామకృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో ఎస్ఐ రవి, పోలీసు సిబ్బంది, డాగ్ స్క్వాడ్ బృందం సహాయంతో రైల్వే స్టేషన్ ప్రాంగణం, ప్లాట్ ఫారాలు, ప్రయాణికుల సామాన్లను క్షుణ్ణంగా పరిశీలించారు.ఈ సందర్భంగా సీఐ రామకృష్ణ గౌడ్ మాట్లాడుతూ గంజాయి, ఇతర మత్తు పదార్థాల అక్రమ రవాణాను అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు తెలిపారు.రైల్వే మార్గాల ద్వారా మాదక ద్రవ్యాల రవాణా జరిగే అవకాశాల నేపథ్యంలో అనుమానాస్పద వ్యక్తులు, వస్తువులపై నిఘా ఉంచినట్లు తెలిపారు. మత్తు పదార్థాల వినియోగం యువత భవిష్యత్తును నాశనం చేస్తుందని, గంజాయి, డ్రగ్స్ వంటి మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని సూచించారు. ఎవరైనా మత్తు పదార్థాల విక్రయం లేదా రవాణాకు పాల్పడుతున్నట్లు సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు.ప్రజల సహకారంతోనే మాదక ద్రవ్యాల నిర్మూలన సాధ్యమవుతుందని, ఇటువంటి తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని తెలిపారు.

## వంగపల్లిలో మృతుల కుటుంబాలను ప్రమర్శించిన సర్పంచ్ నకీర్త రాజు.

**కమలాపూర్: ప్రభాత వార్త.**

వంగపల్లి గ్రామంలో ఇటీవల మరణించిన మూడు కుటుంబాలను సోమవారం సర్పంచ్ నకిర్త రాజు పరామర్శించారు. మృతులకు నివాళులర్పించడంతో పాటు, బాధిత కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు ఒక్కొక్కరికి 75 కిలోల బియ్యాన్ని అందజేశారు. గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన నంద కొమురయ్య, పోడేటి లసుమమ్మ, అంకిళ్ల రాజేష్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పి ప్రగాఢ సానుభూతి తెలిపిన సర్పంచ్, ఒక్కో కుటుంబానికి 75 కిలోల బియ్యాన్ని అందజేసి తనవంతు సాయం చేశారు. గ్రామంలో ఎవరికి కష్టం వచ్చినా తాను ముందుంటానని, సుఖదుఃఖాల్లో గ్రామస్తులకు తోడుగా నిలుస్తానని ఈ సందర్భంగా సర్పంచ్ నకిర్త రాజు పేర్కొన్నారు. ప్రభుత్వం నుంచి రావాల్సిన సహాయాన్ని కూడా బాధిత కుటుంబాలకు త్వరగా అందేలా కృషి చేస్తానని తెలిపారు. ఈ పరామర్శ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ, వివిధ కుల సంఘాల పెద్దలు, వార్డు సభ్యులు, గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు.



# సైబర్ నేరాలు, మాదకద్రవ్యాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

పెద్దపల్లి రూరల్, ప్రభాతవార్త:



సైబర్ నేరాలు, మాదకద్రవ్యాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి అని పెద్దపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్ తెలిపారు. సోమవారం పెద్దపల్లి మండలంలోని పెద్దబొంకూర్ గ్రామంలో పెద్దపల్లి రూరల్ ఎసఐ మల్లేష్ ఆధ్వర్యంలో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పెద్దపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్ హాజరై గ్రామస్థులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ఆస్తి సంబంధిత నేరాలు, సైబర్ మోసాలు, మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావాలు, శాంతిభద్రతల పరిరక్షణలో ప్రజల బాధ్యతలపై అవగాహన కల్పించారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, తెలియని వ్యక్తుల ఫోన్ కాల్స్, సందేశాలు, లింకులను నమ్మి వ్యక్తిగత, బ్యాంకు వివరాలను పంచుకోవద్దని సూచించారు. యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, అనుమానాస్పద కార్యకలాపాల గురించి వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. గ్రామాల్లో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజలు పోలీసులకు సహకరించాలని సూచించారు. కార్యక్రమం అనంతరం వాహనాల తనిఖీలు నిర్వహించగా సరైన పత్రాలు లేని 6 ఆటోలు, 34 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. వాహనదారులు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్, రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్, బీమా పత్రం తదితర పత్రాలను వెంట ఉంచుకోవాలని పోలీసులు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎసఐలు, సర్కిల్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# పొగాకు ఉత్పత్తుల వాడకంతో క్యాన్సర్, గుండె జబ్బుల ప్రమాదం

పెద్దపల్లి, ప్రభాతవార్త:



పొగాకు ఉత్పత్తుల వాడకంతో క్యాన్సర్, గుండె జబ్బుల ప్రమాదం అని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె ప్రమోద్ కుమార్ తెలిపారు. సోమవారం పెద్దపల్లి జిల్లా ఆసుపత్రి ఆవరణ నుండి తెలంగాణతల్లి విగ్రహము చౌరస్తా వరకు ప్రపంచ పొగాకు వ్యతిరేక దినం పురస్కరించుకొని పొగాకు ఉత్పత్తుల వినియోగం, పొగ పీల్చడం వల్ల కలిగే దుష్ప్రభావాల గురించి అవగాహన ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మాట్లాడుతూ పొగాకు ఉత్పత్తుల వినియోగం, పొగ పీల్చడం వల్ల క్యాన్సర్, గుండెకు సంబంధించిన, ఊపిరితిత్తుల వ్యాధులు వస్తాయని చెప్పారు. ఇది ఒక ప్రధాన ప్రమాద కారకంగా ఉందని వివరించారు. పొగాకు వాడకం వల్ల కలిగే దుష్ప్రభావాల గురించి అవగాహన కల్పించడానికి, పొగాకు నియంత్రణ చర్యలను బలోపేతం చేయడానికి ప్రతి సంవత్సరం మే 31వ తేదీని ప్రపంచవ్యాప్తంగా ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవంగా పాటిస్తారని అన్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ 2026 ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం ఇతివృత్తం "ఆకర్షనను బహిర్గతం చేయడం: నికోటిన్, పొగాకు వ్యసనాన్ని ఎదుర్కోవడం" అని ప్రకటించిందని పేర్కొన్నారు. కోప్టా చట్టం 2003 కింద అమలు చర్యల్లో భాగంగా బహిరంగ ప్రదేశాలు, బస్ స్టేషన్లు, రైల్వే స్టేషన్లు, విద్యా సంస్థలు మొదలైన చోట్ల పొగ తాగితే 200 నుండి 10000 వరకు జరిమానా వేయబడుతుందని హెచ్చరించారు. కావున యువత పొగాకు వినియోగానికి, పొగ పీల్చడానికి దూరంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్సీడీ ప్రోగ్రాం అధికారి డాక్టర్ రాజమౌళి, ఐఆర్సీఎస్ అధ్యక్షులు రాజగోపాల్, ఐఆర్సీఎస్ కార్యవర్గ సభ్యులు వి శ్రీనివాస్, వైద్యాధికారులు డాక్టర్ శ్రవణ్, డాక్టర్ రామకృష్ణ, డాక్టర్ స్వాతి, డాక్టర్ సౌమ్య, ప్రోగ్రాం కోఆర్డినేటర్లు టి రాజేష్, మధుసూదన్, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే కఠిన చర్యలు

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే కఠిన చర్యలు ఉంటాయని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా హెచ్చరించారు. సోమవారం రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మంచిర్యాల, పెద్దపల్లి జోన్లలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడంపై అమల్లో ఉన్న నిషేధాజ్ఞలను కొనసాగిస్తున్నట్లు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ సాధారణ పౌరులు, ముఖ్యంగా మహిళలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. రహదారులపై మద్యం సేవించి కొందరు వ్యక్తులు అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని, అసభ్య పదజాలంతో ప్రవర్తించడం వల్ల ప్రజలకు తీవ్ర అసౌకర్యం కలుగుతోందని పేర్కొన్నారు. ప్రజల భద్రత దృష్ట్యా ఈ నిషేధాజ్ఞలు 01062026 నుండి 01072026 వరకు అమల్లో ఉంటాయని, పరిస్థితులను బట్టి కాలపరిమితిని పొడిగించే అవకాశం ఉందని తెలిపారు. నిబంధనలను ఉల్లంఘించిన వారిపై భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్) సెక్షన్ 223, హైదరాబాద్ నగర పోలీస్ చట్టం ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే శబ్ద కాలుష్యాన్ని నివారించేందుకు భారీ శబ్దంతో కూడిన డీజే సౌండ్స్, అనుమతి లేని డ్రోన్ల వినియోగంపై కూడా నిషేధాన్ని పొడిగించామన్నారు. మైక్ సెట్ అవసరమైతే సంబంధిత డివిజన్ ఏసీపీ అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. సిటీ పోలీస్ యాక్ట్ ప్రకారం కమిషనరేట్ పరిధిలో ఎలాంటి ధర్నాలు, ర్యాలీలు, రాస్తారోకోలు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని, బంద్ల పేరిట బలవంతంగా సంస్థలను మూసివేయించే వారిపై కఠిన చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసు శాఖకు అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని పోలీస్ కమిషనర్ కోరారు.

# ముఖ్యమంత్రి ఓవర్సీస్ పథకం కోసం 30లోగా దరఖాస్తు చేసుకోవాలి

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

ముఖ్యమంత్రి ఓవర్సీస్ పథకం క్రింద స్కాలర్ షిప్/ఆర్థిక సహాయం కొరకు అర్హత కలిగిన మైనార్టీస్ విద్యార్థులు జూన్ 30లోగా ఆన్ లైన్ లో దరఖాస్తు చేసి, జూలై 31లోపు ఆన్ లైన్ దరఖాస్తులను జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి కార్యాలయంలో సమర్పించాలని జిల్లా మైనార్టీస్ సంక్షేమ అధికారి పి.నరేష్ కుమార్ నాయుడు సోమవారం తెలిపారు. పెద్దపల్లి జిల్లాలోని మైనారిటీ (ముస్లింలు, క్రిస్టియన్, సిక్కు, బౌద్ధ, జైన్ మరియు పార్శీ) విద్యార్థులకు ముఖ్యమంత్రి ఓవర్సీస్ పథకం క్రింద స్కాలర్ షిప్/ఆర్థిక సహాయం కొరకు, డిగ్రీ మరియు ఇంజనీరింగ్ లో 60 శాతం మార్కులు ఉండి పోస్టు గ్రాడ్యుయేట్ చేయుటకు మరియు పి.జి. లో 60 శాతం మార్కులు వచ్చి డాక్టరేట్ చదువుటకు 2026 జనవరి 1 నుండి జూన్ 30, 2026 వరకు విదేశీ యూనివర్సిటీలలో అడ్మిషన్ పొందిన మైనార్టీ విద్యార్థులు ఆన్ లైన్ లో నమోదు చేసుకోవాలని తెలిపారు. దరఖాస్తుదారుని కుటుంబ సంవత్సర ఆదాయం 5 లక్షల రూపాయల లోపు ఉండాలని, అమెరికా, యూకే, ఆస్ట్రేలియా, కెనడా, సింగపూర్, ఫ్రాన్స్, జర్మనీ, జపాన్, న్యూజిలాండ్, దక్షిణ కొరియా దేశాలలోని యూనివర్సిటీలలో అడ్మిషన్ పొంది ఉండాలని, మిగతా అర్హత వివరాలకు వెబ్సైట్ చూడాలని సూచించారు. అర్హత కలిగిన మైనార్టీ విద్యార్థులు జూన్ 30, 2026 సాయంత్రం 5:00 గంటల లోపు వెబ్సైట్ లో దరఖాస్తు చేసుకొని, సంబంధిత ఒరిజినల్ సర్టిఫికెట్లతో పాటు మూడు జతల జిరాక్స్ ప్రతులను జూలై 31, 2026 సాయంత్రం 5:00 గంటల లోపు జిల్లా మైనారిటీస్ సంక్షేమ శాఖ, పెద్దపల్లి కార్యాలయంలో సమర్పించాలని కోరారు. ?ఎంపికైన విద్యార్థులకు 20 లక్షల రూపాయల ఉపకార వేతనము/ఆర్థిక సహాయం రెండు విడతలలో మరియు 60 వేల రూపాయల వరకు విమాన చార్జీలు చెల్లించబడతాయని, ఈ అవకాశాన్ని అర్హులైన విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా మైనార్టీస్ సంక్షేమ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# పెద్దపల్లి వార్త

## మాజీ సర్పంచుల ముందస్తు అరెస్ట్

జూలపల్లి, ప్రభాతవార్త:

మాజీ సర్పంచుల పెండింగ్ లో ఉన్న బిల్స్ ను వెంటనే విడుదల చేయాలని సోమవారం హైదరాబాదులో ముఖ్యమంత్రి కార్యాలయాన్ని ముట్టడి కార్యక్రమానికి వెళ్లనివ్వకుండా అక్రమంగా ముందస్తు పోలీసులతో అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా నాయకులు కూసుకుంట్ల రవీందర్ రెడ్డి మాట్లాడుతూ ఈ కాంగ్రెస్ ప్రభుత్వం మాజీ సర్పంచులు చేసిన అభివృద్ధి పనులకు సంబంధించిన పెండింగ్ బిల్స్ వెంటనే విడుదల చేసి సర్పంచులను ఆదుకోవాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు కంకణాల జ్యోతిబస్, ఈర్ల మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్లతో పేద కుటుంబాల్లో ఆనందం.

సుల్తానాబాద్, ప్రభాతవార్త:



పేదల సొంతింటి కలను సాకారం చేయడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని తెలంగాణ ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు అన్నారు. సుల్తానాబాద్ మండలం భూపతిపూర్ గ్రామంలో నిర్మాణాలు పూర్తిచేసుకున్న ఇందిరమ్మ ఇళ్లను సోమవారం ఆయన అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో ఇండ్ల మంజూరులో పేదలు ఇబ్బందులు ఎదుర్కొన్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాట ఇచ్చి చేతల్లో చూపిస్తున్నదని అన్నారు. ఇంటి నిర్మాణానికి లబ్ధిదారులకు రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందజేస్తున్నామని, త్వరలోనే రెండో దశ ఇందిరమ్మ ఇళ్ల మంజూరు చేపట్టనున్నట్లు వెల్లడించారు. అసంపూర్తిగా ఉన్న ఇళ్ల నిర్మాణాలకు కూడా అవకాశం కల్పిస్తున్నామని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను సమాంతరంగా అమలు చేస్తూ ప్రజల సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్, వివిధ గ్రామాల సర్పంచులు, వార్డు సభ్యులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, హౌసింగ్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత



పెద్దపల్లి, ప్రభాతవార్త:

పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని జిల్లా రెవెన్యూ అధికారి రాజేశ్వరి తెలిపారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా, తెలంగాణ అటవీ శాఖ ఆధ్వర్యంలో జూన్ 1 నుండి జూన్ 12 వరకు నిర్వహించనున్న పర్యావరణ వారోత్సవాలను సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ ఆవరణలో ఆమె మొక్క నాటి అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి మాట్లాడుతూ.. రాబోయే 12 రోజుల పాటు జిల్లా అంతటా పర్యావరణంపై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని వెల్లడించారు. ఇందులో భాగంగానే అటవీశాఖ ఆధ్వర్యంలో రాంపల్లి, ఏ క్లాస్పూర్ గ్రామాలలో ప్రజలకు ప్రత్యేక పర్యావరణ అవగాహన సదస్సులను ఏర్పాటు చేశామన్నారు. ఈ సదస్సుల ద్వారా అగ్ని ప్రమాదాల వల్ల జరిగే నష్టాలను, పర్యావరణ సమతుల్యతను కాపాడుకోవాల్సిన ఆవశ్యకతను ప్రజలకు వివరించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి బి. ప్రకాష్, అటవీ శాఖ అధికారులు ఈ. సతీష్ కుమార్, వినయ్ నాయక్, దేవదాస్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలోనే అత్యధిక మక్కల కొనుగోళ్ళు

**చొప్పదండి కేంద్రానికే పెద్దపీట**
**50 వేల క్వింటాళ్ల మొక్కజొన్న కొనుగోలుతో సరికొత్త రికార్డు**
**రైతుల సంక్షేమం కోసమే నా కృషి: ఎమ్మెల్యే డా. మేడిపల్లి సత్యం**
**రైతు బాంధవుడు మా ఎమ్మెల్యే: మార్కెట్ చైర్మన్ కొత్తూరి మహేష్**



చొప్పదండి,ప్రభాతవార్త:

కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చొప్పదండి ఎమ్మెల్యే డా. మేడిపల్లి సత్యం రైతన్నల కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారని, రైతుల కష్టం తీర్చడమే ధ్యేయంగా ప్రత్యేక శ్రద్ధతో పనిచేస్తున్నారని, ఆయన చొరవతో చొప్పదండి వ్యవసాయ మార్కెట్ రాష్ట్రంలోనే అత్యధిక మక్కల కొనుగోలు కేంద్రంగా నిలిచిందని వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కొత్తూరి మహేష్ కొనియాడారు. రాష్ట్రం మొత్తం మీద మూడు కేంద్రాలకు మాత్రమే అనుమతి ఉంటే, చొప్పదండి కేంద్రానికి ప్రత్యేకంగా అనుమతి ఇప్పించి తాను ఇచ్చిన హామీని నిలబెట్టుకున్న ఎమ్మెల్యే డా. మేడిపల్లి సత్యం నిబద్ధతకు రైతులు సాక్ష్యం. నియోజకవర్గంలోని ప్రతి గింజా ప్రభుత్వమే కొనుగోలు చేసేలా రాత్రింబవళ్లు అధికారులతో సమీక్షలు నిర్వహిస్తూ, రైతులకు ఒక్క పైసా కూడా నష్టం రాకూడదని ఎమ్మెల్యే ప్రత్యేక దృష్టి సారించారని చైర్మన్ తెలిపారు. రైతుల అభ్యర్థన మేరకు మక్కల కొనుగోలు కేంద్రాన్ని వారం రోజులలో ఏర్పాటు చేస్తాను అని ఇచ్చిన హామీని, కేవలం 24 గంటల్లోనే అమలు చేసి చూపారు. పంట అమ్ముకోవడానికి రైతులు ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో, రాత్రికి రాత్రే ప్రభుత్వ పెద్దలతో మాట్లాడి అనుమతులు సాధించడం ఆయనకు రైతులపై ఉన్న ప్రత్యేక ప్రేమకు నిదర్శనమని పేర్కొన్నారు.కరీంనగర్ జిల్లాలో ఏకైక మక్కల కొనుగోలు కేంద్రాన్ని చొప్పదండి వ్యవసాయ మార్కెట్‌కు కేటాయించడం,రైతుల పట్ల ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అంకితభావాన్ని, చిత్తశుద్ధిని చాటిచెబుతోంది. ఇప్పటికే చొప్పదండి మార్కెట్‌లో 50,000 క్వింటాళ్ల మొక్కజొన్న ధాన్యం కొనుగోలు చేసి రికార్డు సృష్టించారు. చొప్పదండి వ్యవసాయ మార్కెట్ నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాల రైతన్నలకు మొక్కజొన్న అమ్ముకోవడానికి అధిక మద్దతు ధర కల్పించారు. మొక్కజొన్న రైతులకు క్వింటాల్‌కు రూ.2400 మద్దతు ధరతో చొప్పదండి, రామడుగు, గంగాధర మండలాల రైతులకు ఎంతో లాభం చేకూరింది. పెద్ద ఎత్తున మక్కలు కొనుగోలుతో లారీల కొరత ఉండడంతో ఎమ్మెల్యే స్వయంగా పై అధికారులతో మాట్లాడి, వర్షం వస్తే రైతుల పంట తడిసిపోతుందనే ఆవేదనతో పంట నిల్వ ఉంచుకోవడానికి రెండు గోదాములను యుద్ధప్రాతిపదికన ఏర్పాటుచేసి నిజమైన రైతు బాంధవుడిగా నిలిచారు. రోజూ ఉదయం నుంచి రాత్రి వరకు కొనుగోళ్లను పర్యవేక్షిస్తూ, రైతులతో మమేకమవుతూ, వారి సమస్యలను అక్కడికక్కడే పరిష్కరిస్తున్న ఏకైక ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అని రైతులు కొనియాడుతున్నారు. దళారుల బెడద లేకుండా, తూకంలో మోసం జరగకుండా ప్రత్యేక చర్యలు తీసుకుని రైతుకు పూర్తి న్యాయం చేకూరుస్తున్నారని హర్షం వ్యక్తం చేశారు. రైతులకోసం ఎల్లప్పుడూ అండగా ఉంటాను. రైతుల సంక్షేమమే నా ప్రధాన లక్ష్యం. చొప్పదండి నియోజకవర్గ రైతుల కళ్లలో ఆనందం చూడటమే నా తపన. రైతు కుటుంబంలో పుట్టిన బిడ్డగా రైతు కష్టం నాకు తెలుసు“ అని ఎమ్మెల్యే డా. మేడిపల్లి సత్యం ఈ సందర్భంగా పేర్కొన్నట్లు మార్కెట్ చైర్మన్ తెలిపారు. ఇచ్చిన మాట నిలబెట్టుకునే నాయకుడిగా, రైతుల కష్టం తీర్చే దేవుడిగా ఎమ్మెల్యే సత్యం నిలిచారని నియోజకవర్గ రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

---

# చొప్పదండి వార్త



## వైవిధ్యీకరణలో ఆయిల్ పామ్ పంటలు సాగుచేయాలి

**మండల వ్యవసాయ అధికారి మమత**

చొప్పదండి,ప్రభాతవార్త:



చొప్పదండి మండలంలోని కొలిమికుంట గ్రామంలో సోమవారం గ్రామ సర్పంచ్ చొక్కాల తిరుపతి అధ్యక్షతన నిగ్రాని సమితి దర్తీ మాటా బచావో అభియాన్ సమావేశము నిర్వహించారు. సమావేశంలో భాగంగా మండల వ్యవసాయ అధికారిని మమత రైతులకు పలు సూచనలు చేయడం జరిగినది. రైతులు వరి కొయ్య కాలు, మొక్కజొన్న , ఇతర పంట అవశేషాలు కాల్చకుండా భూమిలోనే కలియదున్నాలని తెలిపారు. ఒకవేళ కాల్చితే పర్యావరణ కాలుష్యము, నేల కాలుష్యం, నేల సారం క్షీణించి పంట ఎదుగుదల, పంట దిగుబడి తగ్గిపోతుంది. నేలలోని మిత్ర జీవులు వానపాములు చనిపోవటం వలన నేల గుల్లబారటం తగ్గుతుంది అని వివరించారు. ఒకవేళ పంట అవశేషాలు కాల్చితే జరిమానా విధించటం జరుగుతుందని తెలిపారు. వానాకాలం సమాయత్తం గురించి విత్తన ఎంపిక, విత్తన శుద్ధి , లైసెన్స్ డీలర్ వద్దనే విత్తనాలు కొనుగోలు చేసి రసీదు పొందాలని తెలిపారు. వరి సన్నరకాల గూర్చి వివరించారు. పంట వైవిధ్యకరణలో ఆయిల్ పామ్ పంట సాగు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో భాగంగా గ్రామ సర్పంచ్ చొక్కల తిరుపతి, గ్రామ సెక్రటరీ, వార్డ్ సభ్యులు, నిగ్రాని సమితి మెంబెర్స్, ఎ ఇ ఒ రమ్య జోష్న, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## జూన్ 2న రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలి

**చొప్పదండి మాజీ ఎమ్మెల్యే రవిశంకర్**

చొప్పదండి, ప్రభాతవార్త:



పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ ఆదేశాల మేరకు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవమును పురస్కరించుకొని వేడుకలను ఘనంగా నిర్వహించాలని చొప్పదండి నియోజకవర్గ పార్టీ శ్రేణులకు నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ ఎంఎల్ఏ సుంకే రవిశంకర్ పిలుపునిచ్చారు.గ్రామ గ్రామాన రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలి. పార్టీ నాయకులు, కార్యకర్తలు, శ్రేణులంతా పాల్గొనాలని, ప్రజలతో కలిసి అవతరణ వేడుకలు ఘనంగా జరపాలి. 14 ఏళ్ల అలుపెరగని పోరాటంతో, ఉద్యమ రథసారథి కేసీఆర్ సారథ్యంలో సాధించిన తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించాలని చొప్పదండి నియోజకవర్గ పార్టీ ఇంచార్జ్ మాజీ ఎంఎల్ఏ సుంకే రవిశంకర్ కోరారు..

---

## పోతారంలో వరి కొయ్యలు కాల్చకూడదని రైతుల ప్రతిజ్ఞ

మల్యాల/ ప్రభాతవార్త



మండలంలోని పోతారంలో సోమవారం రైతు నేల రక్షణ పై వ్యవసాయ అధికారుల ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు, ఈ సందర్భంగా పొలాల్లో వరి కోయలు ఇతర అవశేషాలు కాల్చితే 5000 నుండి 20 వేల వరకు జరిమానా విధించే హక్కు గ్రామపంచాయతీకి ఉంటుందని రైతులు అవగాహన చెందాలన్నారు, ఈ సందర్భంగా అధికారులు సమక్షంలో ఇకముందు తాము వరి కొయ్యకాళ్ల కాల్చమని కూడా రైతులు సామూహికంగా ప్రతిజ్ఞ చేశారు, ప్రతి రైతు సేంద్రియ ఎరువులతో కూరగాయలు పండించాలని ప్రభుత్వం ప్రకటించిన రైతులను పొందాలని వానాకాలంలో సన్న రకాలను సాగు చేయాలని సూచించారు, అంతేకాకుండా అధిక లాభాలు వచ్చే ఆయిల్ ఫామ్ పంటల సాగుపై రైతుల దృష్టి సారించాలన్నారు, కార్యక్రమంలో వ్యవసాయ అధికారి చంద్ర దీపక్, మాజీ జెడ్పిటిసి రామ్ మోహన్ రావు, ఏ ఈ ఓ శ్రీనివాస్ సింగిల్ విండో చైర్మన్ సాగర్ రావు, పంచాయతీ కార్యదర్శి వేణు గోపాల్ రైతుల పాల్గొన్నారు

## బదిలీపై వెళ్లిన ఏ ఈ ఓ కు సన్మానం.

రామడుగు,ప్రభాతవార్త :



మండలంలోని వెదిరా గ్రామ ఏ ఈ ఓ గా పనిచేసిన సంపత్ బదిలీపై వెళ్లడంతో సోమవారం నాడు వెదిర గ్రామ శ్రీ వినాయక రెడ్డి సంఘం ఆధ్వర్యంలో, సంఘ భవనంలో శాలువాతో సత్కరించి, మెమెంటో అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏ ఈ ఓ గా సంపత్ అందజేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వంచ సుదర్శన్ రెడ్డి, సంఘం గౌరవ అధ్యక్షులు శ్రీనివాసరెడ్డి, అధ్యక్ష కార్యదర్శులు వంచ రాజిరెడ్డి, రాళ్ల బండి సంతోష రెడ్డి సభ్యులు వంగల భూమిరెడ్డి, వంగల తిరుపతిరెడ్డి, కోతి శ్రీనివాసరెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, కిషన్ రెడ్డి, హనుమంత రెడ్డి, రవీందర్ రెడ్డి, వంచ మధు రెడ్డి లతోపాటుగా ఇతరులు పాల్గొన్నారు.

## మద్దుట్లలో 12200 క్వింటాళ్ల ధాన్యం కొనుగోళ్ళు

మల్యాల/ ప్రభాతవార్త



మల్యాల మండలంలోని మద్దతుల గ్రామంలో నూక పల్లి సింగిల్ విండో ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో ద్వారా రైతుల నుండి 12200 క్వింటాళ్ల వరి ధాన్యాన్ని కొనుగోలు పూర్తయినట్లు మద్దుట్ల గ్రామ సర్పంచ్ సంకుర్తి తిరుపతి అన్నారు, సోమవారం ఆయన కొనుగోలు కేంద్రం సందర్శించి గ్రామంలో రైతుల ధాన్యం కొనుగోళ్ళపై ఆరా తీశారు,ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రం ద్వారా సేకరించిన ధాన్యాన్ని 42 లారీల ద్వారా రైస్ మిల్లులకు తరలించడం జరిగిందన్నారు, రైతుల సహకారంతో కొనుగోళ్ల ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేసినట్లు వివరించారు, కార్యక్రమంలో ఉప సర్పంచ్ రాజు గ్రామ పరిపాలన అధికారి శంకర్ పాల్గొన్నారు,

## మాజీ మంత్రి రాజశేఖ గౌడ్ పరామర్శించిన మాజీ మున్సిపల్ చైర్మన్ జి ఆర్ దేశాయి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



మాజీ మంత్రి గోడిశెల రాజేశం గౌడ్ కి ఇటీవల మోకాలి మార్పిడి శస్త్రచికిత్స జరిగిన నేపథ్యంలో, హైదరాబాద్‌లోని వారి నివాసంలో జగిత్యాల పట్టణ మాజీ మున్సిపల్ చైర్మన్ జి.ఆర్. దేశాయి మర్యాదపూర్వకంగా కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా జి.ఆర్. దేశాయి రాజేశం గౌడ్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, వారు త్వరగా పూర్తిస్థాయిలో కోలుకుని మళ్లీ ప్రజాసేవలో చురుకుగా పాల్గొనాలని ఆకాంక్షించారు. మాజీ మంత్రి గోడిశెల రాజేశం గౌడ్ ఆత్మీయ పరామర్శకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు

## కొండగట్టు అంజన్నను దర్శించుకున్న సినీ నటుడు సంజోష్

మల్యాల /ప్రభాతవార్త



ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారిని సోమవారం సినీ నటుడు సంజోష్ దర్శించుకుని స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు జరిగిన అనంతరం, మొక్కులు చెల్లించుకున్నారు, ఈ సందర్భంగా ఆలయ ఉప ప్రధాన అర్చకులు చిన్న రాము ముఖ్య అర్చక పవన్ వేదొక్త ఆశీర్వచనాలు అందజేసే శేష వస్త్రం కప్పి లడ్డు ప్రసాదాన్ని అందించారు, ఆలయ సూపరిండెంట్ ఉపాధ్యాయుల చంద్రశేఖర్ టెంపుల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ ఏఎస్ఐ చిలుక శ్రీనివాస్ పాల్గొన్నారు,

## వీవోఏల సమ్మెకు బీఆర్ఎస్ నాయకుల మద్దతు

చందుర్తి / ప్రభాతవార్తవీవోఏల కు

ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, అలాగే కనీస వేతనం కల్పించి అన్ని విధాల ప్రభుత్వం ఆదుకోవాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. గత 15 రోజులుగా మండుటెండలో దీక్షలు నిర్వహిస్తున్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే వీవోఏల సమస్యలను పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. కాంగ్రెస్ 420 హామీలలో వివో ఏ లకు ఉద్యోగ భద్రత ఉందన్నారు, కనీస వేతనం 20,000 ఇవ్వాలని, సెర్ప్ ఉద్యోగ గుర్తించి హెచ్ఆర్ పాలసీ వర్తింపజేయాలి అర్హులైన వారికి పదోన్నతి కల్పించాలి, వీఏఓ లకు సాధారణ ఆరోగ్య భీమా సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో కేడీసీసీ



డైరెక్టర్ జలం కిషన్ రావు, సింగిల్ విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్ సర్పంచుల ఫోరం అధ్యక్షులు మరాఠీ మల్లిక్ మాజీ ఎంపీపీ చిలుక పెంటయ్య, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ దప్పుల అశోక్, సర్పంచ్ కపిల శంకర్ నాయకులు ఈర్ల పల్లి రాజు, బైరగొని రమేష్, దుమ్ము అంజయ్య, బత్తుల కమలాకర్, ప్రసాద్, రమేష్ రావు, ఆకుల ఎల్లయ్య, కమలాకర్ రావు, రవీందర్ రెడ్డి, పోతరాజు నగేష్, గడ్డం శ్రీనివాస్ రెడ్డి, కిషన్ బొజ్జ తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## జీతాల్లో కోత విధించడం కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనం

- బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ చెన్నమనేని వికాస్

వేములవాడ, ప్రభాతవార్త:

ఉద్యోగులకు హెల్త్ కార్డులు అందించకుండానే, ఆసుపత్రుల జాబితా ప్రకటించకుండానే జీతాల్లో 1.5శాతం కోత విధించడం కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ చెన్నమనేని వికాస్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉద్యోగులకు క్యాష్‌లెస్ వైద్యం అందిస్తామని ప్రభుత్వం చెబుతున్నప్పటికీ, ఏ ఆసుపత్రుల్లో, ఏ చికిత్సలకు, ఎలాంటి నిబంధనలతో సేవలు అందుతాయనే అంశాలపై స్పష్టత లేదని, హెల్త్ కేర్ ట్రస్ట్ ఏర్పాటు కాకముందే, పూర్తి విధి విధానాలు ప్రకటించక ముందే ఉద్యోగుల జీతాల నుంచి కోతలు ప్రారంభించడం దారుణమన్నారు. ఉద్యోగులకు క్యాష్‌లెస్ వైద్యం అందిస్తామని ప్రభుత్వం చెబుతున్నప్పటికీ ఏ ఆసుపత్రుల్లో, ఏ చికిత్సలకు సేవలు అందుతాయనే విషయంపై స్పష్టత లేదన్నారు. ఉద్యోగుల అభిప్రాయం తీసుకోకుండా, ఉద్యోగ సంఘాలతో సంప్రదింపులు జరపకుండా జీతాల్లో కోతలు విధించడం కాంగ్రెస్ ప్రభుత్వం నిరంకుశ వైఖరికి నిదర్శనమన్నారు. ఉద్యోగ సంఘాలతో చర్చలు జరపకుండా ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకోవడం సరైన విధానం కాదన్నారు. హెల్త్ స్కీమ్‌పై పూర్తి వివరాలు, ఆసుపత్రుల జాబితా, చికిత్స ప్యాకేజీలు, అర్హతలపై ప్రభుత్వం వెంటనే శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

## రైతులకు ఇబ్బంది లేకుండా ధాన్యం కొనుగోలు పూర్తి చేయాలి

తిరుమలగిరి జూన్ 1 (ప్రభత వార్త)

రైతు పండించిన పంటకు ప్రభుత్వం మద్దతు ధర ప్రకటిస్తూ..సన్న రకం ధాన్యానికి 500 బోనస్ ఇస్తూ ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ప్రభుత్వం రైతుల నుంచి మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు చేస్తున్నామని రాష్ట్ర పౌర సరఫరాల,భారీ నీటి పారుదల శాఖ మంత్రి నల్లమాద ఉత్తంకుమార్ రెడ్డి అన్నారు సోమవారం తుంగతుర్తి నియోజకవర్గం లోని సూర్యాపేట జిల్లా తిరుమలగిరి మండలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. అనంతరం తాసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ.. తరుగు పేరుతో రైతులను పీడించవద్దని, మిల్లర్లు క్వింటాకు రెండు కిలోల చొప్పున తరుగు తీయడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తూ.. అలాంటి అక్రమాలకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. రాష్ట్రంలో గింజ లేకుండా పూర్తిస్థాయిలో కొనుగోలు పారదర్శకంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. అనంతరం తిరుమలగిరి తహశీల్దార్ కార్యాలయంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియపై జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ మాట్లాడుతూ సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా 354 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా అదనపు సాంకేతిక పరికరాలు అందుబాటులో ఉంచి ధాన్యం కొనుగోలు ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా 71 మిల్లులకు ధాన్యం కొనుగోలు కేంద్రాలకు అనుసంధానం చేసి ధాన్యాన్ని తరలించినట్లు, అదేవిధంగా 22 మిల్లులకు అదనంగా ధాన్యం సేకరించేందుకు ఆదేశించినట్లు తెలిపారు. మంత్రి ఉత్తమ కుమార్ మాట్లాడుతూ బీహార్, బెంగాల్ రాష్ట్రాలకు చెందిన కూలీలు అక్కడి రాష్ట్రాల్లో ఎన్నికల నేపథ్యంలో కూలీల కొరత కారణంగా సకాలంలో ఎగుమతులు దిగుమతులు కాక కొంతమేరకు జాప్యం జరిగిందన్నారు. గత ప్రభుత్వ హయాంలో కంటే మెరుగుగా తెలంగాణ రాష్ట్రంలో 2023లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినా కానుండి ప్రతి పంట సీజన్లో.. అత్యధికంగా ధాన్యం కొనుగోలు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందన్నారు. అక్కడక్కడ కొన్నిచోట్ల తేలికపాటి అకాల వర్షాలకు తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వ మద్దతు ధరతో కొనుగోలు చేశామని, ఆయన తెలిపారు తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటివరకు 85 75 కేంద్రాలు ఏర్పాటు చేశామని తెలంగాణ రాష్ట్రంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కు కూడా ఇన్ని కేంద్రాలు ఏర్పాటు చేయలేదని ఆయన అన్నారు కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజలకు న్యాయం చేసే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందన్నారు ఇప్పటివరకు రాష్ట్రంలో

## ఐఐటీ జేఈఈ అడ్వాన్స్‌2026లో జయ జూనియర్ కళాశాల విజయభేరి.21

మంది విద్యార్థులకు ఐఐటీ సీట్లకు అర్హత.














. సూర్యాపేట, జూన్ 1 (ప్రభత వార్త)

: ప్రతిష్ఠాత్మక ఐఐటీ జేఈఈ అడ్వాన్స్ 2026 పరీక్షలో జయ జూనియర్ కళాశాల విద్యార్థులు జాతీయ స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. అఖిల భారత స్థాయిలో 155, 278, 298, 490 ర్యాంకులతో పాటు 1000 లోపు 7 మంది, 5000 లోపు 16 మంది విద్యార్థులు ర్యాంకులు సాధించారని కళాశాల కరస్పాండెంట్ జయ వేణుగోపాల్ తెలిపారు. మొత్తం 21 మంది విద్యార్థులు ఐఐటీల్లో ప్రవేశాలకు అర్హత సాధించే ర్యాంకులు పొందినట్లు వెల్లడించారు.అఖిల భారత స్థాయి ర్యాంకులు సాధించిన విద్యార్థుల్లో ఎన్. అవినాష్ 155వ ర్యాంకు, డి. రూపశ్రీ 278వ ర్యాంకు, జి. లిఖిత 298వ ర్యాంకు, జి. మహేష్ 490వ ర్యాంకు, ఆర్. మేఘరాజ్ 551వ ర్యాంకు, లూసీ ఫ్రెన్సీ 848వ ర్యాంకు, బి. భవిత 938వ ర్యాంకు, ఎం. రితిన్ శెట్టి 1005వ ర్యాంకు, డి. రామ్‌చరణ్ తేజ్ 1615వ ర్యాంకు, పి. సాత్విక్ కుమార్ 1758వ ర్యాంకు, ఎస్.కె. నేహ 2421వ ర్యాంకు, ఎన్. హరిని 2538వ ర్యాంకు, ఎం.డి. ముస్కాన్ 2691వ ర్యాంకు, జి. శ్రీనిక 2941వ ర్యాంకు, బి. శాలిని 2946వ ర్యాంకు, జి. రంజిత్ కుమార్ 4434వ ర్యాంకు, ఎం. హర్షిత 5987వ ర్యాంకు, వి. గౌతమ్ కుమార్ 6421వ ర్యాంకు, ఎన్. సిద్ధార్థ్ 7655వ ర్యాంకు, జి. లాస్య 7657వ ర్యాంకు, సి.హెచ్. శివకుమార్ 9240వ ర్యాంకు సాధించి కళాశాలకు కీర్తి తీసుకొచ్చారు.ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులను, వారికి మార్గనిర్దేశం చేసిన అధ్యాపక బృందాన్ని కరస్పాండెంట్ జయ వేణుగోపాల్, డైరెక్టర్లు బింగి జ్యోతి, జెల్లా పద్మ అభినందించారు. విద్యార్థుల కృషి, అధ్యాపకుల నిబద్ధత, తల్లిదండ్రుల సహకారంతో ఈ ఫలితాలు సాధ్యమయ్యాయని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ఇదే స్థాయిలో ప్రతిభ కనబరిచి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని విద్యార్థులకు ఆకాంక్షలు తెలిపారు.

# వేములవాడ వార్త

## పరుగు పందెంలో రాష్ట్రస్థాయికి ఎంపిక

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:



మండలంలోని మరిమడ్ల గ్రామానికి చెందిన వసువునూరి శ్రీకాంత్ అనే విద్యార్థి జిల్లాలో నిర్వహించిన 12వ మెన్ అండ్ ఉమెన్ సబ్ జూనియర్ అథ్లెటిక్స్ పోటీలలో భాగంగా అండర్18 విభాగంలో 100 మీటర్ల పరుగు పందెంలో సత్తాచాటాడు. పరుగు పందెంలో జిల్లాలో ప్రథమ స్థానంలో నిలిచి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా శ్రీకాంత్‌కు సర్పంచ్ కోల స్వాతి, జడ్పీహెచ్ఎస్ పాఠశాల హెచ్ఎం మోడెం శ్రీనివాస్, బీజెపి నాయకుడు కుమ్మరి దిలీప్, ఉపాధ్యాయులు సతీష్ అభినందించారు.

## వివోఏల నిరసన దీక్షకు మహిళా సంఘాల అధ్యక్షుల సంఘీభావం

.ప్రభాత వార్త కోనరావుపేట



న్యాయమైన డిమాండ్ల సాధన కోసం కోనరావుపేట మండలంలోని వివోఏలు చేపట్టిన నిరవధిక సమ్మెకు మండలంలోని మహిళా సంఘాల ప్రతినిధుల నుంచి పూర్తిస్థాయిలో మద్దతు లభిస్తోంది. మండల కేంద్రంలో వివోఏలు చేపట్టిన సమ్మె శిబిరానికి సోమవారం మండలంలోని 21 గ్రామాలకు చెందిన 41 మహిళా సంఘాల అధ్యక్షులు తరలివచ్చి వారికి సంఘీభావం ప్రకటించారు. వివోఏల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, వారిని గుర్తించి ఆదుకోవాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు.ఈ నిరసన కార్యక్రమంలో అన్ని గ్రామాల అధ్యక్షులు, పాల్గొన్నారు.

## అధిక వేగంతో కారు బోల్తా

స్వల్ప గాయాలతో బయటపడ్డ ప్రయాణికులు

ప్రభాత వార్త కోనరావుపేట



కోనరావుపేట మండల కేంద్రంలోని కాలేజీ సమీపంలో సోమవారం కారు అదుపుతప్పి బోల్తా పడిన ఘటన చోటుచేసుకుంది. నరసింహులపల్లె గ్రామానికి చెందిన వ్యక్తులు ప్రయాణిస్తున్న కారు అకస్మాత్తుగా అదుపుతప్పి రోడ్డు కింద ఉన్న పొలంలో పల్టీ కొట్టింది.డ్రైవర్ అజాగ్రత్తతో పాటు అధిక వేగమే ప్రమాదానికి కారణమై ఉండవచ్చని స్థానికులు తెలిపారు. ప్రమాద సమయంలో కారులో ఉన్నవారు స్వల్ప గాయాలతో బయటపడగా, స్థానికులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు.ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలు ఇంకా తెలియరాలేదు. ఘటనపై మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

## విద్యుత్ ప్రమాదాలు జరుగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు

మంథని ప్రభాతవార్త:



మంథని మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డులో విద్యుత్ ప్రమాదాలు నివారించేందుకు మంథని మున్సిపల్ చైర్మన్ ఓద్నాల శ్రీనివాస్ పరిశీలించారు. మున్సిపల్ కమిషనర్ మనోహర్ తో కలిసి పాత విద్యుత్ పరికరాలు, శిథిలావస్థలో ఉన్న ఇనుప స్తంభాలు, ఇళ్లపై నుంచి వెళ్తున్న విద్యుత్ తీగలు, ప్రజలకు ఇబ్బందికరంగా ఉన్న ట్రాన్స్‌ఫార్మర్లను తొలగించి సురక్షిత ప్రాంతాల్లో కొత్తగా ఏర్పాటు చేసే పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా చైర్మన్ ఓద్నాల శ్రీనివాస్ మాట్లాడుతూ రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని విద్యుత్ సంబంధిత ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని శాఖలతో సమన్వయం చేసుకొని చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. అలాగే మంథని ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు మార్కర నిహారిక ఎల్లంకి వంశీధర్ విద్యుత్ శాఖ అధికారులు వంగల వెంకట నారాయణ కోడూరి సాయి పాల్గొన్నారు.

## గ్రామాల పరిశుభ్రత అందరి బాధ్యత స్వచ్ఛ

రామగిరి ప్రభాతవార్త



గ్రామాలను పరిశుభ్రంగా ఉంచడం అందరి బాధ్యత అని ఎంపీడీవో శైలజ రాణి అన్నారు. సోమవారం బుధవారం పేట గ్రామంలో సర్పంచ్ కన్నూరి రవీందర్ ఆధ్వర్యంలో సురక్షిత జలవాయు అవగాహన సదస్సు కు హాజరయ్యా రు. రత్నాపూర్ , నాగ పెల్లి, కల్వచర్ల, రాజాపూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ లు పల్లె ప్రతిమ పీవీరావు, కొండవేన దివ్య సుధాకర్, రేండ్ల శారద కుమారస్వామి, పుల్లెల భాగ్యలక్ష్మి కొమురయ్య ఆధ్వర్యంలో ఆయా గ్రామ పంచాయతీలలో స్వచ్ఛ గావ్ సురక్షిత జలవాయు (ఎస్.జీ. ఎస్.జె) ప్రవార కార్యక్రమం2026 అవగాహన సదస్సు నిర్వహించారు. ఇందులో భాగంగా ఘన వ్యర్థాల నిర్వహణ నియమాలు 2016 (ఎస్.డబ్ల్యూ. ఎం 2016) ల అంశంపై సుప్రీంకోర్టు జారీ చేసిన ఆదేశాలపై అవగాహన కల్పించడం జరిగింది. ఘన వ్యర్థాల సరైన నిర్వహణ, పరిశుభ్రత పరిరక్షణ, పర్యావరణ సంరక్షణ మరియు ప్రజల ఆరోగ్య భద్రతకు సంబంధించిన అంశాలపై వివరించారు. గ్రామపంచాయతీ సిబ్బంది, ఆరోగ్య సిబ్బంది అధిక సంఖ్యలో పాల్గొన్నారు. పరిశుభ్రమైన గ్రామం – ఆరోగ్యకరమైన సమాజం కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తిద్దామన్నారు. శానిటరీ చెత్త, తడి చెత్త, పొడి చెత్త, ప్రత్యేక చెత్త పై అవగాహన కల్పించారు. అలాగే వైద్య ఆరోగ్య సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేశారు రాబోయే వర్షాకాలంలో తీసుకోవలసిన జాగ్రత్తలు, సీజనల్ వ్యాధుల నివారణ పై వారు చర్చించారు. కాబోయే వర్షాకాలంలో బావులలో మురికి కాల్వల లో బ్లీచింగ్ పౌడర్ చల్లించాలని, రోడ్లపై మురికి నీరు లేకుండా చూసుకోవాలని సర్పంచ్ లు కోరారు. దోమల నివారణకు కూడా చర్యలు చేపట్టాలని దీనికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచులు బుద్ధార్తి విజయ, కలవేనా శ్రీకాంత్, పంచాయతీ కార్యదర్శులు, గంగుల సంతోష్, దాసరపు కిరణ్, స్వప్న , శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ గృహాల ప్రారంభం

రామగిరి ప్రభాతవార్త

రామగిరి మండలం రత్నాపూర్ గ్రామంలో సోమవారం 10 ఇందిరమ్మ గృహాలను సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు ప్రారంభించారు.



ప్రభుత్వము నిర్మించిన ఈ గృహాలను అన్ని గ్రామాలలో ప్రారంభించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు ఆదేశించిన విషయం విధితమే. ఈ క్రమంలో గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ప్రభుత్వ నిర్ణయించిందని, దీనిలో భాగంగా ప్రస్తుతము 97 గృహాలు వివిధ దశలో నిర్మాణం పూర్తయ్యాయని సర్పంచ్ పల్లె ప్రతిమ.పీవీ రావు తెలిపారు. ప్రభుత్వము నిర్దేశించిన విధంగా 10 గృహాలలోకి ఆమె స్వయంగా వెళ్లి రిబ్బన్ కట్ చేసి కొబ్బరికాయ కొట్టి గృహాల ను ప్రారంభించారు. ప్రభుత్వ పథకాలను ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ గంగుల సంతోష్, హౌసింగ్ ఏఈ ఎన్ రేఖ, వార్డు సభ్యులు కెక్కర్ల. ఉషా అశోక్, జక్కుల పద్మాచందన్, కలవేన రవి, ఇందిరమ్మ కమిటీ మెంబర్లు భద్రపు శకుంతల, లలిత తదితరులు పాల్గొన్నారు.

## ఆర్జీ 3, ఏపిఏ ఏరియా ఉత్తమ ఉద్యోగులు వీరే

రామగిరి ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని రామగుండం 3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాల్లో ఉత్తమ ఉద్యోగులను ఎంపిక చేయడం జరిగినదని రామగుండం3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో కొత్తగూడెంలో జరిగే సెంట్రల్ ఫంక్షన్ కు ఓసిపి1 నుండి అడిషనల్ మేనేజర్ బైరి రమేష్, ఎఎల్ పి నుండి సూపరిండెంట్ ఇంజనీర్ సి.హెచ్.బాలరాజు లు ఎంపికయ్యారని వీరిని కొత్తగూడెంలో జరిగే తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో సన్మానించబడునని, అలాగే ఏరియా స్థాయి లో ఓసిపి2 నుండి ఇపి ఆపరేటర్ తటికంటి శ్రీనివాస్, ఏఎల్ పి గని నుండి ఎలక్ట్రికల్ ఫోర్ మెన్ గాన్ల సురేష్ లు ఎంపిక కావడం జరిగినదని వీరిని స్థానిక రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణము నందు మంగళవారం నిర్వహించే తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో సన్మానించడం జరుగుతుందని వారు తెలిపారు.

## దళిత బంధు నిధులు విడుదల చేయకుంటే పాదయాత్ర చేస్తాం




మంథని ప్రభాతవార్త:

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలలో భాగంగా ఇచ్చినటువంటి చేవెళ్ల డిక్లరేషన్ వెంటనే అమలు చేయాలని దళిత బంధు డివిజన్ రాష్ట్ర అధ్యక్షులు కోయిల మహేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మంథని ప్రెస్ క్లబ్ లో దళిత బంధు రాష్ట్ర క్రమశిక్షణ కన్వీనర్ గద్దల శంకర్, మంథని డివిజన్ అధ్యక్షుడు ఉట్ల శ్రీను ఆధ్వర్యంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర అధ్యక్షులు మహేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం దళితులపైన కపట ప్రేమ చూపిస్తుందని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో దళిత మంత్రులు దళితులపైన కనీసం పట్టింపు లేకుండా ఉండడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. దళిత బంధు నిధులు విడుదల చేయకుంటే రాష్ట్రవ్యాప్తంగా పాదయాత్ర ప్రారంభం చేస్తామని హెచ్చరించారు. మేనిఫెస్టో కమిటీ చైర్మన్, మంత్రి శ్రీధర్ బాబు దళిత బంధు నిధుల విడుదలలో జోక్యం చేసుకొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో చర్చించాలని కోరారు. లేనిపక్షంలో మంథని నియోజకవర్గం కమాన్పూర్ నుండి పాదయాత్ర ప్రారంభం చేస్తామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా దళిత మంత్రుల నియోజకవర్గంలో మొదలుకొని పాదయాత్ర అన్ని నియోజకవర్గంలో చేస్తామని విధివిధానాలు ప్రకటించారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించి వెంటనే దళిత బంధు నిధులు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ఆర్లస్వామి భూపాలపల్లి జిల్లా దళిత బంద్ ఉపాధ్యక్షులు పులి రామన్న, రాష్ట్ర కార్యదర్శి మంతెన సమ్మయ్య, కళాకారుల పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు దుబాసి శీను, డివిజన్ నాయకులు మేకల వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ప్రయాణికులకు మజ్జిగ పంపిణీ

మంథని ప్రభాతవార్త:

మంథని బస్టాండ్ లో ప్రయాణికులకు సోమవారం పుట్టలింగమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు పిల్లి సత్తయ్య సహకారంతో ప్రయాణికులకు మజ్జిగ పంపిణీ చేశారు. మండల అధ్యక్షుడు ఎగోళం శంకర్ గౌడ్ మాట్లాడుతూ పుట్ట లింగమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బస్టాండులో పిల్ల తల్లులు తమపిల్లకు పాలు ఇవ్వడానికి ప్రత్యేకంగా ఒక చిన్న రూము ను చాలా సంవత్సరాల క్రితమే ఏర్పాటు చేయడం జరిగిందని ఇప్పుడు దానిముందు మజ్జిగ పంపిణీ చేయడం చాలా సంతోషంగా ఉందని వారు అన్నారు ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు తగరం శంకర్ లాల్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ ఆరేపల్లి కుమార్, మాజీ కౌన్సిలర్ కాయితీ సమ్మయ్య, నాయకులు కనవేన శ్రీనివాస్, పుప్పాల తిరుపతి, అంబటి నర్సింగ్, పోలు కనకరాజు పాల్గొన్నారు.




## అనారోగ్య బాధితులకు అండగా ప్రభుత్వం

ముత్తారం, ప్రభాతవార్త:



అనారోగ్య బాధితులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం నిలుస్తోందని రాష్ట్ర ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు పేర్కొన్నారు. ముత్తారం మండలం అడవీ శ్రీరాంపూర్‌కు చెందిన తోడేటి కొమురయ్య అనారోగ్యంతో హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో చేరాడు. పేద కుటుంబానికి చెందిన కొమురయ్య చికిత్సకు అయ్యే ఖర్చుల కోసం మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ద్వారా సి ఎం ఆర్ ఎఫ్‌కు దరఖాస్తు చేసుకున్నాడు. దీంతో రూ.1.50లక్షల ఎల్ ఓ సి మంజూరు అయ్యింది. సోమవారం హైదరాబాద్‌లోని మంత్రి క్యాంప్ మంత్రి నిమ్స్ ఆసుపత్రి సహాయకుడు ఎల్ ఓ సిని కొమురయ్య కుటుంబ సభ్యులకు అందజేశారు. వైద్యం కోసం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న తమకు ఎల్ ఓ సి మంజూరు చేయించినందుకు మంత్రి శ్రీధర్‌బాబుకు కొమురయ్య కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## నూతన పిట్ సెక్రటరీగా రమేష్ నియామకం

రామగిరి ప్రభాతవార్త



అడ్రియాల గని ఎస్సీ ఎస్టీ ఉద్యోగస్తుల అసోసియేషన్ నూతన ఫీట్ సెక్రటరీగా జనగామ రమేష్ నియమి తుల య్యారు. సింగరేణి కాలరీస్ ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల వెల్ఫేర్ అసోసియేషన్ సోమవారం జరిగిన కేంద్ర కమిటీ, ఏపీ ఏ జనరల్ బాడీ సమావేశంలో వైస్ ప్రెసిడెంట్ బత్తుల శంకర్ ఆధ్వర్యంలో బ్రాంచి కమిటీని ఎన్నుకోవడం జరిగింది . ఈ కార్యక్రమంలో అడ్రియాల లాంగ్ వాల్ ప్రాజెక్ట్ ఏఎల్పి ఏపీ ఏ పిట్ సెక్రటరీగా జనగామ రమేష్ ను నియమించడం జరిగింది. పిట్ సెక్రటరీగా నియమితులైన జనగామ రమేష్ కు దాసరి మల్లేష్ శంకర్ దయాల్ శర్మ శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రభుత్వ కళాశాలలోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య



రామగిరి ప్రభాతవార్త

ప్రభుత్వ కళాశాలలోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య లభిస్తుందని కమాన్ పూర్ మండలం గుండారం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కాశీమల్ల సుధాకర్ అన్నారు. సోమవారం ప్రభుత్వ జూనియర్ కళాశాల కమాన్ పూర్ (గుండారం)లో ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు ప్రభుత్వం నుంచి అందిన ఉచిత పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ కాశిమల్ల సుధాకర్ అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథిగా గుండారం గ్రామ సర్పంచ్ జంగిలి పోచాలు హాజరై విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ కాశిమల్ల సుధాకర్ మాట్లాడుతూ, "ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని నాణ్యమైన విద్యతో పాటు ఉచిత పాఠ్యపుస్తకాలు, అల్పాహారం, మధ్యాహ్న భోజనం వంటి సౌకర్యాలను కల్పిస్తోందని, విద్యార్థులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత లక్ష్యాలను సాధించాలి" అని అన్నారు. ముఖ్య అతిథిగా హాజరైన సర్పంచ్ జంగిలి పోచాలు మాట్లాడుతూ, "గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ప్రభుత్వ కళాశాలలు ఉత్తమ విద్యను అందిస్తున్నాయి. క్రమశిక్షణతో చదివి గ్రామానికి, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు" సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ వంశీకృష్ణ, కళాశాల లైబ్రేరియన్ నాగేష్, అధ్యాపకులు, విద్యార్థుల తల్లిదండ్రులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## తహసిల్దార్ కు నేరెళ్ల గ్రామ రైతుల వినతి

. ధర్మపురి,ప్రభాతవార్త.

దశాబ్దాల కాలం నుండి ప్రభుత్వం ఇచ్చిన భూముల్లో పేద రైతులమైన తాము సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నామని,ప్రస్తుతం వాటిని ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణం కోసం ప్రభుత్వం తీసుకుంటుందని,అందుకు తమకు ప్రత్యామ్నాయ మార్గాన్ని చూపాలని కోరుతూ మండలంలోని నేరెళ్ల గ్రామానికి చెందిన కొందరు రైతులు సోమవారం తహసిల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుమారు 60 ఏళ్ల క్రితం నుండి ఇట్టి భూముల్లో తాము సాగు చేసుకుంటున్నామని, ట్రాక్టర్లతో దున్నలేని బండరాళ్లు ఉన్న భూముల్లో ఎంతో కష్టపడుతూ వ్యవసాయం సాగు సాగు చేస్తున్నామని పేర్కొన్నారు. తమకు కనీసం సమాచారం లేకుండా వాటిని తీసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.



అభివృద్ధికి తాము వ్యతిరేకం కాదని, ప్రభుత్వం తమకు ఇచ్చిన స్థలాలను తీసుకున్నప్పుడు, తమకు ఏదైనా ప్రత్యామ్నాయ మార్గంగా తమకు ఏదైనా ఉపాధి కల్పించాలని కోరుతూ తహసిల్దార్ శ్రీనివాస్ కు వినతిపత్రం అందించారు.

## పేదోడి కల ఇందిరమ్మ ఇళ్లతో సాకారం

బీబీనగర్, జూన్ 1 ప్రభాతవార్త

:తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్లు రాష్ట్ర చరిత్రలో నిలిచిపోతాయని, ప్రతి పేదోడి సొంత ఇంటి కల ఇందిరమ్మ ఇంళ్ల పథకంతో సాకారం అవుతుందని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పొట్టోల్ల శ్యామ్ గౌడ్ పేర్కొన్నారు. మండల వ్యాప్తంగా సోమవారం ఇందిరమ్మ ఇండ్ల పండుగ సందడి నెలకొన్నది. రాఘవాపురం, రుద్రవెల్లి గ్రామాల్లో జరిగిన ఇందిరమ్మ గృహప్రవేశం కార్యక్రమంలో సర్పంచులు సిద్దగోని శ్రీకాంత్ గౌడ్, జిలకపల్లి సరళ అశోక్ రెడ్డి లతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి కుటుంబానికి సొంతింటి కలను సాకారం చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ద్వారా పేద ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా ఎన్నో కుటుంబాలకు శాశ్వత నివాస సౌకర్యం ప్రభుత్వం కల్పిస్తుందని తెలిపారు. ప్రజల ఆశయాలకు అనుగుణంగా అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను మరింత ముందుకు తీసుకెళ్తామని తెలిపారు. బీబీనగర్ మండల కేంద్రంలో సర్పంచ్ పంజాల శ్రీనివాస్ గౌడ్ ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాన్ని ప్రారంభించారు. కొండమడుగు లో సర్పంచ్ కడెం పాడు రంగం, మహదేవపురంలో సర్పంచ్ దండెం అనిత ప్రభాకర్, రాయరావుపేటలో సర్పంచ్ బొర్ర రమేష్, రహీం ఖాన్ గూడెంలో సర్పంచ్ నవ్య శృతి అరవింద్, మగ్దుంపల్లి గ్రామంలో సర్పంచ్ శిగా నరేష్, గొల్లగూడెంలో సర్పంచ్ పర్వత మాధవి కుమార్, జైన పల్లిలో సర్పంచ్ నక్కిర్త హేమలత గణేష్ ముదిరాజ్ లు ప్రారంభించారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీడీవో వై. శ్రీనివాస్ రెడ్డి, డి ఈ నాగేశ్వరరావు, ఏఈ కే. గీత, ఉప సర్పంచ్ లు గోలి నరసింహారెడ్డి, అరిగె శ్రీధర్ ముదిరాజ్,యర్కల శివ నాగరాజు గౌడ్, వ్యదర్శులు జాకీర్, సుభాషిని, ప్రశాంతి, శైలజ, రామకిషన్, వార్డు సభ్యులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జేఈఈ అడ్వాన్స్‌డ్-2026లో ఆల్ ఇండియా 850వ ర్యాంక్ సాధించిన వివేక్

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :



రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రానికి చెందిన గాజుల వివేక్ దేశవ్యాప్తంగా నిర్వహించిన ప్రతిష్మాత్మక జేఈఈ అడ్వాన్సుడ్ 2026 పరీక్షలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఆల్ ఇండియా 850వ ర్యాంక్ సాధించాడు. ఓబీసీ కేటగిరీలో 136వ ర్యాంక్ దక్కించుకొని జిల్లా ప్రజల ప్రశంసలు అందుకుంటున్నాడు. ఐఐటీల్లో ప్రవేశానికి నిర్వహించే ఈ అత్యంత పోటీ పరీక్షలో వివేక్ సాధించిన ర్యాంక్‌తో ప్రముఖ ఐఐటీల్లో సీటు పొందే అవకాశాలు మెరుగయ్యాయి. ఇప్పటికే జేఈఈ మేయిన్2026లో 99.84 పర్సంటైల్ సాధించి తన ప్రతిభను చాటుకున్న వివేక్ తాజాగా అడ్వాన్స్‌డ్‌లోనూ రాణించి మరోసారి తన సత్తా నిరూపించాడు.రాష్ట్ర స్థాయి ఇంజినీరింగ్ ప్రవేశ పరీక్ష ఈఏపీసెట్‌లో 138వ ర్యాంక్ సాధించడం ద్వారా తన ప్రతిభను మరోసారి చాటుకున్నాడు. జాతీయ స్థాయిలో నిర్వహించే జేఈఈ మెయిన్ పరీక్షకు దేశవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థులు హాజరుకాగా,వారిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన కొద్ది మందికే జేఈఈ అడ్వాన్స్‌డ్‌లో అవకాశం లభిస్తుంది.అలాంటి కఠిన పోటీ మధ్య వివేక్ ఆల్ ఇండియా 850వ ర్యాంక్ సాధించడం విశేషమని విద్యావేత్తలు పేర్కొంటున్నారు.వివేక్ విజయంపై జిల్లా ప్రజాప్రతినిధులు, విద్యావేత్తలు, విద్యార్థి సంఘాలు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపి జిల్లా నుంచి జాతీయ స్థాయిలో మరో విద్యార్థి ప్రతిభ చాటుకోవడం గర్వకారణమని పేర్కొన్నారు.

## రైతులకు ఇబ్బంది లేకుండా ధాన్యం కొనుగోలు పూర్తి చేయాలి

.తిరుమలగిరి జూన్ 1 (ప్రభత వార్త)

రైతు పండించిన పంటకు ప్రభుత్వం మద్దతు ధర ప్రకటిస్తూ..సన్న రకం ధాన్యానికి 500 బోనస్ ఇస్తూ ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ప్రభుత్వం రైతుల నుంచి మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు చేస్తున్నామని రాష్ట్ర పౌర సరఫరాల,భారీ నీటి పారుదల శాఖ మంత్రి నల్లమాద ఉత్తంకుమార్ రెడ్డి అన్నారు సోమవారం తుంగతుర్తి నియోజకవర్గం లోని సూర్యాపేట జిల్లా తిరుమలగిరి మండలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. అనంతరం తాసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ.. తరుగు పేరుతో రైతులను పీడించవద్దని, మిల్లర్లు క్వింటాకు రెండు కిలోల చొప్పున తరుగు తీయడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తూ.. అలాంటి అక్రమాలకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. రాష్ట్రంలో గింజ లేకుండా పూర్తిస్థాయిలో కొనుగోలు పారదర్శకంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. అనంతరం తిరుమలగిరి తహశీల్దార్ కార్యాలయంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియపై జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ మాట్లాడుతూ సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా 354 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా అదనపు సాంకేతిక పరికరాలు అందుబాటులో ఉంచి ధాన్యం కొనుగోలు ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు.గత ప్రభుత్వ హయాంలో కంటే మెరుగుగా తెలంగాణ రాష్ట్రంలో 2023లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైనా కానుండి ప్రతి పంట సీజన్లో.. అత్యధికంగా ధాన్యం కొనుగోలు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందన్నారు. అక్కడక్కడ కొన్నిచోట్ల తేలికపాటి అకాల వర్షాలకు తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వ మద్దతు ధరతో కొనుగోలు చేశామని, ఆయన తెలిపారు తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటివరకు 85 75 కేంద్రాలు ఏర్పాటు చేశామని తెలంగాణ రాష్ట్రంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కు కూడా ఇన్ని కేంద్రాలు ఏర్పాటు చేయలేదని ఆయన అన్నారు కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజలకు న్యాయం చేసే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందన్నారు ఇప్పటివరకు రాష్ట్రంలో కొనుగోలు కేంద్రాల ద్వారా చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని ఎవరు ఏదో చెప్పారని వారి మాటలు రైతులు నమ్మే పరిస్థితిలో లేరన్నారు ఇప్పటికే లారీల కొరత ఏర్పడడంతో ధాన్యం రవాణా సరఫరా కోసం పోలీస్ శాఖకు ప్రత్యేక ఆదేశాలు ఇచ్చి ఇసుక మరియు సిమెంటు ఇతర అవసరాలకు ఉపయోగించే లారీలను ధాన్యం కొనుగోలు కేంద్రాలకు ప్రత్యేక ఆదేశాలతో మళ్లించినట్లు తెలిపారు. ఇటీవల బిఆర్ఎస్ పార్టీ నాయకులు ధాన్యం కొనుగోళ్ల పై రాద్ధాంతం చేస్తూ రైతుల పట్ల ముసలి కన్నీరు కారుస్తున్నారని,నేడు ప్రజల్లో పబ్బం గడపడం కోసం రైతుల పక్షాన కొట్లాడుతున్నట్లు నటించడం ప్రజలు గమనిస్తున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం కేవలం 51 లక్ష మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని మాత్రమే తెలంగాణ రాష్ట్రం నుండి కొనుగోలు చేస్తుందన్నారు.మందుల సామేల్,రాష్ట్ర రైతు కమిషన్ సభ్యులు చెవిటి వెంకన్న యాదవ్ఆర్డిఓ సన్యాసయ్య,జిల్లా ఎస్పీ కే నరసింహ,సూర్యాపేట ఆర్డిఓ వేణుమాధవరావు,తహశీల్దార్ బి. హరిప్రసాద్, ఎంపిడివో లాజర్,ఎపిఎం లక్ష్మీ,కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు గుడిపాటి నరసయ్య,ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సరోత్తమరెడ్డి,తిరుమలగిరి మార్కెట్ కమిటీ చైర్మన్ వై.చామంతినరేష్, పిఏసిఎస్ చైర్మన్ చంద్రశేఖర్,కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వై నరేష్ ఇతర జిల్లా,మండల స్థాయి ప్రజా ప్రతినిధులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ధర్మపురి వార్త

## లోన్ యాప్ అప్పులు తీర్చలేక యువకుడు ఆత్మహత్య

పెగడపల్లి, ప్రభాతవార్త:



మండల కేంద్రానికి చెందిన యువకుడు లోన్ యాప్ ద్వారా తీసుకున్న అప్పులు తీర్చలేక ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై కిరణ్ కుమార్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం అక్కెనపల్లి లిఖిత్ (21) ఆన్లైన్ లోన్ యాప్స్ ద్వారా సుమారు రూ. 2.5 లక్షలు డబ్బులు తీసుకొని వాటిని ఎలా తీర్చాలో తెలియక, లోన్ యాప్ వేధింపులు భరించలేక మే 17న పెగడపల్లి గ్రామ శివారులో గడ్డి మందు తాగగా , గ్రామస్తులు, కుటుంబ సభ్యులు గమనించి చికిత్స కోసం కరీంనగర్ లోని ఆస్పత్రికి తరలించిగా చికిత్స పొందుతూ సోమవారం ఉదయం మృతి చెందాడు. మృతుని తండ్రి అక్కని పెల్లి శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## నేడు ఎమ్మెల్యే కవ్వంపల్లి రాక

ఇల్లంతకుంట, ప్రభాతవార్త

మానకొండూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మంగళవారం మండలానికి విచ్చేయనున్నట్లు పార్టీ అధ్యక్షులు భాస్కర్ రెడ్డి తెలిపారు.మండలంలోని సిరికొండ గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశాల అనంతరం మండల కేంద్రములో ఏర్పాటు చేసిన కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులు పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారని అన్నారు.కార్యక్రమం అనంతరం సర్పంచ్ లతో,ముఖ్య నాయకులతో ప్రత్యేక సమావేశంలో పాల్గొంటారన్నారు.

## వరి కొయ్యలకు నిప్పుతో పశుగ్రాసం దగ్ధం

గంభీరావుపేట, ప్రభాతవార్త:

గంభీరావుపేట మండలం లింగన్నపేట గ్రామంలో గుర్తుతెలియని వ్యక్తులు పొలాలలోని వరి కొయ్యలకు నిప్పు పెట్టడంతో పశుగ్రాసం దగ్ధమైంది. ఒకవైపు మండుతున్న ఎండ, మరోవైపు వరి కొయ్యలకు నిప్పు పెట్టడంతో పెద్ద ఎత్తున మంటలు ఎగిసిపడి పరిసర ప్రాంతాలలో పొలాల వద్ద ఉన్న గడ్డివాములు, స్టార్టర్లు, విద్యుత్ వైర్లు, బోరు పైపులు పూర్తిగా దగ్ధమయ్యాయి. అటువైపు వెళుతున్న బ్లూ కోర్ట్ సిబ్బంది వెంటనే స్పందించి కొంతమంది రైతుల సహాయంతో మంటలను ఆర్పే ప్రయత్నం చేశారు. విలువైన పశుగ్రాసం దగ్ధమైందని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. వేల రూపాయల నష్టం వాటిలినట్లు తెలిపారు. విషయం తెలుసుకున్న స్థానిక ఎస్ఐ శ్రీకాంత్ సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించారు. సంఘటన స్థలాన్ని పరిశీలించారు. గుర్తు తెలియని వ్యక్తుల పుణ్యమా పశుగ్రాసం, విద్యుత్ వైర్లు, పైపులు దగ్ధమైనట్లు రైతులు ఆరోపించారు. సమయస్ఫూర్తిగా స్పందించిన బ్లూ కోర్ట్ సిబ్బంది రమేష్, మహిపాల్ లను పలువురు అభినందించారు.

## రహీంఖాన్ పేటలో ఎస్సీ ఎస్టీ కేసు నమోదు

ఇల్లంతకుంట, ప్రభాతవార్త

మండలంలోని రహీంఖాన్ పేట గ్రామానికి చెందిన ఏనుగుల నరేష్ మరియు అతని తండ్రి ఏనుగుల మల్లయ్యపై ఎస్సి ఎస్టీ కేసు నమోదు అయినట్లు స్థానిక ఎస్ ఐ అశోక్ సోమవారం తెలిపారు.గ్రామానికి చెందిన వివో అధ్యక్షురాలు దొంతి పద్మ కొనుగోలు కేంద్రం నిర్వహిస్తున్న క్రమములో ఇద్దరు వ్యక్తులు పద్మ ఇంటికెళ్లి కులం పేరుతో దూషించినట్లు పేర్కొన్నారు.అంతే కాకుండా తన మరిది దొంతి సుధాకర్,భర్త దొంతి మల్లయ్యపై దాడి చేసి కొట్టడముతో పద్మ ఫిర్యాదు మేరకు ఏనుగుల నరేష్, ఏనుగుల మల్లయ్య పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసినట్లు ఎస్ ఐ తెలిపారు.

## బిఆర్ఎస్ పార్టీకి షాక్...!

**కాంగ్రెస్‌లో చేరిన ధన్వాడ మాజీ ఉపసర్పంచ్ జంగిలి రజిత రమేష్ఐటీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సమక్షంలో పార్టీ కండువా కప్పుకున్న నాయకులు..**

**కాంగ్రెస్ బలోపేతమే లక్ష్యమన్న మండల అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి**

కాటారం, జూన్ 1, ప్రభాతవార్త



ధన్వాడ గ్రామంలో భారత్ రాష్ట్ర సమితి పార్టీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకురాలు, ధన్వాడ గ్రామ మాజీ ఉపసర్పంచ్ జంగిలి రజిత రమేష్ సోమవారం అధికార కాంగ్రెస్ పార్టీలో చేరారు. రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆధ్వర్యంలో ఈ చేరిక కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. మండల కేంద్రంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వేమునూరు ప్రభాకర్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి పంతకాని సమ్మయ్య ఈ కార్యక్రమానికి హాజరై నూతనంగా పార్టీలో చేరిన నాయకులకు శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో మంత్రి శ్రీధర్ బాబు మార్గదర్శకత్వంలో ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ఇతర పార్టీల నుంచి భారీగా చేరికలు జరుగుతున్నాయని ఈ సందర్భంగా నాయకులు పేర్కొన్నారు. రజిత రమేష్ గారి చేరికతో ధన్వాడ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం అవుతుందని స్థానిక నాయకత్వం ధీమా వ్యక్తం చేసింది. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు భూపెల్లి రాజు, వీరగోని కిరణ్ గౌడ్, మారగొని వెంకటేష్ తో పాటు గ్రామానికి చెందిన నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైవిధ్యీకరణలో ఆయిల్ పామ్ పంటలు సాగుచేయాలి

**మండల వ్యవసాయ అధికారి మమత**

చొప్పదండి, ప్రభాతవార్త:

చొప్పదండి మండలంలోని కొలిమికుంట గ్రామంలో సోమవారం గ్రామ సర్పంచ్ చొక్కాల తిరుపతి అధ్యక్షతన నిగ్రాని సమితి దర్తీ మాటా బచావో అభియాన్ సమావేశము నిర్వహించారు. సమావేశంలో భాగంగా మండల వ్యవసాయ అధికారిని మమత రైతులకు పలు సూచనలు చేయడం జరిగినది. రైతులు వరి కొయ్య కాలు, మొక్కజొన్న , ఇతర పంట అవశేషాలు కాల్చకుండా భూమిలోనే కలియదున్నాలని తెలిపారు. ఒకవేళ కాల్చితే పర్యావరణ కాలుష్యము, నేల కాలుష్యం, నేల సారం క్షీణించి పంట ఎదుగుదల, పంట దిగుబడి తగ్గిపోతుంది. నేలలోని మిత్ర జీవులు వానపాములు చనిపోవటం వలన నేల గుల్లబారటం తగ్గుతుంది అని వివరించారు. ఒకవేళ పంట అవశేషాలు కాల్చితే జరిమానా విధించటం జరుగుతుందని తెలిపారు. వానాకాలం సమాయత్తం గురించి విత్తన ఎంపిక, విత్తన శుద్ధి , లైసెన్స్ డీలర్ వద్దనే విత్తనాలు కొనుగోలు చేసి రసీదు పొందాలని తెలిపారు. వరి సన్నరకాల గూర్చి వివరించారు. పంట వైవిద్యీకరణలో ఆయిల్ పామ్ పంట సాగు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో భాగంగా గ్రామ సర్పంచ్ చొక్కల తిరుపతి, గ్రామ సెక్రటరీ, వార్డ్ సభ్యులు, నిగ్రాని సమితి మెంబెర్స్, ఎ ఇ ఒ రమ్య జోష్న, గ్రామ రైతులు పాల్గొన్నారు.




# రాష్ట్రంలోనే అత్యధిక మక్కల కొనుగోళ్ళు

**చొప్పదండి కేంద్రానికే పెద్దపీట**

**50 వేల క్వింటాళ్ల మొక్కజొన్న కొనుగోలుతో సరికొత్త రికార్డు**

**రైతుల సంక్షేమం కోసమే నా కృషి: ఎమ్మెల్యే డా. మేడిపల్లి సత్యం**

**రైతు బాంధవుడు మా ఎమ్మెల్యే: మార్కెట్ చైర్మన్ కొత్తూరి మహేష్**

చొప్పదండి, ప్రభాతవార్త:



కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చొప్పదండి ఎమ్మెల్యే డా. మేడిపల్లి సత్యం రైతన్నల కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారని, రైతుల కష్టం తీర్చడమే ధ్యేయంగా ప్రత్యేక శ్రద్ధతో పనిచేస్తున్నారని, ఆయన చొరవతో చొప్పదండి వ్యవసాయ మార్కెట్ రాష్ట్రంలోనే అత్యధిక మక్కల కొనుగోలు కేంద్రంగా నిలిచిందని వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కొత్తూరి మహేష్ కొనియాడారు. రాష్ట్రం మొత్తం మీద మూడు కేంద్రాలకు మాత్రమే అనుమతి ఉంటే, చొప్పదండి కేంద్రానికి ప్రత్యేకంగా అనుమతి ఇప్పించి తాను ఇచ్చిన హామీని నిలబెట్టుకున్న ఎమ్మెల్యే డా. మేడిపల్లి సత్యం నిబద్ధతకు రైతులు సాక్ష్యం. నియోజకవర్గంలోని ప్రతి గింజా ప్రభుత్వమే కొనుగోలు చేసేలా రాత్రింబవళ్లు అధికారులతో సమీక్షలు నిర్వహిస్తూ, రైతులకు ఒక్క పైసా కూడా నష్టం రాకూడదని ఎమ్మెల్యే ప్రత్యేక దృష్టి సారించారని చైర్మన్ తెలిపారు. రైతుల అభ్యర్థన మేరకు మక్కల కొనుగోలు కేంద్రాన్ని వారం రోజులలో ఏర్పాటు చేస్తాను అని ఇచ్చిన హామీని, కేవలం 24 గంటల్లోనే అమలు చేసి చూపారు. పంట అమ్ముకోవడానికి రైతులు ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో, రాత్రికి రాత్రే ప్రభుత్వ పెద్దలతో మాట్లాడి అనుమతులు సాధించడం ఆయనకు రైతులపై ఉన్న ప్రత్యేక ప్రేమకు నిదర్శనమని పేర్కొన్నారు. కరీంనగర్ జిల్లాలో ఏకైక మక్కల కొనుగోలు కేంద్రాన్ని చొప్పదండి వ్యవసాయ మార్కెట్‌కు కేటాయించడం, రైతుల పట్ల ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అంకితభావాన్ని, చిత్తశుద్ధిని చాటిచెబుతోంది. ఇప్పటికే చొప్పదండి మార్కెట్‌లో 50,000 క్వింటాళ్ల మొక్కజొన్న ధాన్యం కొనుగోలు చేసి రికార్డు సృష్టించారు. చొప్పదండి వ్యవసాయ మార్కెట్ నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాల రైతన్నలకు మొక్కజొన్న అమ్ముకోవడానికి అధిక మద్దతు ధర కల్పించారు. మొక్కజొన్న రైతులకు క్వింటాల్‌కు రూ.2400 మద్దతు ధరతో చొప్పదండి, రామడుగు, గంగాధర మండలాల రైతులకు ఎంతో లాభం చేకూరింది. పెద్ద ఎత్తున మక్కలు కొనుగోలుతో లారీల కొరత ఉండడంతో ఎమ్మెల్యే స్వయంగా పై అధికారులతో మాట్లాడి, వర్షం వస్తే రైతుల పంట తడిసిపోతుందనే ఆవేదనతో పంట నిల్వ ఉంచుకోవడానికి రెండు గోదాములను యుద్ధప్రాతిపదికన ఏర్పాటుచేసి నిజమైన రైతు బాంధవుడిగా నిలిచారు. రోజూ ఉదయం నుంచి రాత్రి వరకు కొనుగోళ్లను పర్యవేక్షిస్తూ, రైతులతో మమేకమవుతూ, వారి సమస్యలను అక్కడికక్కడే పరిష్కరిస్తున్న ఏకైక ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అని రైతులు కొనియాడుతున్నారు. దళారుల బెడద లేకుండా, తూకంలో మోసం జరగకుండా ప్రత్యేక చర్యలు తీసుకుని రైతుకు పూర్తి న్యాయం చేకూరుస్తున్నారని హర్షం వ్యక్తం చేశారు. రైతులకోసం ఎల్లప్పుడూ అండగా ఉంటాను. రైతుల సంక్షేమమే నా ప్రధాన లక్ష్యం. చొప్పదండి నియోజకవర్గ రైతుల కళ్లలో ఆనందం చూడటమే నా తపన. రైతు కుటుంబంలో పుట్టిన బిడ్డగా రైతు కష్టం నాకు తెలుసు" అని ఎమ్మెల్యే డా. మేడిపల్లి సత్యం ఈ సందర్భంగా పేర్కొన్నట్లు మార్కెట్ చైర్మన్ తెలిపారు. ఇచ్చిన మాట నిలబెట్టుకునే నాయకుడిగా, రైతుల కష్టం తీర్చే దేవుడిగా ఎమ్మెల్యే సత్యం నిలిచారని నియోజకవర్గ రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## పోతారంలో వరి కొయ్యలు కాల్చకూడదని రైతుల ప్రతిజ్ఞ

మల్యాల/ ప్రభాతవార్త



మండలంలోని పోతారంలో సోమవారం రైతు నేల రక్షణ పై వ్యవసాయ అధికారుల ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు, ఈ సందర్భంగా పొలాల్లో వరి కోయలు ఇతర అవశేషాలు కాల్చితే 5000 నుండి 20 వేల వరకు జరిమానా విధించే హక్కు గ్రామపంచాయతీకి ఉంటుందని రైతులు అవగాహన చెందాలన్నారు, ఈ సందర్భంగా అధికారులు సమక్షంలో ఇకముందు తాము వరి కొయ్యకాళ్ల కాల్చమని కూడా రైతులు సామూహికంగా ప్రతిజ్ఞ చేశారు, ప్రతి రైతు సేంద్రియ ఎరువులతో కూరగాయలు పండించాలని ప్రభుత్వం ప్రకటించిన రైతులను పొందాలని వానాకాలంలో సన్న రకాలను సాగు చేయాలని సూచించారు, అంతేకాకుండా అధిక లాభాలు వచ్చే ఆయిల్ ఫామ్ పంటల సాగుపై రైతుల దృష్టి సారించాలన్నారు, కార్యక్రమంలో వ్యవసాయ అధికారి చంద్ర దీపక్, మాజీ జెడ్పిటిసి రామ్ మోహన్ రావు, ఏ ఈ ఓ శ్రీనివాస్ సింగిల్ విండో చైర్మన్ సాగర్ రావు, పంచాయతీ కార్యదర్శి వేణు గోపాల్ రైతుల పాల్గొన్నారు

## బదిలీపై వెళ్లిన ఏ ఈ ఓ కు సన్మానం.

రామడుగు, ప్రభాతవార్త :



మండలంలోని వెదిరా గ్రామ ఏ ఈ ఓ గా పనిచేసిన సంపత్ బదిలీపై వెళ్లడంతో సోమవారం నాడు వెదిర గ్రామ శ్రీ వినాయక రెడ్డి సంఘం ఆధ్వర్యంలో, సంఘ భవనంలో శాలువాతో సత్కరించి, మెమెంటో అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏ ఈ ఓ గా సంపత్ అందజేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వంచ సుదర్శన్ రెడ్డి, సంఘం గౌరవ అధ్యక్షులు శ్రీనివాసరెడ్డి, అధ్యక్ష కార్యదర్శులు వంచ రాజిరెడ్డి, రాళ్ల బండి సంతోష రెడ్డి సభ్యులు వంగల భూమిరెడ్డి, వంగల తిరుపతిరెడ్డి, కోతి శ్రీనివాసరెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, కిషన్ రెడ్డి, హనుమంత రెడ్డి, రవీందర్ రెడ్డి, వంచ మధు రెడ్డి లతోపాటుగా ఇతరులు పాల్గొన్నారు.

## మద్దుట్లలో 12200 క్వింటాళ్ల ధాన్యం కొనుగోళ్ళు

మల్యాల/ ప్రభాతవార్త



మల్యాల మండలంలోని మద్దతుల గ్రామంలో నూక పల్లి సింగిల్ విండో ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో ద్వారా రైతుల నుండి 12200 క్వింటాళ్ల వరి ధాన్యాన్ని కొనుగోలు పూర్తయినట్లు మద్దుట్ల గ్రామ సర్పంచ్ సంకుర్తి తిరుపతి అన్నారు, సోమవారం ఆయన కొనుగోలు కేంద్రం సందర్శించి గ్రామంలో రైతుల ధాన్యం కొనుగోళ్ళపై ఆరా తీశారు, ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రం ద్వారా సేకరించిన ధాన్యాన్ని 42 లారీల ద్వారా రైస్ మిల్లులకు తరలించడం జరిగిందన్నారు, రైతుల సహకారంతో కొనుగోళ్ల ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేసినట్లు వివరించారు, కార్యక్రమంలో ఉప సర్పంచ్ రాజు గ్రామ పరిపాలన అధికారి శంకర్ పాల్గొన్నారు,

## మాజీ మంత్రి రాజశేఖ గౌడ్ పరామర్శించిన మాజీ మున్సిపల్ చైర్మన్ జి ఆర్ దేశాయి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



మాజీ మంత్రి గోడిశెల రాజేశం గౌడ్ కి ఇటీవల మోకాలి మార్పిడి శస్త్రచికిత్స జరిగిన నేపథ్యంలో, హైదరాబాద్‌లోని వారి నివాసంలో జగిత్యాల పట్టణ మాజీ మున్సిపల్ చైర్మన్ జి.ఆర్. దేశాయి మర్యాదపూర్వకంగా కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా జి.ఆర్. దేశాయి రాజేశం గౌడ్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, వారు త్వరగా పూర్తిస్థాయిలో కోలుకుని మళ్లీ ప్రజాసేవలో చురుకుగా పాల్గొనాలని ఆకాంక్షించారు. మాజీ మంత్రి గోడిశెల రాజేశం గౌడ్ ఆత్మీయ పరామర్శకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు

## విధేయతకే పట్టం కట్టిన ఎమ్మెల్యే

## మండల కాంగ్రెస్ అధ్యక్షుడిగా గొడుగునూరీ

తల్లాడ జూన్ 1 ప్రభాతవార్త



తల్లాడ మండలం కాంగ్రెస్ అధ్యక్షుడిగా గొడుగునూరి లక్ష్మీరెడ్డిని నియమిస్తూ పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఉత్తర్వులు జారీ చేశారు తల్లాడ పంచాయతీ శివారు నారాయణ పురం కు చెందిన గొడుగునూరు లక్ష్మిరెడ్డి మొదటి నుండి మట్టా రాగమై దాయనందుకు విధేయుడుగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో కూడా సన్నిహితంగా పనిచేశారు గతంలో డాక్టర్ దయానంద్ సత్తుపల్లి నుండి వైఎస్ఆర్సిపి అభ్యర్థిగా పోటీ చేసినప్పుడు లక్ష్మారెడ్డి ఆయనతో కలిసి పని చేశారు అలాగే వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ గా మూడు సంవత్సరాలు పాటు పని చేశారు 2018 అసెంబ్లీ ఎన్నికల సమయంలో దయానంద్ తో కలిసి ఎన్నికల్లో పనిచేశారు ఒక మాటలో చెప్పాలంటే దాయనంతో కలిసి పనిచేయడం వల్లే మండల కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎంపిక చేయడంలో కీలకంగా మారారు గత రెండు నెలల నుండి కూడా మండల కాంగ్రెస్ అధ్యక్షుడిగా గొడుగునూరి పేరు తెరపైకి వచ్చిన కాంగ్రెస్ లో ఏమైనా జరగవచ్చు అని ప్రచారం ఉన్న దాయానంద్ తన విధేయతను గొడుగునూరికి కనపరచడంతో గొడుగునూరుకి పదవి వరించింది ఈ సందర్భంగా పలువురు లక్ష్మారెడ్డికి అభినందనలు తెలిపారు నమ్మకాన్ని వమ్ము చేయను గొడుగునూరు లక్ష్మిరెడ్డితనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా మండలంలో నాయకులతో కలిసి పని చేస్తానని కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎంపికైన లక్ష్మీరెడ్డి తెలిపారు కాంగ్రెస్ అధ్యక్షుడిగా తన పేరును ప్రతిపాదించిన ఎమ్మెల్యే మట్ట రాగమై దయానంద్ కు మంత్రులు పొంగులేటి తుమ్మల భట్టి విక్రమార్కులకు కృతజ్ఞతలు తెలుపుతూ మండల కాంగ్రెస్ నాయకులు మెచ్చే విధంగా కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం తన శక్తి మేర కృషి చేస్తానని గొడుగునూరి హామీ ఇచ్చారు.

## మల్లారంలో ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించిన సర్పంచ్

తల్లాడ జూన్ 1 ప్రభాతవా ర్త



మండల పరిధిలోని మల్లవరం గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ గృహాన్ని సర్పంచ్ కటికి కిరణ్ కుమార్ ప్రారంభించారు సోమవారం ఎంపీడీవో అంబటి శ్రీధర్ రాజు ఉపసర్పంచ్ యశోదతో కలిసి ఇంటిని ప్రారంభించారు ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో బలహీన వర్గాలకు ఇందిరమ్మ పేరుతో ప్రభుత్వం ఒక్కో లబ్ధిదారుడికి 5 లక్షల రూపాయలు మంజూరు చేసిందని గుర్తు చేశారు నిర్దేశిత గడువులోగా లబ్ధిదారులు గృహాలను పూర్తి చేయడం పట్ల హర్షం వెలుబుచ్చారు ఈ కార్యక్రమంలో ఎర్రి నరసింహారావు, అయినాల రామలింగేశ్వర రావు, దుగ్గిదేవర సీతారామయ్య,మేడి సీతారాములు,ధారావత్ శ్రీనివాసరావు, బెల్లంకొండ అంజయ్య,పంచాయతీ కార్యదర్శి షేక్ సిద్ధిక్ మియా,జిపిఓ స్వప్న తదితరులు పాల్గొన్నారు

## అంజనాపురం లో కూలీలకు మజ్జిగ పంపిణీ

ప్రభాతవార్త తల్లాడ జూన్ 1



తల్లాడ మండలం అంజనాపురం గ్రామంలో సోమవారం ఉపాధి కూలీలకు సర్పంచ్ నల్లగొర్ల రాధ,ఉపసర్పంచ్ కేతినేని చలపతి రావు కూలీలకు మజ్జిగ పంపిణీ చేశారు. అనుమోలు వీరనారాయణ కుమారుడు గోపాలరావు ఉపసర్పంచ్ ఆధ్వర్యం లో కూలీలకు మజ్జిగ పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.ఈ కార్యక్రమంలో కిన్నెర వెంకటేశ్వర్లు, సాయినేని ప్రసాద్, హనుమంతరావు, రామారావు, రామజోగయ్య, అంకోలు రామారావు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలి

గోదావరిఖని ,ప్రభాతవార్త:

మహాత్మా జ్యోతిబా పూలే గురుకుల విద్యాసంస్థల్లో పనిచేస్తున్న నాన్



టీచింగ్ సిబ్బందిని తొలగించే ప్రయత్నాలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని భారతీయ మజ్దూర్ సంఘ్ (బీఎంఎస్) నాయకులు డిమాండ్ చేశారు. బీఎంఎస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. తొర్తి శ్రీనివాస్ మాట్లాడుతూ, 2017 నుంచి గురుకులాల్లో స్వీపింగ్, హౌస్‌కీపింగ్, సెక్యూరిటీ, శానిటేషన్ తదితర విభాగాల్లో సేవలందిస్తున్న కార్మికులను ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా తొలగించి, వారి స్థానంలో కొత్త కాంట్రాక్టర్లకు టెండర్లు కేటాయించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టడం అన్యాయమన్నారు. గురుకుల విద్యాసంస్థల నిర్వహణలో నాన్‌టీచింగ్ సిబ్బంది కీలక పాత్ర పోషిస్తున్నారని, అలాంటి కార్మికులను ఒక్కసారిగా విధుల నుంచి తప్పించడం వల్ల వారి కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.బీఎంఎస్ జిల్లా కార్యదర్శి సాయవేణి సతీష్ మాట్లాడుతూ, ఒకవైపు నిరుద్యోగ నిర్మూలన, యువతకు ఉపాధి కల్పనపై ప్రభుత్వం ప్రకటనలు చేస్తూనే, మరోవైపు ఇప్పటికే పనిచేస్తున్న కార్మికుల ఉద్యోగాలను తొలగించడం ద్వంద్వ వైఖరికి నిదర్శనమని విమర్శించారు. కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించడంతో పాటు కనీస వేతనాలు, ఈఎస్ఐ, పీఎఫ్ వంటి కార్మిక హక్కులను పూర్తిస్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేశారు.గురుకుల కార్మికుల తొలగింపుల నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని కోరుతూ అనంతరం ప్రజావాణిలో జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు.ఈ కార్యక్రమంలో బీఎంఎస్ జిల్లా నాయకులు, గురుకులాల కార్మికులు స్వరూప, శారద, అంజన్న, తిరుపతి, సుజాత, భాగ్య పాల్గొన్నారు.

## పెద్దపల్లిలో తప్పిన భారీ ప్రమాదం

## ఈదురుగాలులకు నేలకూలిన తాడిచెట్టు

## ఏడు విద్యుత్ స్తంభాలు ధ్వంసం

పెద్దపల్లి, ప్రభాతవార్త:

పెద్దపల్లి పట్టణంలోని కట్టు కాలువ సమీపంలో సోమవారం చోటుచేసుకున్న ఘటన స్థానికులను ఆందోళనకు గురిచేసింది. బలమైన





ఈదురుగాలుల ధాటికి ఓ భారీ తాడిచెట్టు వేళ్లతో సహా పెకిలించుకుపోయి, సమీపంలోని విద్యుత్ తీగలపై పడింది. ఈ ప్రభావంతో విద్యుత్ లైన్లు ఒక్కసారిగా తెగిపోవడంతో, వరుసగా ఏడు విద్యుత్ స్తంభాలు కుప్పకూలిపోయాయి. అదృష్టవశాత్తూ, ప్రమాదం జరిగిన సమయంలో ఆ ప్రాంతంలో రైతులు గానీ, పశువులు గానీ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. ఈ ఘటనతో విద్యుత్ సరఫరా పూర్తిగా నిలిచిపోగా, సమాచారం అందుకున్న విద్యుత్ శాఖ అధికారులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని విద్యుత్ సరఫరాను నిలిపివేసి సహాయక చర్యలు చేపట్టారు.





సుమారు రూ. 5 లక్షల మేర ఆస్తి నష్టం వాటిల్లినట్లు ప్రాథమికంగా అంచనా వేసిన అధికారులు, యుద్ధ ప్రాతిపదికన దెబ్బతిన్న విద్యుత్ స్తంభాలు, తీగలను పునరుద్ధరించి, రైతులకు ఇబ్బందులు కలగకుండా త్వరలోనే విద్యుత్ సరఫరాను పునరుద్ధరిస్తామని హామీ ఇచ్చారు. ప్రాణనష్టం జరగకపోవడంతో స్థానిక రైతులు, ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు.

## మెడికల్ బోర్డుల ఏర్పాటులో జాప్యంపై నిరసన

గోదావరిఖని, ప్రభాతవార్త:

సింగరేణి సంస్థలో మెడికల్ బోర్డుల నిర్వహణను నిర్లక్ష్యం చేస్తూ కార్మికుల జీవితాలతో యాజమాన్యం చెలగాటమాడుతోందని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (టీబీజీకేఎస్) రాష్ట్ర అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి విమర్శించారు. ఈ నేపథ్యంలో ఈ నెల 3వ తేదీన సింగరేణి వ్యాప్తంగా అన్ని ఏరియాల గనులు, విభాగాల్లో పనిచేస్తున్న కార్మికులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసనలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు.అనారోగ్యంతో బాధపడుతున్న కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహించి అర్హులైన వారికి కారుణ్య నియామకాల మార్గం సుగమం చేయాల్సిన బాధ్యత యాజమాన్యంపై ఉందన్నారు. అయితే నెలల తరబడి మెడికల్ బోర్డులను నిర్వహించకపోవడం వల్ల అనారోగ్యంతో ఉన్న కార్మికులు, వారి కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.మెడికల్ బోర్డుల నిర్వహణలో జాప్యం కారణంగా ఉద్యోగ విరమణకు సిద్ధంగా ఉన్న కార్మికుల కుటుంబాల భవిష్యత్తు అనిశ్చితిలో పడుతోందని పేర్కొన్నారు. కార్మిక సంక్షేమాన్ని పక్కనబెట్టి యాజమాన్యం వ్యవహరిస్తోందని ఆరోపించారు.సింగరేణి యాజమాన్యం వెంటనే మెడికల్ బోర్డులను నిర్వహించి పెండింగ్‌లో ఉన్న కేసులను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్మికుల న్యాయమైన హక్కుల సాధన కోసం చేపడుతున్న నల్ల బ్యాడ్జీల నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, అన్ని ఏరియాల కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ ఐక్యతను చాటాలని రాజిరెడ్డి కోరారు.యాజమాన్యం స్పందించకపోతే భవిష్యత్తులో మరింత ఉధృతమైన ఆందోళన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు ఆయన హెచ్చరించారు.

## ఇళ్లపై విద్యుత్ లైన్ల తొలగింపునకు వినతి

గోదావరిఖని ,ప్రభాతవార్త:



రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 1వ డివిజన్ ఇందిరమ్మ కాలనీలో ఇళ్లపై నుంచి వెళ్తున్న విద్యుత్ లైన్లను తొలగించి ప్రజలకు భద్రత కల్పించాలని కోరుతూ ఎన్పీడీసీఎల్ పెద్దపల్లి సూపరింటెండింగ్ ఇంజినీర్ (ఎస్ఈ)కు సోమవారం వినతిపత్రం అందజేసినట్లు 1వ డివిజన్ కార్పొరేటర్ మడిపెల్లి విజయ మల్లేష్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దాదాపు రెండు దశాబ్దాల క్రితం ఇందిరమ్మ కాలనీ ఏర్పాటైన సమయంలో విద్యుత్ స్తంభాలను ప్రణాళికాబద్ధంగా ఏర్పాటు చేయకపోవడం వల్ల పలుచోట్ల విద్యుత్ లైన్లు ఇళ్లపై నుంచి వెళ్తున్నాయని పేర్కొన్నారు. దీంతో వర్షాకాలంలో ఇళ్లకు ఎర్తింగ్ సమస్యలు తలెత్తడంతో పాటు ప్రజలు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని తెలిపారు.ఇళ్లపైకి వెళ్లాల్సిన సందర్భాల్లో ప్రాణాలను పణంగా పెట్టుకోవాల్సిన పరిస్థితి నెలకొంటోందని, ముఖ్యంగా చిన్నారులు, వృద్ధులు ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉందని ఎస్ఈ దృష్టికి తీసుకెళ్లినట్లు చెప్పారు. కాలనీ ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరించగా అధికారు లు సానుకూలంగా స్పందించారని తెలిపారు.సమస్యను పరిశీలించి త్వరలోనే తగిన చర్యలు చేపట్టి పరిష్కరిస్తామని ఎన్పీడీసీఎల్ అధికారులు హామీ ఇచ్చినట్లు విజయ మల్లేష్ వెల్లడించారు. ప్రజల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ విద్యుత్ లైన్ల మార్పిడి పనులను వీలైనంత త్వరగా పూర్తి చేయాలని కోరారు.

## 90శాతం ఫార్మర్ రిజిస్ట్రీ నమోదు చేయాలి

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

జిల్లాలో ఫార్మర్ రిజిస్ట్రీ నమోదు ప్రక్రియను రెండు రోజులలో 90



శాతానికి చేరుకోవాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షలి అధికారులను ఆదేశించారు. ఫార్మర్ రిజిస్ట్రీపై సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్లో సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఫార్మర్ రిజిస్ట్రీ కార్యక్రమంలో పీపీబీ హోల్డర్లు తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని తెలిపారు. ప్రస్తుతం పెద్దపల్లి జిల్లా ఫార్మర్ రిజిస్ట్రీ రాష్ట్రంలో అగ్రస్థానంలో నిలిచిందని పేర్కొన్నారు. జిల్లాలో ఫార్మర్ రిజిస్ట్రీ నమోదును 90 శాతానికి చేర్చేలా లక్ష్యాన్ని నిర్దేశించుకొని అధికారులు కృషి చేయాలని, 2 రోజులలో లక్ష్యం చేరుకోవాలని సూచించారు. ముఖ్యంగా నమోదు శాతం తక్కువగా ఉన్న క్లస్టర్లపై ప్రత్యేక దృష్టి సారించి నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాస్, ఏడిఏ అంజని, ఏవోలు, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను వైభవంగా నిర్వహించాలి

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను పెద్దపల్లి జిల్లాలో వైభవంగా నిర్వహించాలని జిల్లా లికలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో చేస్తున్న రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి జూన్ 2న రాష్ట్రం ఆవిర్భవించి 12 సంవత్సరాలు పూర్తయిన నేపథ్యంలో అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. జూన్ 2న జరిగే అవతరణ దినోత్సవ వేడుకలకు ప్రభుత్వ విప్ శాసన సభ్యులు చింతకుంట విజయ రమణారావు ముఖ్యఅతిథిగా హాజరు అవుతారని, ఉదయం



7.45 గంటలకు ముఖ్య అతిథి కలెక్టరేట్ కు చేరుకుంటారని, ఉదయం 7.50 గంటలకు గౌరవ వందనం, ఉదయం 7.51 నుంచి 7.58 వరకు అమరవీరులకు నివాళి ఉంటుందని అన్నారు. వేడుకలలో ఉదయం 8 గంటలకు జాతీయ పతాకావిష్కరణ, జాతీయ గీతాలపన, తెలంగాణ జీతాలపన కార్యక్రమాలు ఉంటాయని , ఉదయం 8.16 నుంచి 8.20 వరకు పరేడ్ ఉంటుందని, అనంతరం ముఖ్య అతిథి తన సందేశం అందిస్తారని కలెక్టర్ తెలిపారు. అనంతరం ప్రశంసా పత్రాల పంపిణీ ఉంటుందని అన్నారు. అవతరణ దినోత్సవ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు పకడ్బందిగా పూర్తి చేయాలని, సౌండ్ సిస్టం, విద్యుత్ సరఫరా, డయాజ్, టెంట్ , బ్యారికేడ్లు వంటి ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్ పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంట అదనపు డీసీపీ రామ్ రెడ్డి, జిల్లా పౌర సరఫరా అధికారులు శ్రీనాథ్, శ్రీకాంత్,పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి గంగయ్య, మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, తహసిల్దార్ రాజయ్య,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అమరుల త్యాగఫలమే తెలంగాణ రాష్ట్రం

ఓదెల,ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఓదెల మండలం కొలనూర్ రైల్వే గేట్ వద్ద తెలంగాణ అమరవీరులకు కొవ్వొత్తులతో ఘనంగా నివాళులర్పించిన తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం అనేది ఒక రోజు లేదా ఒక నాయకుడి వల్ల ఏర్పడినది కాదని, వేలాది మంది విద్యార్థులు, జర్నలిస్ట్ లు, యువకులు, ఉద్యోగులు, నాలుగు కోట్ల ప్రజల సహకారం అలాగే తెలంగాణ అమరవీరుల త్యాగాలు, ఆత్మబలిదానాల ఫలితంగా సాధించుకున్న రాష్ట్రం అని పేర్కొన్నారు తెలంగాణ ఉద్యమంలో అనేక మంది విద్యార్థులు తమ ప్రాణాలను అర్పించారని, వారి కుటుంబాల బాధను తెలంగాణ సమాజం ఎప్పటికీ మరువలేదని అన్నారు. రాష్ట్ర సాధన కోసం జరిగిన ఉద్యమంలో పాల్గొన్న ప్రతి ఉద్యమకారుడు ఎన్నో కష్టనష్టాలు, అరెస్టులు,



కేసులు, లాఠీచార్జీలు ఎదుర్కొన్నారని గుర్తు చేశారు కొలనూర్ రైల్వే గేట్ తెలంగాణ ఉద్యమ చరిత్రలో ప్రత్యేక స్థానం కలిగి ఉందని, ఉద్యమ ఉధృత సమయంలో నిర్వహించిన రైలు రోకో కార్యక్రమాలు తెలంగాణ ఆకాంక్షను దేశవ్యాప్తంగా చాటిచెప్పాయని తెలిపారు. అలాంటి చారిత్రాత్మక ప్రదేశంలో అమరవీరులను స్మరించుకోవడం తమ అదృష్టంగా భావిస్తున్నామని అన్నారు రేపు జరగనున్న తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ప్రతి తెలంగాణ బిడ్డ అమరవీరులను స్మరించుకోవాలని, వారి ఆశయాలకు అనుగుణంగా సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రం కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరుల ఆత్మబలిదానాలు, ఉద్యమకారుల అనితర సాధ్యమైన పోరాటాల వల్లే తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని స్పష్టం చేశారు ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారుల సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉందని, ఉద్యమకారులకు గుర్తింపు, గౌరవం, సంక్షేమం కల్పించే దిశగా కృషి కొనసాగుతుందని తెలిపారు. ప్రతి ఉద్యమకారుడికి న్యాయం జరిగే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం తెలంగాణ అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి, కొవ్వొత్తులు వెలిగించి రెండు నిమిషాల మౌనం పాటించి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ నాయకులు సాతుర్ రాజేశం కందుల అశోక్ పటేల్ వేల్పుల కుమార్ యాదవ్ ఇట్టవేణి ఎల్లయ్య మేర శంకరయ్య ఖరక మోహన్ రెడ్డి అంబుల మల్లయ్య గుండేటి రాహుల్ బోయిని కొమురయ్య అంబుల శంకర్ పాల్గొన్నారు

# సింగరేణి పరిరక్షణ సదస్సును విజయవంతం చేయాలి

## టీబీజీకేఎస్ శ్రేణులకు కొప్పుల ఈశ్వర్ పిలుపు

గోదావరిఖని,ప్రభాతవార్త: .

... సింగరేణి సంస్థ పరిరక్షణ, కార్మికుల సమస్యల పరిష్కారం లక్ష్యంగా జూలై 7న రామగుండంలో నిర్వహించనున్న సింగరేణి పరిరక్షణ సదస్సును విజయవంతం చేయాలని టీబీజీకేఎస్ గౌరవ అధ్యక్షుడు, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పిలుపునిచ్చారు. సదస్సు ఏర్పాట్లపై గోదావరిఖనిలో నిర్వహించిన సన్నాహక సమావేశంలో ఆయన టీబీజీకేఎస్ నాయకులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో కారుణ్య నియామకాల ద్వారా ఉద్యోగాలు పొందిన యువతకు సింగరేణి సంస్థ ప్రస్తుత పరిస్థితులను వివరించడంతో పాటు, కారుణ్య నియామకాల కోసం ఎదురు చూస్తున్న కుటుంబాలు, అనారోగ్యంతో బాధపడుతున్న సీనియర్ కార్మికుల సమస్యలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా మెడికల్ బోర్డుల ఏర్పాటు ప్రక్రియను వేగవంతం చేయాలని ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. అదేవిధంగా, గుర్తింపు సంఘాల



సింగరేణి పరిరక్షణ అంశంపై బలమైన సందేశం ఇవ్వవచ్చన్నారు. అనుకున్న దానికంటే ఎక్కువ మంది కార్మికులను సదస్సులో భాగస్వాములను చేసి, సంస్థ భవిష్యత్తుపై చైతన్యం కల్పించడం ద్వారా సింగరేణి పరిరక్షణతో పాటు టీబీజీకేఎస్ బలోపేతానికి కూడా దోహదపడుతుందని ఆయన పేర్కొన్నారు. సమావేశంలో ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం సింగరేణి కార్మికులకు ఇచ్చిన హామీల అమలులో నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందని విమర్శించారు. ఈ అంశాలపై కార్మికులను చైతన్యపరిచేందుకు నిర్వహిస్తున్న సింగరేణి పరిరక్షణ సదస్సుకు బీఆర్ఎస్ శాసనసభ ఉపనేత, మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు ముఖ్య అతిథిగా హాజరవుతున్నట్లు తెలిపారు. పరిసర డివిజన్లలోని టీబీజీకేఎస్ శ్రేణులు ఈ సదస్సును ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని, ప్రతి గని, ప్రతి విభాగంలో కార్మికులను వ్యక్తిగతంగా కలిసి సదస్సు ఉద్దేశాలను వివరించాలని సూచించారు. అధిక సంఖ్యలో కార్మికులను సమీకరించడం ద్వారా



టీబీజీకేఎస్ అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్, ప్రధాన కార్యదర్శి కేతిరెడ్డి సురేందర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసు రామ్మూర్తి, సీనియర్ ఉపాధ్యక్షుడు నూనె కొమురయ్య, అధికార ప్రతినిధి పర్లపెల్లి రవి, కేంద్ర కోశాధికారి చెల్పూరి సతీష్ తదితర రాష్ట్ర, కేంద్ర నాయకులు పాల్గొన్నారు.

## చాక్పీస్ పై అమరవీరుల స్తూపంతో శుభాకాంక్షలు.





ఓదెల,ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావాన్ని పురస్కరించుకొని ఓదెల మండలం మడక గ్రామానికి చెందిన సూక్ష్మ కళాకారుడు ఆడెపు రజనీకాంత్ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కొరకు అమరులైన ప్రాణాలర్పించిన వారికి ప్రతీకగా నిలిచే తెలంగాణ అమరవీరుల స్థూపాన్ని చాక్ పీస్ పై 2.7 మిల్లీమీటర్లు ఎత్తు మరియు 0.6 మిల్లీమీటర్లు వెడల్పు ఉన్నటువంటి తెలంగాణ అమరవీరుల స్థూపాన్ని గోటిపై పట్టే అంత సూక్ష్మ పరిమాణంలో సుమారు మూడు గంటల పాటు శ్రమించి తయారుచేసి రాష్ట్ర ప్రజలందరికీ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తన సూక్ష్మ కల ద్వారా తెలిపారు ఇంతకుముందు కూడా రజనీకాంత్ ప్రపంచంలోనే అతి చిన్న భారత జాతీయ పతాకాన్ని పెన్సిల్ గ్రాఫైట్ పై రూపొందించి గ్రెడిన్స్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ లో చోటు సంపాదించాడు అలాగే సబ్బు బిళ్ళపై ,క్యారెట్ పై అట్లాగే ఆలుగడ్డపై చాక్పీసులపై వివిధ పరిమాణాల్లో తెలంగాణ అమరుల స్థూపాన్ని చెక్కి రాష్ట్ర ప్రజలందరికీ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు

## నూతన ఎంపీడీవో గా దివ్యదర్శనరావు

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవా



నూతన మండల పరిషత్ అభివృద్ధి ఇన్చార్జి అధికారిగా దివ్య దర్శన్ రావు సోమవారం పదవి బాధ్యతలు స్వీకరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు మండల ప్రజలకు చేరేలా కృషి చేస్తానని ఆయన తెలిపారు

## గంజాయి రహిత సమాజ నిర్మాణమే లక్ష్యం పోలీసుల ప్రత్యేక తనిఖీలు

### యాంటీ నార్కోటిక్స్ వింగ్, డాగ్ స్క్వాడ్‌తో కలిసి ఆకస్మిక సోదాలు

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:



గంజాయి రహిత సమాజ నిర్మాణమే లక్ష్యంగా పోలీసులు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. సోమవారం రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో గంజాయి అక్రమ రవాణా, వినియోగాన్ని అరికట్టడంతో పాటు ప్రజల్లో భద్రతాభావాన్ని పెంపొందించే లక్ష్యంతో గోదావరిఖని1 టౌన్ పోలీసులు, పోలీస్ యాంటీ నార్కోటిక్స్ వింగ్, నార్కోటిక్ డాగ్ స్క్వాడ్ సంయుక్త ఆధ్వర్యంలో ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఇందులో భాగంగా గోదావరిఖని బస్టాండ్, పాన్ షాపులు, స్మోకింగ్ జోన్లు, వైన్ షాపులు, రెస్టారెంట్లు, లాడ్జీలు, ఐబీ కాలనీ పరిసరాలు, ఆటో స్టాండ్లు, టీ స్టాళ్లు తదితర ప్రాంతాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. బస్టాండ్‌కు వచ్చిన ప్రయాణికుల సామగ్రిని, అనుమానాస్పద ప్రాంతాలను, అలాగే ప్రజలు అధికంగా సంచరించే ప్రదేశాలను ప్రత్యేక బృందాలతో పరిశీలించారు



గోదావరిఖని1 టౌన్ ఎసఐ రమేష్ మాట్లాడుతూ, మాదకద్రవ్యాల నియంత్రణ కోసం ఇటువంటి ఆకస్మిక తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని స్పష్టం చేశారు. యువతను పాడుచేస్తున్న గంజాయి, ఇతర మత్తు పదార్థాల రవాణాపై ఉక్కుపాదం మోపుతామన్నారు. ప్రజలు తమ పరిసర ప్రాంతాల్లో ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు కనిపించినా లేదా అనుమానాస్పద కార్యకలాపాలు గమనించినా వెంటనే పోలీసులకు సమాచారం అందించి సహకరించాలని కోరారు. సమాచారం అందించిన వారి వివరాలు అత్యంత రహస్యంగా ఉంచుతామని తెలిపారు.